

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఖమ్మం

fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

17-2-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 17, పేజీలు : 10+4 వెల : 6.50



బిబిసి న్యూస్‌లో వేలు పెడుతున్న ఐటి 5లో

ఆదివాసీల అభివృద్ధే నా వ్యక్తిగత అభీష్టం: ప్రధాని 7లో


# బడ్జెట్‌పై జోకులా?

## కెసిఆర్ వ్యాఖ్యలను తప్పుపట్టిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్

ఐదు ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థ.. ఒక సమున్నత లక్ష్యం

**తెలంగాణ అప్పులు రూ.3లక్షల కోట్లు పైనే**

ముఖ్యమంత్రికి మెడికల్ కాలేజీలు ఎక్కడెక్కడున్నయో తెలుసునా?



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి16:** భారత ఆర్థిక వ్యవస్థ ఐదు ట్రిలియన్లకు చేరాలన్న లక్ష్యంపై జోకులొద్దని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావును ఉద్దేశించి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ విమర్శించారు. మూడు,నాలుగు రోజుల క్రిత తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ ముగింపు సమావేశాల్లో ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా సిఎం కెసిఆర్ ప్రసంగిస్తూ 2023-24 నాటికి మన ఎకానమీ ఐదు ట్రిలియన్లకు చేరుతుందని కేంద్రం చెప్పడం ఓ జోక్ అని కొట్టిపారేశారు. ప్రస్తుతం మన ఆర్థిక వ్యవస్థ 3.3 ట్రిలియన్ అని, మోడీ బడాయిలు పోతున్నారని, వైఫల్యాలను హుందాగా ఒప్పుకోవాలని సిఎం అన్నారు. సిఎం కెసిఆర్ వ్యాఖ్యలను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తాజాగా తప్పుబట్టారు. గురువారంనాడు అమృతకాల బడ్జెట్ అంశంపై దూరదర్శన్ న్యూస్ హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన డీడీ డైలాగ్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ.... చేతులు జోడించి చెబుతున్నా.. భారతఆర్థిక వ్యవస్థ 5ట్రిలియన్‌లకు చేరాలన్న లక్ష్యంపై జోక్‌లు వద్దని విజ్ఞప్తి చేశారు. ఇదంతా దేశ ఆర్థిక వ్యవస్థలో భాగం కాదా? అని ప్రశ్నించారు. దేశ ప్రగతిలో ఎలా భాగస్వాములు కావాలని ఆలోచించకుండా,దేశ ఆర్థిక వ్యవస్థపై వ్యంగ్యాస్త్రాలు సంధించడం సరికాదని ఆయన అన్నారు. ఆర్థిక వ్యవస్థ లక్ష్యాన్ని జోక్ అంటున్నారంటే ప్రజలకు మేలు చేయాలన్న ఆలోచనను అవమానించడమేనని నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. ఐదు ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థ అనేది ఏ ఒక్కరి కోసమే కాదని, దేశం కోసమని ఉద్ఘాటించారు. ఐదు ట్రిలియన్ల ఆర్థిక ≫2



డేటా ఎంబసీకి

# గుజరాత్ కంటే హైదరాబాద్ బెస్ట్

## నిర్మలా సీతారామన్‌ను కోరిన మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** డాటా ఎంబసిలను కేవలం గుజరాత్‌లోని గిఫ్ట్ సిటిలో మాత్రమే ఏర్పాటు చేయాలన్న కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని మంత్రి కె.తారకరామారావు అభ్యంతరం వ్యక్తం చేశారు.దేశానికి అత్యంతకీలకమైన ఈ విషయాన్ని మొత్తం డేటా ఎంబిసిలను కేవలం ఒకే ప్రాంతంలో ఏర్పాటు చేయడం అనేక సమస్యలకు దారితీస్తుందని మంత్రి కెటిఆర్ మంత్రి నిర్మలా సీతారామన్‌కు రాసిన లేఖలో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం డేటా ఎంబసిలను ఏర్పాటు చేయాలన్నకుంటున్న గుజరాత్ గిఫ్ట్‌సిటీ, భూకంపాలు వచ్చేందుకు అవకాశంఉన్న భౌగోళిక ప్రాంతమని, దీంతో పాటు దేశ సరిహద్దును పంచుకుంటున్న రాష్ట్రంలో డేటా ఎంబిసిలను ఏర్పాటు చేయడం అత్యంత రిస్క్‌తో కూడకున్నదని తెలిపారు. ఇదే లేఖలో హైదరాబాద్ నగరానికి భౌగోళికంగా ప్రకృతి వైపరిత్యాలు నుంచి సహజంగా వస్తున్న రక్షణ, అనుకూలతలను కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌కు వివరించి, డేటా ఎంబసి సెంటర్లను తెలంగాణలో ≫2



సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల పరిధిలో గురువారం మీడియాతో పంజాబ్ సిఎం భగవంత్‌మాన్

# తెలంగాణ దేశానికే రోల్‌మోడల్

## పంజాబ్ సిఎం భగవంత్‌మాన్

**మర్కుక్, ఫిబ్రవరి 16 (ప్రభాతవార్త):** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో దేశానికే అభివృద్ధిలో రోల్‌మోడల్‌గా మారిందని, త్రాగు, సాగునీటి ప్రాజెక్టుల ఏర్పాటులో నేర్చుకోవాల్సినవి ఎన్నో ఉన్నాయని పంజాబ్ రాష్ట్ర ముఖ్యమంత్రి భగవత్‌మాన్‌సింగ్ తెలిపారు. గురువారం సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల పరిధిలోని కొండపోచమ్మ ప్రాజెక్టును ఇరిగేషన్ శాఖ స్పెషల్ సిఎస్ రజత్‌కుమార్‌తో కలిసి పరిశీలించారు. ≫2


ఐపిసి, సిఆర్‌పిసి చట్టాలలో

# సమూల మార్పులు

## కేంద్ర హోంమంత్రి అమిత్‌షా



**న్యూఢిల్లీ, పిబ్రవరి 16:** ఐపిసి, సిఆర్‌పిసి చట్టాలలో సమూల మార్పులు తీసుకురానున్నట్లు కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తెలిపారు. రానున్న రోజుల్లో ఫోరెన్సిక్, ఎవిడెన్స్ చట్టాల్లోనూ మార్పులు రానున్నాయని ఆయన అన్నారు. మాదక ద్రవ్యాల వ్యాపారులకు కఠిన శిక్షలు పడేలా చట్టాలను రూపొందించనున్నట్లు ఆయన తెలిపారు. గురువారం ఢిల్లీలో జరిగిన పోలీస్ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఢిల్లీ పోలీసులకు మొబైల్ ఫోరెన్సిక్ సైన్స్ వ్యాన్లు అందించారు. కేసులను త్వరగా ఛేదించడంలో, సాక్ష్యాలను సేకరించడంలో ఈ వ్యాన్లు సహాయపడ్తాయన్నారు. ఆరేళ్ల ≫2



# చేలకు 'కట్'కట!

## కరెంట్ కోతలతో ఎండుతున్న పంటలు

నెర్రలు తీస్తున్న పొలాలు

**మోటార్ల వద్ద రాత్రి, పగలు పడిగాపులు**

ఆందోళనలో అన్నదాతలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 16, ప్రభాత వార్త:** ఒక వైపు కరెంటు కోతలు, మరోవైపు సాగు నీటి కష్టాలు యాసంగి సీజనులో రైతులను అల్లాడిస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా కరెంటు కోతలు షురూ కావడంతో బోర్లు తిరగక పంటలు ఎండిపోతున్నాయి. పంట చేతికొచ్చే సమయంలో అప్రకటిత కోతలతో ఏంచేయాలో పాలుపోక రైతులు అందోళన చెందుతున్నారు. పొట్టదశలో ఉన్న వరి పైరుకు నీరు అందకపోతే తీవ్ర నష్టం తప్పదని కన్నీటి పర్యాంతమవుతున్నారు. వరి పంటలకు ఫిబ్రవరి, మార్చి నెలల్లోనే ఎక్కువగా నీరు అవసరం ఉంటుంది. పంట పొట్టదశతో పాటు, పూత, గొలుసు దశ వరకూ నీటి తడులు తప్పనిసరి. వరి చేలు ఏ దశలో ఎండినా దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపుతుంది. సాగు నీటి వసతి లేక బోర్ల కింద పంటలు వేసిన రైతులు ఈ కోతల వల్ల ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్రంలోనిఖమ్మం, నిజామాబాద్,నల్లగొండ, వరంగల్, నారాయణ్‌పేట్, సూర్యాపేట్, అదిలాబాద్, సిరిసిల్ల, మెదక్, జగిత్యాల తదితర ఇంచుమించు అన్ని జిల్లాల్లోనూ కరెంటు కోతలు పెరగడంతో రైతుల పరిస్థితి దయనీయంగా తయారైంది. నాణ్యమైన విద్యుత్‌ను ఇస్తున్నామని చెబుతున్నప్పటికీ సరైన సమయంలో కరెంటు సరఫరా చేయడం లేదు. ఉదయం ఆరు గంటల నుండి నిరంతరాయంగా ఇస్తే పంటలు పండుతా యని లేకుంటే ఎండిపోయి నష్టాలు మిగులుతాయని రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. దాదాపు రెండు నెలలుగా ఇదే పరిస్థితి నెలకొనగా ఇప్పుడు అది తీవ్రతరం అయింది. రాష్ట్రంలోని ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా పలు చోట్ల కరెంటు కోతలతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంటలు ఇక చేతికి వస్తున్నాయనే అనందంతో ఉన్న వారికి కరెంటు కోతలు నిద్రపోనీయడం లేదు. హన్మకొండ జిల్లా పరకాల రెవెన్యూ డివిజన్ వ్యాప్తంగా రెండు నెలల నుండి కరెంట్ సరఫరా సరిగా లేక పొలాల వద్ద విద్యుత్ సరఫరా కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి దుస్థితి ఏర్పడింది. పొలాల్లోని ట్రాన్స్‌ఫర్మర్ల వద్ద పొద్దంతా కూర్చుంటున్నామని, కరెంటు ఎప్పుడు వస్తుందో తెలియడం లేదని వాపోతున్నారు. ఒక వేళ వచ్చినా అర్ధగంట, గంట మాత్రమే ఇస్తున్నారని, ఎవరిని అడిగినా సమాధానం చెప్పడం లేదని పలువురు రైతులు అగ్రహాలు వ్యక్తం చేస్తున్నారు. నీరు లేక పంటలు వచ్చే పరిస్థితి కనిపించడం లేదని, చేతి కొచ్చిన పంటలు కళ్లముందే ఎండిపోతున్నాయని అంటున్నారు. ఎకరానికి ఒక రోజులో నీరు పెట్టేవాళ్లమని, ఇప్పుడు అది నాలుగు రోజులు పండుతోందని వాపోతున్నారు. 24 గంటల కరెంటు అంటున్నారు, వస్తుంది పోతోంది, ఇటీవల కాలంలో కరెంటు కోతలు మరింత పెరిగాయని రైతులు చెబుతున్నారు. అదేవిధంగా సిరిసిల్ల జిల్లాలో అప్రకటిత కోతలతో వ్యవసాయ పంటలు దెబ్బతింటున్నాయి. వ్యవసాయానికి కేవలం 4 నుండి 7 గంటలు మాత్రమే ఇస్తున్నారు. అది కూడా పలు మార్లు వస్తూ, పోతూ ఉండటంతో మోటార్లు ≫2

# మీకు డబుల్‌బెడ్ ఇల్లు వచ్చిందా..?

## పాదయాత్రలో మహిళలను ప్రశ్నించిన రేవంత్

**ఐనవోలు, ఫిబ్రవరి16, ప్రభాతవార్త:** మీకు డబుల్ బెడ్ రూం ఇళ్లు వచ్చిందా తల్లి అని టిపిసిసి అధ్యక్షులు అనుముల రేవంత్‌రెడ్డి ఐనవోలు 1వ వార్డు మెంబర్ తాళ్లపెల్లి లలిత ఇంటికి వెళ్లి ఆమెను పలకరించి తమకు కాంగ్రెస్ పార్టీ నుండి సాయం అందిస్తామని చెప్పారు. హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా బుధవారం రాత్రి మండల కేంద్రానికి చేరుకున్న ఆయన క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన డేరాల్లో బస చేసి గురువారం ఉదయం మల్లన్న సన్నిధిలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు, అర్చకులు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు. స్వామివారి శేషవస్త్రాలు బహురించి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. అనంతరం ఆలయ ఉత్తరం గేట్ నుండి పాదయాత్ర మొదలైంది. ≫2

# ఏప్రిల్లో న్యూట్రిషన్ కిట్‌లు



**యాదాద్రి భువనగిరి జిల్లాలో త్వరలో మెడికల్ కాలేజీ**

**ఆలేరు ప్రజలకు కానుకగా 100 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన**

**యాదగిరిగుట్ట సభలో పాల్గొని మాట్లాడిన మంత్రి హరీష్‌రావు**

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కేసిఆర్ జన్మదినం ఒకరోజు ముందు ఆలేరు ప్రజలకు 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన జరగడం కానుక అని త్వరలో యాదాద్రి భువనగిరి జిల్లాలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేయనున్నట్లు ఏప్రిల్ నెల మొదటి వారంలో కేసిఆర్ న్యూట్రిషన్ కిట్లు ప్రారంభిస్తున్నట్లు .. కూల్చే వారిని.. పేల్చే వారిని ప్రజలు అసహించుకుంటూ అన్ని విధాల అభివృద్ధి చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నట్లు తెలంగాణ రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ, రెవెన్యూ శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు తెలిపారు. గురువారం యాదగిరిగుట్టలో యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని మొదటగా దర్శించుకున్న హరీష్‌రావు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 100 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేసి డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఆలేరు నియోజకవర్గం సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ఆలేరు ఏరియా ఆసుపత్రిను అప్‌గ్రేడ్ చేయడం కోసం కోటి రూపాయలను మంజూరు చేస్తానని, వైద్య రంగంపై సీఎం కేసిఆర్ ప్రత్యేక శ్రద్ధ వహించినట్లు వివరించారు. వైద్యంలో తెలంగాణ మూడవ స్థానంలో ఉంటే బీజేపీ అదికారంలో ఉన్న యూపీ చివరి స్థానంలో ఉందన్నారు. త్వరలో యాదాద్రి జిల్లాలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్‌లు ఇస్తుంటే బిజేపీ నాయకుల గుండెల్లో రైళ్ళు పరిగెడుతున్నాయని, యువతను రెచ్చగొట్టే రాజకీయంగా లబ్ధిపొందాలని బిజేపీ కుట్ర చేసునందని విమర్శించారు. వచ్చే ఎన్నికలలో ప్రతిపక్షాలకు డిపాజిట్లు దక్కవని జోష్యం చెప్పారు. కూల్చటోళ్ళు .. పేల్చేటోళ్ళు తెలంగాణ ప్రజలకు అవసరం లేదని, మేనిఫెస్టోలో పెట్టిని పనులు కూడా చేశామని వివరించారు. రాజకీయాల కోసం కాదు.. భక్తితో ఆలయాలను కేసిఆర్ కడుతున్నారన్నారు. మతం పేరుతో రాజకీయ లబ్ధి పొందాలని చూసే నీచ సంస్కృతి బిజేపీదని, తెలంగాణలో తప్ప దేశంలో ఏ రాష్ట్రంలో ఉచిత 24 గంటల విదేశీ సరఫరా లేదన్నారు. త్వరలో యాదాద్రి జిల్లాలో ఏప్రిల్ మొదటి వారంలో కేసిఆర్ న్యూట్రిషన్ కిట్ పథకాన్ని ప్రారంభబోతున్నామని హరీష్‌రావు అన్నారు. బిఆర్ఎస్ కార్యకర్తలు మరింత గట్టిగా పనిచేయాలని, ప్రభుత్వ పథకాలు ప్రజలకు తెలియజేయాలని కోరారు. ప్రపంచ ముందు దేశ పరువును తీస్తున్నారని కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. వార్తలు రాశారని, బీబీసీపై కేంద్రం ఐటి దాడులు చేపిస్తుందన్నారు. డబుల్‌బెడ్ రూం ఇండ్లు పథకం ఒక్కటే ప్రజలకు బాకీ ఉన్నమని, సొంతింటి స్థలంలో డబల్‌బెడ్‌రూంను నిర్మిస్తామని హామీ ఇచ్చారు. నిత్యం దాదాపు రూ.50 కోట్లు కరెంటు కొనుగోలు చేస్తున్నట్లు రైతులకు ఉచితంగా అందజేస్నుతనట్లు యువత కేసిఆర్ ప్రభుత్వందేనని అన్నారు. భూలోక వైకుంఠంగా యాదాద్రి నిర్మాణాన్ని ముఖ్యమంత్రి కేసిఆర్ చేపట్టినట్లు ఎన్నికల ముందు ఆలయం నిర్మాణంపై ఎలాంటి హామీలు ప్రకటన చేయలేదని గుర్తు చేశారు. ≫2



ఆటోను డీ కొట్టిన బస్సు

# కూలీల ఆటోను ఢీకొన్న కంపెనీ బస్సు

**నలుగురు మహిళలు మృతి**

**మరో నలుగురికి తీవ్రగాయాలు**

పరిశ్రమ ముందు మృతదేహాలతో ధర్నా

న్యాయం చేయాలని బాధితుల డిమాండ్

**చౌటుప్పల్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** నల్లగొండ జిల్లా చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామ శివారులోని గ్రీన్ ఇండస్ట్రీయల్ పార్కులో గురువారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రీన్ ఇండస్ట్రీయల్ పార్కులో గల శ్వేతా ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ(తెలుగు పచ్చళ్లు)లో దినసరి కూలీ పనుల కోసం మండలంలోని దేవలమ్మ నాగారం గ్రామానికి చెందిన కూలీలు తమ నిత్యం గ్రామానికి చెందిన కొండ వెంకటేశంకు చెందిన ఆటోను ≫2

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసు:

# నిందితులకు బెయిల్ నిరాకరణ



## స్కామ్‌లో కవిత పాల్గొన్నట్లు పలు ఆధారాలు: సిబిఐ ప్రత్యేక కోర్టు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి16:** ఢిల్లీ లిక్కర్ స్కామ్ ఇరు తెలుగు రాష్ట్రాలలో పాటు దేశ వ్యాప్తంగా సంచలనం రేకెత్తిస్తోంది. ఈ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. కల్వకుంట్ల కవిత ఇతరులతో కలిసి లిక్కర్ స్కామ్‌లో పాల్గొన్నట్లు ఆధారాలున్నాయని సిబిఐ ప్రత్యేక న్యాయస్థానం పేర్కొంది. మద్యం కుంభకోణంలో నిందితులపై ఈడీ చేసిన ఆరోపణలకు ఆధారాలు ఉన్నాయని ప్రత్యేక కోర్టు స్పష్టం చేసింది. ఇదే సమయంలో నిందితులకు సిబిఐ కోర్టులో షాక్ తగిలింది. గురువారంనాడు నిందితుల బెయిల్ పిటీషన్లపై రౌస్ అవెన్యూ ప్రత్యేక కోర్టు తీర్పు వెలువరించింది. ఈ కేసులో సౌత్ గ్రూప్‌లోని కీలక నిందితులకు సిబిఐ ప్రత్యేక కోర్టు బెయిల్ నిరాకరించింది. బెయిల్ కోసం శరత్ చంద్రారెడ్డి,బోయినపల్లి అభిషేక్,బినోయ్ బాబు, విజయ్ నాయర్,సమీర్ మహేంద్రులు పెట్టుకున్న బెయిల్ పిటీషన్‌ను కోర్టు కొట్టేసింది.ఈ సందర్భంగా ఇచ్చిన ఉత్తర్వుల్లో పైన పేర్కొన్న కీలక అంశాలను న్యాయమూర్తి నాగ్‌పాల్ ప్రస్తావించారు. మరోవైపు ఈ కేసుకు సంబంధించి ఆప్ నేత విజయ్ నాయర్, వ్యాపారవేత్త సమీర్ మహేంద్రు ఇళ్లను ఈడీ అటాచ్ చేసింది. దీంతో పాటు దినేశ్ ఆరోరాకు చెందిన రెస్టారెంటను,అమిత్ అరోరాకు చెందిన ఆస్తులను కూడా అటాచ్ చేసింది. సమీర్ మహేంద్రుకు చెందిన రూ.35 కోట్ల ఆస్తులను ఈడీ అధికారులు అటాచ్ చేశారు. ఢిల్లీ లిక్కర్ పాలసీలో రూ.2873 కోట్ల స్కామ్ జరిగిందని, ఇప్పటి వరకు రూ.76.54 కోట్ల నగదును పట్టుకున్నామని ఈడీ అధికారులు తెలిపారు.ఈ మనీలాండరింగ్ కేసులో నిందితులుగా ఉన్న నలుగురు బెయిల్ పిటీషన్లపై రౌస్ అవెన్యూ కోర్టు న్యాయమూర్తి నాగ్‌పాల్ తుది నిర్ణయం ప్రకటించారు. ఢిల్లీ మద్యం స్కామ్ నిందితులు మూడు నెలలుగా తీహార్ జైలులో ఉంటున్నారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ మనీ లాండరింగ్ కేసు దర్యాప్తు కొనసాగుతుందని నిందితులకు బెయిల్ ఇవ్వొద్దని ప్రత్యేక కోర్టును ఈడీ కోరిన విషయం తెలిసిందే. తాజాగా సౌత్ గ్రూప్ నుంచి మాగుంట రాఘవను ఈడీ,గోరంట్ల బుచ్చిబాబును సిబిఐ అరెస్ట్ చేసింది. కొత్తగా అరెస్ట్ అయిన వారు ఇచ్చిన సమాచారం ఆధారంగా ఈడీ దర్యాప్తు కొనసాగుతోంది. సౌత్ గ్రూప్ నిందితులకు బెయిల్ వస్తే ఇతర సాక్షులను,కేసు దర్యాప్తును ప్రభావితం చేసే అవకాశం ఉంటుందని... బెయిల్ ఇవ్వొద్దని ఈడీ కోరింది. నిందితులు కుట్రకు పాల్పడ్డారన్న ఈడీ వాదనలకు బలమైన ఆధారాలు ఉన్నాయని సిబిఐ ప్రత్యేక కోర్టు తేల్చింది. ఢిల్లీ మద్యం స్కాం కేసులో సిబిఐ అత్యంత వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. రాజకీయ కక్ష సాధింపు అనే అపవాదు తమపై పడకుండా ఉండటానికి ఒకరి తర్వాత మరొకరిగా తెలుగు రాష్టాలకు చెందిన వారిని అరెస్ట్ చేస్తోంది. ముందుగా కీలక వ్యక్తులను కాకుండా, వారి చుట్టూ ఉన్నవారిని అరెస్ట్ చేస్తోంది.



# భారత్‌కు మరో 12 చిరుతలు

## కునో నేషనల్ పార్క్‌లో నెల రోజుల పాటు క్వారంటైన్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చిరుత పునరుద్ధరణ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 18న దక్షిణాఫ్రికా నుంచి రెండో బ్యాచ్ చీతాలు భారత్‌కు రానున్నాయి. మధ్యప్రదేశ్‌లోని కునో జాతీయ పార్కుకు పన్నెండు చిరుతలను రప్పిస్తున్నామని కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ తెలిపారు. ఈ మేరకు దక్షిణాఫ్రికా నుంచి భారతదేశానికి చిరుతలు రవాణా చేయడానికి జనవరిలో అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ మేరకు ఇరుదేశాలు అవగాహన ఒప్పందంపై సంతకం చేశాయి. భారత్‌కుచేరుకున్న అనంతరం ఈ 12 ≫2



గురువారం న్యూఢిల్లీలో జరిగిన ఆదివాసీ ఎగ్జిబిషన్‌లో ఓ స్టాల్ వద్ద దుస్తులను పరిశీలిస్తున్న ప్రధాని మోడీ

# సమూల మార్పులు

≫ కంటే ఎక్కువ శిక్ష పడే కేసుల్లో ఫోరెన్సిక్ సాక్ష్యాలు కీలకమన్నారు. కొన్నేళ్లుగా వామపక్ష తీవ్రవాదాన్ని అదుపులోకి తీసుకురాగలిగామన్నారు. ఈశాన్య రాష్ట్రాల్లోనూ తీవ్రవాద గ్రూపులతో చర్చలు జరిపి, వారిని జనజీవన స్రవంతిలోకి తీసుకువచ్చామన్నారు. కరోనా సమయంలో ఢిల్లీ పోలీసులు చేసిన సేవలు అపూర్వమని ఆయన కొనియాడారు.

# ఇల్లు వచ్చిందా?

≫ ఐనవోలు, పెరుమాండ్లగూడెం, పంతిని గ్రామాల్లో డప్పుచప్పుళ్లు, డీజే నడుమ కోలటాలతో మహిళలు ఆయనకి స్వాగతం పలికారు. ఇదిలా ఉండగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తారని భావించిన కాంగ్రెస్ కార్యకర్తలు శుభ్రం చేయగా రేవంత్‌రెడ్డి చూసి చూడనట్టుగా ముందుకు వెళ్లిపోవడంతో కార్యకర్తలు ఒకింత నిరాశకు గురి కావడంతో పాటు చర్చంశనీయమైంది. ఐనవోలు విద్యుత్ సబ్ స్టేషన్‌లో ఏఈ ఐలయ్యతో కాసేపు ముచ్చటించారు. కరెంట్ కోతలతో పంటలు పారిందే మళ్లీ పారి రైతులు ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేస్తూ ప్రతి రోజు రాత్రి సమయంలో కాకుండా పగలు కరెంట్ ఇస్తే వారికి అనుకూలంగా ఉంటుందని సూచించారు. తెలంగాణలో రాత్రి వేళల్లో వ్యవసాయం చేసే పరిస్థితి లేదని రోజుకు కనీసం 9గంటల కరెంట్ పగలు ఇస్తే రైతులు వినియోగించుకొని మిగిత సమయంలో వేరే పనులు చూసుకుంటారన్నారు. కరెంట్ కోతల వల్ల రైతులు ఆటోమేటిక్ స్టార్టర్లు పెట్టుకుంటే విద్యుత్ అధికారులు వాటిని తీసుకెళ్తున్నారన్నారు. అలాగే ఇళల్లో కిరాయికి తీసుకున్న వారు యజమానికి చెప్పకుండా వేరే చోటకు వెళ్తే అట్టి కరెంట్ బిల్లును యజమాని వద్ద వసూలు చేయవద్దని సూచించారు.

# బడ్జెట్‌పై జోకులా?

≫ వ్యవస్థ కోసం అందరూ కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. గణాంకాలు చూసి మాట్లాడితే బాగుంటుందని ఆమె రాష్ట్ర ప్రభుత్వ నేతలకు సూచించారు. కెసిఆర్ ప్రభుత్వంలో చేసిన అప్పులపై కేంద్ర మంత్రి మాట్లాడారు. కెసిఆర్ పాలనకు ముందు తెలంగాణ రాష్ట్రం అప్పులు ఎంత? ఇప్పుడు తెలంగాణ అప్పులు ఎంత? అని ప్రశ్నించారు. మాపై విమర్శలు చేస్తున్నారు. మీ సంగతేంటీ అని ప్రశ్నించారు. 2014లో తెలంగాణకు రూ.60వేల కోట్ల అప్పులు ఉండగా, ఇప్పుడది రూ.3లక్షల కోట్లకు పెరిగిందని ఆమె విమర్శించారు. రాష్ట్రాలు చేసే అప్పులను నియంత్రించే బాధ్యత రాజ్యాంగం కేంద్రానికి ఇచ్చిందని,దానినే తాము అమలు చేస్తున్నామన్నారు. కరోనా కారణంగా అందరం అప్పులు తెచ్చుకున్నాము, ఇప్పుడు అప్పులు తీరుస్తున్నామి తెలిపారు. అప్పులపై ఎవరో ఒకరు మానిరింగ్ చేయాల్సిన అవసరం ఉందని, ఎఫ్ఆర్ఎంబీ లిమిట్ పైనా అప్పిటికే అనేకసార్లు సమాధానం చెప్పానని పేర్కొన్నారు. పార్లమెంట్ అనేది అత్యున్నత రాజ్యాంగ వ్యవస్థ .... అక్కడే అనేకసార్లు సమాధానం ఇచ్చామని తెలిపారు. అందరినీ ఒకేలాగా చూస్తామని, సంక్షేమ పథకాలు అందరికీ అందజేస్తామని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా మెడికల్ కాలేజీల అంశంపైనా ఆమె స్పందించారు. తెలంగాణలో మెడికల్ కాలేజీలు ఏ జిల్లాల్లో ఎక్కడెక్కడ ఉన్నాయో సిఎం కెసిఆర్‌కు తెలియదా? అని ప్రశ్నించారు. మెడికల్ కాలేజీలు లేని జిల్లాల పేర్లు అడిగినప్పుడు ఇవ్వకుండా ఇప్పుడు బాధపడితే ఏం లాభమని ప్రశ్నించారు. నో డేటా అవైలబుల్ గవర్నమెంట్ ఎవరిదో ఇప్పుడు ప్రజలకు అర్థమవుతుందని వ్యాఖ్యానించారు.

నంబర్లు,ప్రాజెక్టులు చూసుకొని బిఆర్ఎస్ నేతలు మాట్లాడాలన్నారు. ఇప్పటికే కాలేజీలు ఉన్న చోట మళ్లీ కాలేజీలు పెట్టేందుకు ప్రతిపాదనలు పంపడాన్ని ఏమనాలి? అంటూ నిలదీశారు. కరీంనగర్,ఖమ్మంలో మెడికల్ కాలేజీలు ఉన్నా అవే జిల్లాల పేర్లు మళ్లీ మెడికల్ కాలేజీల కోసం పంపించారని... అందుకే తిరస్కరంచి పంపించినా కొత్త జిల్లాల పేర్లు ఇప్పటికీ పంపించలేదని నిర్మలా సీతారామన్ తెలిపారు.

# మొగిలయ్యకు ఇంటి స్థలం పంపిణీపై వివాదం

## సిఎం దృష్టికి తీసుకెళ్తానన్న ఎమ్మెల్యే బాలరాజు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి16:** తెలంగాణ ప్రభుత్వం గురువారం పలువురికి ఇళ్ల స్థలాలు కేటాయించింది. ఇందులో భాగంగా సిఎం కెసిఆర్ ప్రకటన మేరకు పన్నెండు మెట్ల కిన్నెర వాయిద్యకారుడు,పద్మశ్రీ పురస్కార గ్రహీత దర్శనం మొగిలయ్యకు కూడా హైదరాబాద్‌లో ఇంటి స్థలం పత్రాలను అధికారులు అందజేశారు. అయితే, ఈ విషయం తనకు చెప్పకుండానే మొగిలయ్యకు ఇంటి స్థలం పంపిణీ చేశారని నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అసహనం వ్యక్తం చేశారు. స్థానిక శాసన సభ్యుడిగా స్థలం పంపిణీ కార్యక్రమం గురించి తనకు సమాచారం ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణజాతి,ఖ్యాతిని జాతీయ..అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన కొందరికి జూబ్లీ హిల్స్, బంజారాహిల్స్‌లో స్థలాలు ఇచ్చారన్న బాలరాజు... మొగిలయ్యకు మాత్రం బిఎన్‌రెడ్డి నగర్‌లో స్థలంఇవ్వడమేంటని ప్రశ్నించారు. ఈవిషయాన్ని సిఎం దృష్టికి తీసుకెళ్తానన్నారు.

# నిలకడగా తారకరత్న ఆరోగ్యం

**బెంగళూరు, ఫిబ్రవరి 16:** సినీ నటుడు నందమూరి తారకరత్న ఆరోగ్యం నిలకడగానే ఉన్నదని వైద్యులు తెలిపారు. గురువారం తారకరత్నకు ఎంఆర్ఐ స్కానింగ్ చేశారు. మెదడుకు సంబంధించిన వైద్య సేవలు కొనసాగుతున్నాయని బెంగళూర్‌లోని నారాయణ హృదయాలయ ఆస్పత్రి వైద్యులు తెలిపారు.

జనవరి 27న కుప్పంలో టిడిపి యువనేత నారా లోకేశ్ నిర్వహించిన యువగళం కార్యక్రమంలో పాల్గొన్న తారకరత్నకు గుండెపోటు రాగా, ప్రాథమిక చికిత్స అనంతరం ఆయణ్ని నారాయణ హృదయాలయకు తరలించి చికిత్స అందిస్తున్నారు. విదేశీ వైద్యులను ఆ ఆస్పత్రికి రప్పించి ఉన్నతస్థాయి వైద్యం అందిస్తున్నట్లు ఆయన కుటుంబసభ్యులు వెల్లడించారు.

# చేలకు 'కట్'కట!

≫ కాలిపోతున్నాయని అవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయానికి త్రీపేస్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియక రైతులు పొలాల వద్ద పడిగాపులు పడుతున్నారు. సాగు చేసిన పంటలు నీళ్లు లేక ఎండిపోతున్నాయి. జిల్లాలోని పలు ప్రాంతాల్లో వరి నాట్లు ప్రారంభమై కనీసం 20 రోజులు కూడా కాలేదని, అప్పుడే అప్రకటిత కోతలు పెడుతున్నారని, దీంతో చేలు నెర్రలు తీస్తున్నాయని పలువురు అగ్రహాలు వ్యక్తం చేస్తున్నారు. మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాకు సంబంధించి కరెంటు కోతలతో యాసంగి సీజను ముందుకు సాగడం లేదు. నారాయణపేట్ జిల్లాలో కరెంటు కోతలను నిరసిస్తూ రైతులు అడ్డాకుల మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ముట్టడించారు. నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల్లో వ్యవసాయానికి అప్రకటిత విద్యుత్ కోతలు రైతాంగాన్ని అందోళనలకు గురిచేస్తున్నాయి. రాత్రి సమయాల్లో బొర్ల వద్దనే ఉండి పంటలను కాపాడుకునేందుకు తిప్పలు పడుతున్నారు. విడతలవారీగా త్రీపేజ్ కరెంటు ఇస్తుండటంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని రోజులు ఉదయం 4 టంటల నుండి 6 గంటలు ఇస్తుండడం వల్ల నీరు సరిపోక పంటలు ఎండుపోతుండటంతో రైతులు అయోమయానికి గురవుతున్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతీ రోజూ త్రీపేజ్ కరెంటు 10 నుండి 12 గంటలు మాత్రమే ఇస్తున్నారు. ఈ కరెంట్ ఎక్కువగా రాత్రి 11 నుండి ఉదయం 4 గంటల వరకూ మాత్రమే ఇస్తున్నారు. సస్ స్టేషన్ల వారీగా పటగిపూట 11 గంటల నుండి 5 గంటల వరూ త్రీపేజ్ సరఫరా చేస్తున్నారు. పై నుండి వచ్చిన అదేశాల మేరకు ఉదయం 8.30 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకూ త్రీపేజ్ కరెంటు ఇస్తున్నారు. మరోపక్క నల్లగొండ జిల్లాలోని నాగార్జునసాగర్ ఎడమ కాల్వ చివరి అయకట్టు రైతులను కష్టాలు వెంటాడుతున్నాయి. వారబందీ పేరుతో 9 రోజులే నీటని విడుదల చేసి. మరో వారం రోజుల పాటు నిలిపివేస్తుండటంతో నీళ్ల అందక పైర్లు ఎండిపోతూన్నాయి. నల్లగొండ జిల్లాలోని మిర్యాలగూడ, అడవిదేవులపల్లి, దామచర్ల, వేములపల్లి మండలాల్లోని రైతులు పంటలను కాపాడుకునేందుకు పడరాని పాట్లు పడుతున్నారు. కళ్లఎదుటే పంటలు ఎండిపోతుంటే ఏం చేయాలో తెలియక అల్లాడిపోతున్నారు. యాసంగి సీజన్ మొదట్లో అరుతడి పంటలు వేసుకోవాలని అధికారులు చెప్పకపోవడంతో వరి వేశామని, తీరా పంట చేతికందే సమయంలో వారబంది నీటి విడుదలతో ఇబ్బందులు పడుతున్నామని అందోళన వ్యక్తం చేస్తున్నారు.

# గుజరాత్ కంటే హైదరాబాద్ బెస్ట్

≫ ఏర్పాటు చేసే విషయాన్ని పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. డేటా ఎంబసిల ఏర్పాటు విషయంలో ఆయా దేశాల అభిప్రాయాలను సైతం పరిగణలోకి తీసుకోవాలని కెటిఆర్ కోరారు. భారతదేశంలోనే అత్యంత సురక్షితమైన సెస్మిక్ జోన్-2లో హైదరాబాద్ నగరం ఉన్నదని అందుకే హైదరాబాద్ నగరంలో డేటా సెంటర్లను ఏర్పాటు చేయడం అత్యుత్తమైన నిర్ణయం అవుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎందచుకున్న, గిఫ్ట్ సిటీ సెస్మిక్ జోన్ 3, సెస్మిక్ జోన్ 4 అత్యంత దగ్గరగా ఉన్న ప్రాంతమని, దీని ద్వారా ఇక్కడ భూకంపాలు భారీగా వచ్చే అవకాశం ఉందన్నారు. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు డేటా ఎంబసీ కార్యకలపాలు స్తంభించి దాని ప్రభావం అంతర్జాతీయ సంబంధాలపై ఉంటుందన్నారు. ఇప్పటికే అనేక అంతర్జాతీయ కంపెనీలు భారతదేశంలోనతమ డేటా సెంటర్లను ఏర్పాటుకు ముందు విస్తృతమైన అధ్యయనాలను చేసి, తెలంగాణను తమ డేటా సెంటర్లకు కేంద్రంగా ఎంచుకున్న విషయాన్ని ఈ సందర్భంగా కెటిఆర్ తన లేఖలో ప్రస్తావించారు. అమెజాన్ వెబ్ సర్వీసెస్ నుంచి మొదలుకొని మైక్రోసాఫ్ట్ వరకు అనేక కంపెనీలు హైపర్‌స్కేల్ డేటా సెంటర్లను ఏర్పాటు తెలంగాణలో ఏర్పాటు చేస్తున్నాయన్నారు. 2016లోనే తెలంగాణ ప్రభుత్వం తమ డేటా సెంటర్ పాలసీని ప్రకటించిందన్నారు. ఇందులో భాగంగా డేటా సెంటర్ ఏర్పాటుకు అవసరమైన అనుమతులు, ఇతర సౌకర్యాల విషయంలో తెలంగాణ రాష్ట్ర డేటా సెంటర్ పాలసీ అత్యంత ఆకర్షణీయంగా ఉందన్నారు.డ్యూయల్ పవర్ గ్రిడ్ సౌకర్యంతో పాటు అత్యంత తక్కువ ధరకే విద్యుత్ సరఫరా, హై స్పీడ్ ఫైబర్ నెట్‌వర్క్ వంటి అనుకూలతలు తెలంగాణాకు ఉన్నాయన్నారు. ఇప్పటికే తెలంగాణ డేటా సెంటర్లను ఏర్పాటు చేసిన కంపెనీలు తమ కార్యకలాపాల పట్ల, ఇక్కడి పెట్టుబడులు అనుకూల వాతావరణం పట్ల సంతృప్తిని వ్యక్తం చేస్తున్న విషయాన్ని సైతం కెటిఆర్ తన లేఖలో నిర్మలా సీతారామన్‌కు వివరించారు. ఇప్పటికే అనేక డేటా సెంటర్‌లను ఏర్పాటు చేసిన కంపెనీలకు అందించిన పూర్తి సహాయ సహకారాలను ఇంటర్నేషనల్ డేటా ఎంబసీస్ ఏర్పాటుకు కూడా అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు కెటిఆర్ తెలిపారు. డేటా ఎంబసీలను కేవలం ఒకే ప్రాంతంలో ఏర్పాటు చేసేందుకు తీసుకున్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని పున: పరిశీలించి ఈ బడ్జెట్‌లో ప్రతిపాదించిన డేటా ఎంబసిస్ ఏర్పాటును దేశంలోని ఇతర ప్రాంతాలలో కూడా ఏర్పాటు చేసే విధంగా పునర్విచించాలని కెటిఆర్ కోరారు. తద్వారా దేశంలోని ఇతర ప్రాంతాలకు సైతం ఈ విషయంలో సమాన అవకాశాలను కేంద్ర ప్రభుత్వం ఇచ్చినట్లు అవుతుందన్నారు. ఏదైనా ఒక దేశానికి చెందిన కంపెనీ ఒక డేటా ఎంబసిని ఏర్పాటు చేస్తేదానికి ప్రస్తుతం దౌత్య కార్యాలయాలకు ఉన్న విధంగా కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రత్యేకమైన సౌకర్యాలు ఉంటాయి. ఆయా కంపెనీలు తమ అవసరాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకునేందుకు ప్రస్తుతం ఉన్న దేశ చట్టాల నుంచి వెసులుబాటు ఈ డేటా ఎంబసిస్‌లకు ఉంది.

# భారత్‌కు మరో 12 చిరుతలు

≫ చిరుతపులులను నిబంధనల ప్రకారం వాటిని నెలరోజుల పాటు క్వారంటైన్‌లో ఉంచనున్నారు. ఈ చిరుతలు ఏమైనా ఇన్ఫెక్షన్ ఉంటే ఇతర జంతువులకు వ్యాపించకుండా ముందు జాగ్రత్తలు తీసుకోనున్నామని చెప్పారు. ఇతర జంతువులకు దూరంగా ఒక నెల రోజుల పాటు ఈ చిరుతలు విద్యుత్ ఎన్‌క్లోజర్‌లో ఉంచుతారు. 'దక్షిణ ఆఫ్రికా నుంచి 12 చిరుతలను మన దేశానికి తీసుకురావడానికి ఐఎఎఫ్ సి-17 ఎయిర్ క్రాఫ్ట్ గురువారం ఉదయం హిండన్ ఎయిర్‌బేస్ నుంచి బయలుదేరింది. ఈ చిరుతల తరలింపు కోసం ఐఎఎఫ్ ఎటువంటి మొత్తాన్ని వసూలు చేయడం లేదు. శుక్రవారం మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, మంత్రి భూపేంద్ర యాదవ్‌లు కునో నేషనల్ పార్క్‌లో చిరుతలను విడుదల చేస్తారు. గత యేడాది సెప్టెంబర్ 17న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 71వ పుట్టినరోజు సందర్భంగా మధ్యప్రదేశ్‌లోని కునో నేషనల్ పార్క్‌లోని నమీబియా నుంచి తీసుకొచ్చిన ఎనిమిది చిరుతలతో కూడిన తొలి బ్యాచ్‌ను విడుదల చేసిన విషయం విదితమే. ఈ ఎనిమిది చిరుతల్లో ఐదు ఆడ, మూడు మగ చిరుతలు.

ఇవి ప్రస్తుతం కెఎన్‌పిలోని ఎన్‌క్లోజర్‌లో ఉన్నాయని, చాలా ఆరోగ్యంగా ఉన్నాయని అధికారులుచెప్పారు. అయితే వీటిల్లో ఒకదానికి క్రియటినిన్ స్థాయిలు పెరిగి అస్వస్థతకు గురైంది. చికిత్స అనంతరం ఆ చిరుత కోలుకుందని చెప్పారు. ప్రస్తుతం అన్ని చిరుతలు కునో నేషనల్ పార్క్‌లోని తమ పరిసరాలకు బాగా అలవాటు పడ్డాయి అని వైల్డ్‌లైఫ్ డిజి ఎస్‌పి యాదవ్ తెలిపారు.



గురువారం పరిశ్రమ వద్ద ఆందోళన చేస్తున్న గ్రామస్తులు

# కూలీల ఆటోను ఢీకొన్న కంపెనీ బస్సు

≫ తీసుకుని డాకోజు నాగలక్ష్మీ(28),వరకాంతం అనసూయ(55) చిలువేరు ధనలక్ష్మీ(35), దేవరపల్లి శిరీష(30), కోయిగూర అఃల, బిట్టు యామిని, కొండ కావ్యలు దినసరి కూలీలుగా వెళ్లారు. అదే సమయంలో అదే పరిశ్రమకు కార్మికులను తరలిస్తున్న ప్రైవేటు బస్సు అతి వేగంగా వచ్చి ఆటోను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఫల్టీ కొట్టిన ఆటోను 20 మీటర్ల మేర లాక్కెళ్లింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలకు గురైన క్షతగాత్రులను చికిత్స నిమిత్తం హయత్‌నగర్‌లోని సన్‌రైస్ ఆస్పత్రికి తరలించగా డాకోజు నాగలక్ష్మీ, వరకాంతం అనసూయ, చిలువేరు ధనలక్ష్మీలు మార్గమధ్యలో మృతి చెందగా, మిగతా క్షతగాత్రులు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇందులో దేవరపల్లి శిరీష బ్రెయిన్ డెడ్ కావడంతో మధ్యాహ్నం మృతి చెందింది. క్షతగాత్రుల్లో ఆటో డ్రైవర్ కొండ వెంకటేశంతో పాటు అతడి భార్య కొండ కావ్యలు సైతం తీవ్ర గాయాలకు గురయ్యారు. మార్గమధ్యలో మృతి చెందిన డాకోజు నాగలక్ష్మీ, వరకాంతం అనసూయ, చిలువేరు ధనలక్ష్మీల మృతదేహాలను అక్కడి నుంచి పోస్టుమార్టం నిమిత్తం చౌటుప్పల్ ఆస్పత్రికి తరలించారు. ప్రమాదంతో నిత్యం రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబాలు కావడం.. వీరంతా ఒకే గ్రామానికి చెందిన వారు కావడంతో ప్రమాద స్థలం వద్ద మృతుల కుటుంబ సభ్యులు విలపిస్తున్న తీరు ప్రతి ఒక్కరి కంటనీరు పెట్టించింది. ప్రమాద విషయం తెలువగానే గ్రామంలో ఒక్క సారిగా విషాద ఛాయలు అలుముకున్నాయి. చికిత్స పొందుతున్న ఆస్పత్రికి గ్రామస్తులు మూకుమ్మడిగా తరలి వెళ్లారు.

**పార్కు వద్ద ఉద్రిక్తత..**

గ్రీన్ ఇండస్ట్రియల్ పార్కులో గురువారం జరిగిన ఆటో-ప్రైవేటు బస్సు ఢీకున్న ప్రమాదంలో మృతి చెందిన డి.నాగారం గ్రామానికి చెందిన దేవరపల్లి శిరీష బ్రెయిన్ డెడ్ కావడంతో మధ్యాహ్నం చికిత్స పొందుతూ మృతి చెందింది. అనంతరం మృతదేహాన్ని అంబులెన్స్‌లో పార్కులోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తుండగా, అప్పటికే పోలీసులు బందోబస్తు నిమత్తం పార్కు గేటు వద్ద మోహరించి లోనికి పోకుండా అడ్డుకున్నారు. దీంతో ఒక్క సారిగా పోలీసులకు, గ్రామస్తులు, మృతుల కుటుంబ సభ్యుల మధ్య ఉద్రిక్తతత వాతావరణం చోటు చేసుకుంది. పోలీసులకు తప్పించుకుని మృతదేహంతో లోనికి వెళ్లి పరిశ్రమ ముందు ఆందోళన చేపట్టారు. మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలని ఆందోళన చేపట్టారు. పరిస్థితిని అదుపు చేయడం కోసం భారీ ఎత్తున పోలీసు బలగాలను రప్పించుకుని ఎలాంటి ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకోకుండా పోలీసులు పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు.

## వారం - వర్జ్యం

17-2-2023 శుక్రవారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, మాఘ మాసం, కృష్ణ పక్షం, కారి ధనిష్ఠ
ద్వాదశి రా.08-32; పూర్వాషాఢ సా.05-41
వర్జ్యం రా.01-08 ల 02-37
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** బ్యాంకు రుణాలు మంజూరు. ఆకస్మిక ప్రయాణం లాభిస్తుంది.

**వృషభం:** కుటుంబంలో స్వల్ప మనస్పర్థలకు అవకాశం. చర్చలు విఫలం.

**మిథునం:** విలువైన వస్తువులు కొనుగోలు. ఉద్యోగులకు స్థాన చలనం.

**కర్కాటకం:** ప్రత్యర్థుల వ్యూహాలను చాకచక్యంతో ఎదుర్కొంటారు.

**సింహం:** వాక్చాతుర్యంతో అన్ని పనులు పూర్తి చేస్తారు. నూతన వాహన యోగం.

**కన్య:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. స్త్రీలకు శుభ యోగం. చర్చలు వాయిదా.

**తుల:** సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది. బ్యాంకు రుణాలు తీర్చడంలో ఇబ్బందులు.

**వృశ్చికం:** సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు. దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి.

**ధనుస్సు:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. ఆకస్మిక ధన లాభం.

**మకరం:** ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం కుదుటపడుతుంది.

**కుంభం:** చిరు వ్యాపారులకు లాభం. కుటుంబంలో ఐకమత్యం లోపిస్తుంది.

**మీనం:** శుభ కార్యాలకు హాజరవుతారు. వ్యాపారులకు పోటీ అధికంగా ఉంటుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# రోల్‌మోడల్

≫ ప్రాజెక్టుపై సుమారు 30 నిమిషాల పాటు సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కొండపోచమ్మ ప్రాజెక్ట పంప్‌హౌజ్‌ను సందర్శించారు. అక్కడ పంప్‌హౌజ్‌ల పూర్తి వివరాలను సిఎస్ రజత్‌కుమార్ క్షుణ్ణంగా పంజాబ్ ముఖ్యమంత్రికి వివరించారు. అక్కడి నుండి ఎర్రవల్లి, నర్సన్నపేట గ్రామాల మధ్యలో గల కూడవెళ్ళి వాగును సందర్శించగా స్థానిక ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రం, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి, సర్పంచ్‌లు భాగ్య బిక్షపతి, మాధవిరాజిరెడ్డిలు పంజాబ్ ముఖ్యమంత్రికి శాలువా, పూల బొకేలతో స్వాగతం తెలిపారు. అనంతరం ఆయన కూడవెళ్ళి వాగును పరిశీలించి కొండపోచమ్మ ప్రాజెక్టుకు సంబంధించిన సాగునీరు కాలువల పనితీరుపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో త్రాగు, సాగునీరు ప్రాజెక్టులు అద్భుతంగా ఉన్నాయని కొనియాడారు. పంజాబ్‌లో మార్చిలో జరిగే బడ్జెట్ సమావేశంలో తెలంగాణ రాష్ట్రంలో నిర్మించిన ప్రాజెక్టుల మోడల్‌గా మా రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుండి ఎత్తిపోతలతో కొండపోచమ్మ ప్రాజెక్టును ఎత్తులో ఉన్నా అద్భుతంగా నిర్మించి కాలువల ద్వారా చెరువు కుంటలను నింపి డ్రిప్‌తో వ్యవసాయం అద్భుతంగా ఏర్పాటు చేశారని ముఖ్యమంత్రి కెసిఆర్ పనితీరును అభినందించారు.

తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి పనులు ఇతర రాష్ట్రాలకే ఆదర్శంగా ఉన్నాయని, భవిష్యత్తులో పంజాబ్ రాష్ట్రంలో కూడా ఇలాంటి అభివృద్ధి పనులను చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు, గడా ప్రత్యేకాధికారి ముత్యంరెడ్డి, ఆర్డీఓ విజయేందర్‌రెడ్డి, ఆత్మ చైర్మన్ రంగారెడ్డి, సర్పంచ్‌లు, ఇరిగేషన్ ఏఈ అభిలాష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# న్యూట్రిషన్ కిట్‌లు

≫ యాదాద్రి ఆలయ నిర్మాణంతో దేశంలోనే ప్రత్యేక గుర్తింపుతో పాటు భక్తుల సంఖ్య పెరిగిందని, ప్రాంతం మరింత అభివృద్ధి జరిగిందని హరీష్‌రావు తెలిపారు. సబ్ సెంటర్‌లను పల్లె దవాఖానాలుగా రూపొందిస్తూ డాక్టర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీతమహేందర్‌రెడ్డి, సమావేశ అధ్యక్షుడు గొంగిడి మహేందర్‌రెడ్డి, ఎంపీ బడుగుల లింయ్య, యాదవ్, జడ్పీచైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, కర్రే వెంకటయ్య, నాగిర్తి రాజిరెడ్డి, గుంటి మధుసూదన్‌రెడ్డి, జాలరామ్‌రెడ్డి, మోత్కుపల్లి ప్రవీణ్, జిల్లా భిక్షపతిగౌడ్, సంతోష్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావును ఘనంగా సన్మానించారు.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:16/02/23

DAY - SINGAM SERIES Dr No:174
1st Prize Rs.100000/- 855826
2nd Prize Rs.7000/- 72827
3rd Prize Rs.3500/-
30336 42502 58378 58993 67307
70420 70438 72754 78198 86027
4th Prize Rs.200/-
0619 1338 1378 1567 4568 4664 5256
6771 9098 9355
5th Prize Rs.100/-
0148 0377 0467 1954 2822 4228 5539
5965 7142 7827
6th Prize Rs.50/-
0050 1309 2855 4304 6161 7658 9347
0251 1334 2898 4408 6225 8140 9378
0289 1435 3110 4453 6460 8321 9388
0383 1487 3207 4454 6494 8365 9417
0403 1639 3219 5156 6537 8700 9451
0538 1746 3335 5273 6608 8726 9503
0545 1770 3364 5640 6610 8753 9652
0837 1966 3414 5758 6614 8982 9690
0908 2018 3752 5857 6809 9002 9896
0926 2021 3843 5938 6820 9023 9965
0952 2236 3963 6036 6909 9089
0993 2442 3980 6075 7013 9122
1020 2455 4101 6136 7228 9212
1049 2692 4152 6141 7295 9261
1251 2795 4276 6153 7564 9290

DAY - KUIL SERIES Dr No:174
1st Prize Rs.100000/- 272132
2nd Prize Rs.7000/- 84752
3rd Prize Rs.3500/-
24635 35018 49579 52213 57769
68019 69726 76206 85077 91800
4th Prize Rs.200/-
0229 0801 1915 3615 4428 5255 5593
5875 7721 9768
5th Prize Rs.100/-
0279 1229 1251 2145 2293 3068 5802
7237 8192 9573
6th Prize Rs.50/-
0131 1672 2502 4481 5636 7161 9043
0151 1750 2507 4551 5653 7173 9063
0215 1756 2648 4574 5752 7753 9180
0256 1794 3009 4761 5777 7853 9356
0412 1838 3020 4789 5898 7898 9376
0515 1945 3057 4869 5924 7907 9394
0590 1981 3096 5118 5944 8052 9575
0992 2091 3116 5284 6167 8090 9743
1052 2107 3265 5286 6213 8339 9793
1115 2170 3730 5310 6233 8436 9926
1197 2203 3797 5311 6292 8467
1205 2296 3957 5312 6365 8754
1220 2403 4193 5365 6482 8951
1562 2411 4214 5383 6561 8991
1664 2429 4385 5436 6740 9040

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:16/02/23

DAY - ROSA SERIES Dr No:174
1st Prize Rs.100000/- 195787
2nd Prize Rs.7000/- 26282
3rd Prize Rs.3500/-
09518 25899 29652 46297 53025
73039 74781 81469 88670 99828
4th Prize Rs.200/-
1114 2245 2616 2634 4580 5159 5629
5694 7580 8120
5th Prize Rs.100/-
0376 1315 1363 1837 2808 3422 4373
4938 5271 8526
6th Prize Rs.50/-
0116 1343 3017 4369 6114 8031 9308
0280 1380 3154 4600 6402 8077 9409
0345 1416 3168 4910 6518 8095 9546
0349 1577 3212 4933 6642 8296 9626
0369 1713 3628 4973 6856 8297 9687
0597 1776 3641 5030 6956 8457 9741
0717 2139 3709 5080 7139 8545 9769
0763 2141 3892 5372 7196 8623 9801
0773 2222 3960 5616 7376 8702 9808
0872 2322 4024 5715 7516 8710 9819
0931 2345 4042 5739 7684 8766
1045 2534 4088 5778 7737 8879
1052 2781 4197 5843 7788 8896
1112 2951 4208 5898 7957 9102
1149 2960 4221 5985 8017 9135

DAY - DEAR SERIES Dr No:174
1st Prize Rs.100000/- 777978
2nd Prize Rs.7000/- 28322
3rd Prize Rs.3500/-
05435 22191 32015 32020 42896
45015 48094 53650 58561 70837
4th Prize Rs.200/-
0367 4584 5892 6785 7952 8117 8404
8488 9252 9581
5th Prize Rs.100/-
5175 5996 6058 6314 6518 7662 8524
8588 9187 9669
6th Prize Rs.50/-
0205 1599 2676 3840 5304 6974 8609
0263 1627 2701 3969 5375 7028 8633
0319 1643 2732 4044 5601 7177 8747
0327 1810 2792 4059 5609 7186 8775
0333 1869 2926 4278 5836 7381 8790
0504 2160 3071 4301 5883 7411 9002
0597 2166 3088 4417 5886 7449 9034
0686 2186 3173 4442 5957 7654 9057
1251 2299 3212 4679 6258 7824 9109
1335 2358 3345 4769 6359 7988 9115
1447 2426 3374 4772 6553 8218
1458 2435 3391 5011 6632 8427
1503 2491 3770 5187 6833 8505
1568 2539 3831 5208 6908 8572
1595 2663 3833 5216 6934 8578

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:16/02/23

DAY - THANGAM SERIES Dr No:174
1st Prize Rs.100000/- 648915
2nd Prize Rs.7000/- 32677
3rd Prize Rs.3500/-
09612 10505 29669 36357 40219
42419 63870 70944 83721 93866
4th Prize Rs.200/-
0433 1039 1273 1279 4671 4842 6037
7142 7230 8517
5th Prize Rs.100/-
0593 0735 1688 2981 3822 6559 6641
8866 9032 9298
6th Prize Rs.50/-
0223 1250 2728 4677 6464 7943 9152
0507 1270 2794 4915 6576 7959 9180
0602 1329 2840 5013 6586 8045 9190
0615 1594 2910 5061 6633 8056 9192
0619 1756 2942 5102 6734 8220 9197
0708 1844 3190 5164 6883 8328 9568
0760 1892 3420 5209 6907 8379 9651
0797 2036 3538 5522 6922 8418 9695
0803 2134 3673 5709 7005 8436 9739
0831 2140 3714 5794 7083 8549 9872
0950 2177 3742 5878 7492 8658
0990 2267 3835 6000 7567 8746
1045 2438 3921 6219 7721 8943
1178 2541 3991 6238 7733 8966
1197 2664 4529 6428 7751 9119

DAY - VAIRAM SERIES Dr No:33
1st Prize Rs.50000/- 361824
2nd Prize Rs.7000/- 94515
3rd Prize Rs.3500/-
03656 05239 05467 11120 21120
57975 59795 64727 71858 87308
4th Prize Rs.200/-
1248 3343 3841 4653 6395 6420 7827
8205 8605 9112
5th Prize Rs.100/-
0927 1935 2242 2337 2963 4519 5011
5791 8479 9082
6th Prize Rs.50/-
0155 2261 3994 5541 7392 8859 9505
0507 2483 4025 5732 7459 8968 9574
0666 2534 4039 5945 7463 8982 9690
0730 2609 4296 5968 7760 9011 9854
0837 2689 4587 6069 7778 9056 9855
0978 3017 4620 6237 7862 9125 9866
1071 3038 4693 6293 7867 9126 9900
1086 3172 4762 6668 7997 9182 9922
1200 3330 4822 6705 8082 9212 9954
1287 3390 4916 6794 8112 9238 9966
1426 3644 5034 6852 8296 9330
1509 3762 5083 6885 8346 9372
1566 3926 5179 7030 8403 9376
1815 3939 5194 7206 8658 9420
2062 3979 5475 7226 8806 9446

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:16/02/23

DAY - NALLANERAM SERIES Dr No:174
1st Prize Rs.50000/- 252833
2nd Prize Rs.7000/- 79846
3rd Prize Rs.3500/-
06633 12383 28329 35376 46281
46445 60621 80976 88369 93097
4th Prize Rs.200/-
1979 2747 3414 4297 4308 4478 5768
7233 7627 9139
5th Prize Rs.100/-
1229 1678 3531 4517 4673 4784 4903
4921 8461 9380
6th Prize Rs.50/-
0018 1810 3999 5534 6603 7736 8814
0079 2282 4235 5551 6641 7815 8931
0179 2360 4469 5621 6717 7946 8952
0254 2368 4473 5708 6767 7976 9240
0372 2382 4726 5856 6805 8071 9398
0401 2520 4793 5895 6919 8249 9519
0454 2709 4907 6000 7023 8284 9588
0637 2842 4969 6067 7141 8355 9743
0649 2902 5094 6123 7165 8368 9863
0888 3014 5112 6255 7202 8473 9918
0922 3117 5167 6277 7217 8512
1380 3188 5378 6303 7450 8577
1520 3297 5388 6331 7539 8664
1532 3579 5434 6335 7662 8665
1646 3932 5516 6581 7693 8694

DAY - MANI SERIES Dr No:33
1st Prize Rs.50000/- 482778
2nd Prize Rs.7000/- 49353
3rd Prize Rs.3500/-
03595 10521 12647 14207 20158
47698 65051 78167 79229 80565
4th Prize Rs.200/-
0242 0634 2738 3260 3520 4092 4235
6881 7207 9457
5th Prize Rs.100/-
0385 1207 1551 2160 2373 3781 6648
6749 7799 7817
6th Prize Rs.50/-
0009 1447 2679 4202 6036 7784 9268
0142 1539 2770 4427 6228 7974 9276
0145 1574 2845 4474 6341 8162 9280
0497 1591 2989 4600 6361 8357 9592
0552 1743 3044 4807 6511 8416 9706
0570 1868 3535 4921 6748 8661 9730
0608 1997 3539 5033 6858 8843 9800
0681 2211 3634 5050 6907 8905 9810
0691 2412 3801 5321 6913 8987 9874
0773 2425 3807 5377 6951 9057 9904
0799 2435 3919 5510 7039 9068
0992 2485 4008 5586 7054 9124
1251 2508 4017 5604 7372 9157
1276 2534 4067 5734 7694 9187
1344 2635 4111 5790 7780 9253

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:16/02/23

DAY - KUMARAN SERIES Dr No:174
1st Prize Rs.50000/- 227282
2nd Prize Rs.7000/- 76325
3rd Prize Rs.3500/-
02962 05093 06255 14172 42459
44815 48567 50301 51288 57114
4th Prize Rs.200/-
1592 1624 4170 4903 5259 5796 5967
6290 8419 9378
5th Prize Rs.100/-
1445 1876 3867 5965 6957 7669 8726
8774 9342 9563
6th Prize Rs.50/-
0313 1410 2737 3944 5773 7741 8854
0369 1424 2830 4019 5793 7840 8912
0424 1494 2860 4120 5802 7930 9020
0492 1516 2874 4164 6093 8011 9311
0507 1900 3009 4333 6105 8016 9347
0558 1995 3063 4382 6118 8023 9637
0728 2002 3158 4611 6345 8043 9650
1081 2327 3214 4656 6352 8048 9928
1109 2427 3258 4916 6425 8086 9947
1124 2527 3266 5013 6573 8113 9969
1169 2558 3449 5118 6870 8128
1247 2562 3554 5315 6965 8225
1290 2673 3615 5488 7195 8249
1339 2706 3630 5492 7276 8411
1379 2718 3861 5697 7640 8579

DAY - VISHNU SERIES Dr No:174
1st Prize Rs.50000/- 635835
2nd Prize Rs.7000/- 46290
3rd Prize Rs.3500/-
06369 16845 28913 31097 39326
44302 53697 56814 60671 68056
4th Prize Rs.200/-
2063 2338 2353 3870 4306 5892 6175
8434 9511 9857
5th Prize Rs.100/-
0036 0527 0597 1647 2345 4230 4543
7579 7704 9447
6th Prize Rs.50/-
0038 2028 3401 4887 6128 7231 9129
0101 2038 3771 4939 6155 7314 9327
0111 2409 3814 4980 6167 7351 9340
0176 2426 3861 5009 6227 7535 9450
0189 2479 4103 5167 6311 7551 9485
0216 2601 4124 5231 6498 7651 9577
0546 2609 4158 5260 6512 7772 9601
0648 2673 4324 5297 6581 8237 9622
1050 2703 4462 5612 6635 8284 9725
1128 2719 4510 5656 6651 8335 9952
1414 2750 4609 5773 6688 8474
1508 3068 4623 5929 6697 8578
1518 3109 4645 6010 6796 8883
1667 3209 4650 6076 7146 8922
1965 3353 4876 6113 7201 8953

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:16/02/23

SWARNALAXMI SERIES Dr No:174
1st Prize Rs.50000/- 598737
2nd Prize Rs.7000/- 65903
3rd Prize Rs.3500/-
19555 21295 32643 43345 43723
54333 65592 76635 87525 87984
4th Prize Rs.200/-
1289 1549 2931 4722 4769 4808 5441
5917 9247 9742
5th Prize Rs.100/-
0036 1063 1884 2421 3006 6201 6336
8247 9266 9440
6th Prize Rs.50/-
0086 1404 2849 4367 5855 7177 8426
0277 1487 3003 4487 6003 7240 8459
0406 1548 3023 4589 6058 7349 8510
0554 1577 3038 4626 6108 7403 8747
0652 1651 3175 5010 6346 7497 9402
0739 1735 3739 5052 6381 7544 9578
0872 1801 3740 5077 6444 7756 9622
0933 1952 3897 5395 6720 7768 9708
0966 1980 3924 5428 6723 7866 9731
1010 2149 3970 5455 6740 7890 9814
1022 2206 4087 5456 6758 7968
1030 2275 4107 5468 6810 7985
1043 2807 4116 5534 6857 8186
1047 2812 4223 5628 6944 8347
1301 2843 4346 5692 7051 8412

DAY - LION SERIES Dr No:33
1st Prize Rs.50000/- 742680
2nd Prize Rs.7000/- 75334
3rd Prize Rs.3500/-
18515 29111 29850 31343 42132
53399 64315 75610 86446 97584
4th Prize Rs.200/-
0675 0916 0956 1214 4735 4977 6127
8086 8178 8870
5th Prize Rs.100/-
0006 1048 3280 4954 5653 7468 8375
8741 8825 9695
6th Prize Rs.50/-
0040 1692 3177 4987 6407 7456 8684
0086 1878 3428 5086 6426 7497 8923
0140 1905 3525 5350 6512 7501 9050
0344 2124 3689 5389 6550 7574 9147
0400 2167 3710 5459 6605 7739 9222
0471 2219 3775 5478 6671 7842 9291
1032 2513 3940 5518 6674 7887 9328
1292 2549 3987 5625 6725 8138 9401
1421 2759 4418 5797 6746 8166 9682
1447 2804 4533 6015 6804 8267 9986
1517 3015 4586 6038 6875 8308
1522 3126 4624 6049 6906 8430
1580 3127 4646 6088 7203 8472
1618 3150 4773 6166 7215 8481
1656 3165 4928 6297 7216 8577

# గ్రూప్-2కు 5.51 లక్షల దరఖాస్తులు

### ముగిసిన దరఖాస్తు ప్రక్రియ..

### పరీక్ష తేదీలు త్వరలో ఖరారు

**హైదరాబాద్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న గ్రూప్-2 ఉద్యోగాల భర్తీ కోసం రాష్ట్ర వ్యాప్తంగా 5,51,943 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు ప్రక్రియ గురువారంతో ముగిసిందని తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్సీ) కార్యదర్శి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.
రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 783 గ్రూప్-2 పోస్టులకు గత ఏడాది డిసెంబర్ 22న నోటిఫికేషన్ నంబర్ 28-2022ను టీఎస్‌పీఎస్సీ జారీ చేసిన విషయం తెలిసిందే. నోటిఫికేషన్ అనంతరం ఈ ఏడాది జనవరి 18 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తు లను స్వీకరించడం ప్రారంభించారు. గురువారం(ఫిబ్రవరి 16) వరకు దరఖాస్తులను స్వీకరించారు. దరఖాస్తు గడువు ముగిసే సరికి రాష్ట్ర వ్యాప్తంగా 5,51,943 మంది దరఖాస్తు చేశారు. గ్రూప్-2 పరీక్షను ఎప్పుడు నిర్వహిస్తారనేది త్వరలోనే ప్రకటిస్తామని టీఎస్‌పీఎస్సీ ప్రకటించింది.

# గుజరాత్‌లో రోడ్డుప్రమాదం

### ఏడుగురు మృతి..

### మరో ఎనిమిదిమందికి తీవ్రగాయాలు

**అహ్మదాబాద్, ఫిబ్రవరి 16:** రాష్ట్రంలోని పటాన్‌జిల్లా వారాహి దగ్గర ఒక ట్రక్కును జీపు ఢీకొన దంతో ఏడుగురు మృతిచెంది మరో ఎనిమిది మంది తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం ధాటికి జీపు టైర్ పగిలిపోవడంతో అదుపుతప్పింది.ప్రమాదసమయంలో జీపులో మొత్తం 15 మంది వరకూ ఉన్నారు. గాయపడ్డ క్షతగాత్రులను అంబులెన్స్‌లోస్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఏడుగురి మృత దేహాలను పోస్టుమార్టంకోసం తర లించారు. ప్రమాద సమ యంలో జీపు బోల్తా పడకపో వడంతో పెనుప్రమాదం తప్పింది. మహీంద్ర జీపు 15 మందితో వారాహికి వెళుతోంది. ఈ క్రమంలో అటుగా వస్తున్న ఓ ట్రక్కును జీపు ఢీకొట్టిం ది. దీనితో ప్రమాదం ధాటికి జీపు టైర్ ఒక్కసారిగా పేలిపోయింది. అయితే జీప్ వేగంతో ఉండటంతో కుదుపులకు లోనుకాగా లోపల ఉన్నవారంతా ఒకరికొకరు బలంగా ఢీకొన్నారు. అలాగే మరికొంత మంది జీపునుండి రోడ్డుమీద పడ్డట్లు తెలుస్తోంది. మొత్తం 15 మందిలో ఏడుగురు అక్కడికక్కడే మృతిచెందగా మరో 8మంది తీవ్ర గాయాల పాల య్యారు. ప్రమాదం ఎప్పుడు ఎటువైపునుంచి వస్తుందో కూడా తెలియని విధంగా సంభవిం చడంతో మృతుల కుటుంబాలు హాహాకారాలు చేస్తున్నాయి.

# మూడురోజుల కింద ప్రేమజంట అదృశ్యం

### చెరువులో తేలిన మృతదేహాలు

**రామాయంపేట మున్సిపాలిటీ (నార్సింగి), ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో విషాదం చోటు చేసుకుంది. మూడు రోజుల కింద అదృశ్య మైన ప్రేమజంట గ్రామంలోని చెరువులో గురువారం శవాలై తేలారు. రామాయంపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి కథనం ప్రకారం.. నార్సింగి మండల కేంద్రానికి చెందిన కల్పన అనే వివాహిత మహిళ,అదే గ్రామానికి చెందిన ఖలీల్ అనే యువకుడు మూడు రోజుల క్రితం కన బడకుండా పోయారని వారి బంధువులు ఫిర్యా దు చేశారన్నారు. ఫిర్యాదు మేరకు పోలీ సులు గాలించగా నార్సింగి చెరువు వద్ద వారి చెప్పులు,బైక్ కనబడడంతో చెరువులో గత 2 రోజులుగా గజ ఈతగాళ్లచే గాలించగా అదృ శ్యమైన ప్రేమజంట కల్పన, ఖలీల్ మృత దేహాలు నేడు లభ్యమయ్యాయని తెలిపారు.
కాగా కల్పనకు రెండు నెలల క్రితం వివాహ మైందని, ప్రేమ విఫలం చెందడం కల్పనకు ఇష్టం లేకుండా వేరే వ్యక్తితో వివాహ కావడం తో కల్పన, ఖలీల్‌లు ఇద్దరు అనుకొని ఆత్మ హత్య చేసుకుని ఉంటారని ప్రాథమిక నిర్ధార ణలో తేలిందని అన్నారు. ఆ దిశగా విచారణ ప్రారంభించ మని పూర్తి విచారణ అనంతరం వివరాలు వెల్లడిస్తామని తెలిపారు. మృత దేహాలను రామాయంపేట ప్రభుత్వ ఆసు పత్రికి తర లించి, కేసు విచారణ చే స్తున్నా మని సీఐ చంద్ర శేఖర్‌రెడ్డి తెలిపారు.

# బొమ్మనహాళ్లి ఎమ్మెల్యే హత్యకు స్కెచ్

### రెక్కీ లీక్‌తో పోలీసులు రంగప్రవేశం



**బెంగళూరు, ఫిబ్ర వరి 16:** కర్ణాటక లోని బొమ్మన హళ్లి నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే సతీష్‌రెడ్డిని హత్య చేసేందుకు కిరాయిముఠా రెక్కీలు నిర్వహించిందన్న సమాచారం ఇపుడు ఎన్నికలు సమీపిస్తున్న కర్ణాటకలో ప్రకంపనలు రేపింది., కర్ణాటకలోని అత్యంత తీవ్ర స్థాయి నేరాలున్న కిరాయి హంతకుడు రౌడీషీటర్ విల్సన్‌గార్డెన్‌నాగా ముఠా తన హత్యకు రెక్కీలు నిర్వహిస్తోందన్న సమాచారం అందుకు సంబంధించిన ఆడియోటేపులు కూడా లీక్ అయి సతీష్‌రెడ్డికి చేరడంతో ఆయన పోలీసులకు ఫిర్యాదులుచేసి తనకు భద్రత పెంపొందించాలని కోరారు. కేసునమోదుచేసుకున్న పోలీసులు నాగా గ్యాంగ్‌కోసం గాలింపు చేపట్టారు. ఎఫ్ఐఆర్ నమోదయిందన్న సమాచారంతో ఇపుడు నాగా గ్యాంగ్ కూడా బెంగళూరునుంచి పరారయింది. సతీష్‌రెడ్డి హత్యకు రెక్కీ సమాచారం నాగా గ్యాంగ్‌నుంచే బయటకు వచ్చింది. చిత్రదుర్గలో రౌడీషీటర్ నాగా అనుచరుడు ఆకాష్ నివసిస్తున్నాడు. ఆకాష్ ఫ్రెండ్ చంద్రూ బెంగళూరులోని బొమ్మన హళ్లిలో ఉంటాడు. ఆతడితోఫోన్‌లో మాట్లాడుతున్న సమయంలోనే విల్సన్‌గార్డెన్ నాగా శిష్యుడు ఆకాష్ సతీష్‌రెడ్డి హత్యకు ప్లాన్‌చేస్తున్నామని లీక్‌చేసాడు. పైగా ఆడియోటేప్ బిజెపి ఎమ్మెల్యే సతీష్‌రెడ్డి చేతికి కూడా చిక్కింది. విల్సన్ గార్డెన్‌నాగా రెండుకోట్లకు సుపారీ తీసుకుని హత్యకు స్కెచ్‌వేసినట్లుగా బిజెపి ఎమ్మెల్యే అనుచరులు పేర్కొంటున్నారు. ఇప్పటికే అనేక పర్యాయాలు ప్రయత్నాలుచేసారని కూడా తెలుస్తోంది. ఈ వ్యవహారం చిలికి చిలికి ముఖ్య మంత్రి వద్దకు చేరడంతో ఆయన కూడా తీవ్రంగా పరిగణి స్తున్నారు. ఇందుకు సంబంధించి సిఎం బసవరాజ్ బొమ్మైకూడా పోలీసు అధికారులకు తక్షణ ఆదేశాలు జారీచేసారు.

# పండుగ వాతావరణంలో కెసిఆర్ క్రికెట్ ట్రోఫీ సంగ్రామం షురూ

- తరలివచ్చిన క్రీడాభిమానులు.. కిటకిటలాడిన స్టేడియం
- హాజరైన మంత్రి హరీశ్‌రావు, హీరో నాని, అంబటి రాయుడు
- సిద్దిపేట నుంచి వజ్రంలాంటి క్రీడాకారులను తయారు చేస్తాం



క్రికెట్ టోర్నీ ప్రారంభంలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు పక్కనే సినీ హీరో నాని, క్రికెటర్ అంబటి రాయుడు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** సిఎం కెసిఆర్ జన్మదినోత్సవం సందర్భంగా మంత్రి తన్నీరు హరీష్‌రావు అధ్వర్యంలో ప్రతి యేటా సిద్దిపేటలో నిర్వహించే సిఎం కెసిఆర్ ట్రోఫీ జిల్లా కేంద్రంలోని స్టేడియంలో గురువారం పండుగ వాతావరణంలో ప్రారంభమైంది. క్రికెట్ ట్రోఫీని మంత్రి హరీష్‌రావు, న్యాచురల్ స్టార్ నాని, క్రికెట్ క్రీడాకారుడు అంబటి రాయుడు చేతుల మీదుగా ప్రారంభించారు. వేదికపై న్యాచురల్ స్టార్ నాని నటించిన దసరా చిత్రానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను అభిమానులు, సిద్దిపేట ప్రజల మధ్య అవిష్కరించారు. సిఎం కెసిఆర్ క్రికెట్ ట్రోఫీకి క్రీడాభిమానులు, ప్రజాప్రతి నిధులు, బిఆర్‌ఎస్ శ్రేణులు, క్రీడాకారులు పెద్దయెత్తున్న తరలి రావడంతో స్టేడియం కిటకిటలాడింది. ట్రోఫీలో 368 జట్లు, 5,600 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారు. అంతర్జాతీయ నియమ నిబంధనలతో టోర్నీ కొనసాగుతుంది. టోర్నీలో విన్నర్‌కు రూ. 2 లక్షలు, రెండో బహుమతిగా రూ.1 లక్ష నగదు బహుమతిగా అందించడం జరుగుతుంది. మ్యాన్ అఫ్ ద సిరీస్‌కు రూ.50 వేల నగదు బహుమతి ఇవ్వనున్నారు. ప్రతి మ్యాచ్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ఫ్యాన్ అఫ్ ద మ్యాచ్ వెయ్యి రూపాయాల నగదు, సిక్స్ కొట్టిన వారందరికీ ప్రతి సిక్స్‌కు రూ.500 నగదు బహుమతి ఇవ్వనున్నారు. కార్యక్రమంలో సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి, రాధాకృష్ణశర్మ, మాజీ మున్సిపల్ చైర్మన్ కడవెర్గు రాజనర్సు, కౌన్సిలర్లు ధర్మవరం బ్రహ్మం, గుండ్ల యోగి,వరల కవితసురేష్, అర్‌టిఎ సభ్యులు ఇర్షద్, బిఅర్‌ఎస్ నాయకులు సాకి అనంద్, గుడాల శ్రీకాంత్‌గౌడ్, వంగ తిరుమల్‌రెడ్డి, ఎఎంసి డైరెక్టర్ దరిపల్లి శ్రీను, నిర్వాహకులు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు కలకుంట్ల మల్లికార్జున్ తది తరులు పాల్గొన్నారు.

**వజ్రం లాంటి క్రీడాకారులను తయారు చేస్తాం : మంత్రి హరీశ్‌రావు**

సిద్దిపేట స్టేడియం నుంచి వజ్రంలాంటి క్రీడాకారులను తయారుచేస్తామని మంత్రి హరీశ్‌రావు అన్నారు. సిఎం కెసిఅర్ జన్మదినం సందర్భంగా జిల్లా కేంద్రంలోని స్టేడియంలో సిఎం కెసిఅర్ ట్రోఫీ సీజన్-3 టోర్నీని ప్రారంభించిన సందర్భంగా అయన మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత సిఎం కెసిఅర్‌కే దక్కిందన్నారు. సిఎం కెసిఅర్ నాయకత్వంలో పేద లకు ఎన్నో అద్భుతమైన సంక్షేమ ఫలాలు అందుతున్నా యన్నారు. గొప్ప క్రికెట్ క్రీడాకారుడు అంబటి రాయుడని తెలిపారు. 140 కోట్ల జనాభాలో 11 మంది సభ్యులు అడే ఇండియా జట్టులో తెలుగు రాష్ట్రం నుంచి అడిన క్రీడాకారుడు అంబటి రాయుడు అన్నారు. సినీహీరో నాని నటించిన దసరా తప్పకుండా విజయం సాధిస్తుందని అశాభావం వ్యక్తం చేశారు. మాజీ క్రికెటర్ అంబటి రాయుడు, నేచురల్ స్టార్ నాని తదితరులు మాట్లాడారు. కాగా టోర్నీలో ప్రతి సిక్స్‌కు రూ.వెయ్యి, మ్యాన్ అఫ్ ది మ్యాచ్‌కు రూ. వెయ్యి ఇస్తానని సినీహీరో నాని ప్రకటించారు.

# పాలేరు నుంచి షర్మిల తెలంగాణను ఏలుతుంది

- వైఎస్ఆర్‌టిపి కార్యాలయాన్ని ప్రారంభించిన విజయమ్మ

**ఖమ్మం రూరల్, ప్రభాతవార్త:** పాలేరు నుంచే వైఎస్ షర్మిల తెలంగాణను పాలిస్తుందని వైఎస్ విజయమ్మ అన్నారు.ఖమ్మం జిల్లా ఎల్లప్పుడూ తమ కుటుంబానికి అండగా ఉందని తెలిపారు. గురువారంవైఎస్ఆర్ టీపీ పార్టీ కార్యాలయాన్ని స్థానిక సాయి గణేష్‌నగర్‌లో వైఎస్ విజయమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ కార్యాలయం తాత్కాలిక మేనని జూలై 8న వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా శాశ్వత కార్యాలయం ప్రారంభించుకుందామని తెలిపారు. తెలంగాణకు సింహద్వారం ఖమ్మం అయితే.. ముఖ ద్వారం పాలేరు అవుతుందన్నారు. ఇక నుంచి ఎవరికి ఏ కష్టం వచ్చినా ఈ ఆఫీస్ అడ్రస్ అవుతుందని తెలిపారు. పేద ప్రజలంటే రాజశేఖర్‌రెడ్డికి ఎంతో ప్రేమన్నారు. చనిపోయే వరకు వారి కోసమే పరితమించారని తెలిపారు. మాట తప్పని మడిమ తిప్పని వైఎస్ కుటుంబంలో పుట్టిన వైఎస్ షర్మిలమ్మ కూడా ఇచ్చిన మాట తప్పదన్నారు. ప్రజా ప్రస్థానం పాదయాత్ర వైఎస్ ఆర్ బంగారు పాలన కోసమేనని అన్నారు. షర్మిలమ్మ అడ్రస్ ఎక్కడంటే పాలేరేనని చెబుతున్నామన్నారు. రానున్న రోజుల్లో రాజకీయంగా షర్మిల పాలేరు నిర్ణయం గుమ్మంగా అవుతుందని తెలిపారు. ప్రతీ కుటుంబంలో షర్మిలమ్మను గుండెల్లో పెట్టుకుంటారన్నారు. ఆంధ్ర ప్రదేశ్‌లో పులివెందుల ఎలాగో.. తెలంగాణలో పాలేరు తమకు అటువంటి స్థానం అని అన్నారు. నాలుగు కోట్ల ప్రజలకు అండగా ఉంటూ పాలేరు నుంచే తెలంగాణను పరిపాలిస్తుందని తెలిపారు. మంచి నాయకులుంటేనే మంచి పాలన సాధ్యమవుతుందన్నారు. ఖమ్మం జిల్లా ఎప్పుడూ తమకు అండగా ఉంటుందని, రాజశేఖర్‌రెడ్డి ఉన్నపుడు ఎక్కువ స్థానాలు ఈ జిల్లాలో గెలుచుకున్నట్లు ఆమె గుర్తు చేశారు. వైఎస్ఆర్ సీపీ నుంచి కూడా ఎక్కువ సీట్లు గెలుచుకున్న విషయాన్ని తెలిపారు. వైఎస్ఆర్ పాలనలో మొదలైన ప్రాజెక్టులు నేటికీ పూర్తి కాలేదని, షర్మిలమ్మ చేతుల మీదుగానే ప్రారంభమవుతాయని అన్నారు. ఈ జిల్లా నుంచి మెజార్టీ సంఖ్యతో పాటు ఈ నియోజకవర్గ ప్రజలు షర్మిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు.




# రెండు గిరిజన గురుకుల పాఠశాలలు మంజూరు

### వచ్చే యేడాది నుంచి అడ్మిషన్లు

### సిఎంకు మంత్రి సత్యవతిరాథోడ్ కృతజ్ఞతలు

**హైదరాబాద్ ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మరో రెండు గిరిజన బాలికల గురుకుల పాఠశాలలను మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఒక బాలికల గురుకుల పాఠశాలతోపాటు.. కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలంలోని హన్మజీపేట మరియు కోనాపూర్ గ్రామాల మధ్యన మరో గిరిజన బాలికల గురుకుల పాఠశాలలను ప్రారంభించనున్నట్టు గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా జడ్ చోంగ్తూ ఉత్తర్వులు జారీ చేశారు.
ఈ రెండు పాఠశాలల్లోనూ వచ్చే ఏడాది 2023-24 విద్యా సంవత్సరం నుంచి 5వ తరగతి నుంచి 7వ తరగతి వరకు అడ్మిషన్లను తీసుకోనున్నారు. ఇందుకు సంబంధించి రికరింగ్ ఖర్చుల కోసం రూ. 5,37,46,200లను అలాగే నాన్ రికరింగ్ ఖర్చుల కోసం రూ. 43,82,00,000 మంజూరు చేస్తున్నట్టు ఉత్తర్వులో పేర్కొ న్నారు. గిరిజన బిడ్డలు ఉన్నత చదువులు చదవాలనే సదుద్దేశంతో సీఎం కేసీఆర్ రాష్ట్రంలో అనేక గురుకుల పాఠశాలలను ప్రారంభించారని గిరిజన, స్త్రీ-శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ తెలిపారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో బాలికల కోసం ప్రత్యేక గిరిజన గురుకులాన్ని మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేయడం హర్షణీయమన్నారు. నూతన గురుకులాన్ని మంజూరు చేసిన సీఎంకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.

# ఆశా వర్కర్ల డిమాండ్లు పరిష్కరించాలి

### ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలి.. ఆశా వర్కర్స్ యూనియన్ మహాధర్నా

**హైదరాబాద్ (ధర్నాచౌక్), ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని సీఐటియూ రాష్ట్ర కార్యదర్శి భూపాల్, ఎం.వెంకటేష్ లు డిమాండ్ చేశారు. గురువారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లకు ఫిక్సెడ్ వేతనం నిర్ణయించాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నా నుద్దేసించి వారు మాట్లాడుతూ ఆశావర్కర్లకు ఆంధ్ర ప్రదేశ్‌లో ఇస్తున్నట్లు ఫిక్సెడ్ వేతనం నిర్ణయించి అమలుచేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆశావర్కర్లుగా దాదాపు 26 వేల మంది పనిచేస్తున్నారని, వారంతా పేద వర్గాల మహిళలేనని అన్నారు. ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టినా ఆశాలు భాగస్వాములై, ఆ కార్యక్రమాలను విజయవంతం చేస్తున్నారని, అందులో భాగంగానే ఇప్పుడు కంటి వెలుగు కార్యక్రమం లో కూడా ఆశాలు ఆదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని గుర్తు చేశారు. ఆశాలకు పిఎఫ్, ఈఎస్ఐ, ప్రసూతి సెలవలు వంటి సౌకర్యాలు కల్పించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

### సిఎం కెసిఆర్ జన్మదినం సందర్భంగా

# ప్రభుత్వాస్పత్రులో మొక్కలు నాటాలి.. పండ్లు పంపిణీ చేయాలి!

**హైదరాబాద్ ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** రాష్ట్ర పబ్లిక్‌హెల్త్ డైరక్టర్ శ్రీనివాస రావు మరో వివాదంలో చిక్కుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు రావు జన్మదినం సందర్భంగా నేడు(శుక్రవారం) రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రుల్లో మొక్కలు నాటాలని.. అలాగే రోగులకు పండ్లు పంపిణీ చేయాలని పబ్లిక్‌హెల్త్ డైరక్టర్ జి శ్రీనివాసరావు సర్క్యులర్ జారీ చేశారు. సీఎం కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో మొక్కలు నాటాలని.. పండ్లు పంపిణీ చేయాలని జారీ చేసిన సర్క్యులర్ జారీ చేయడంపై పలువురు మండిపడుతున్నారు. ఈ సర్క్యులర్ జారీతో హెల్త్‌డైరక్టర్ మరోసారి వివాదంలో చిక్కుకున్నట్టు అయింది.

# సర్కార్ నెత్తిన రుణ భారం

### రూ.5 లక్షల కోట్లకు చేరనున్న అప్పులు

### వచ్చే 2023-24లో రూ. 46,318 కోట్ల రుణాలు

### వేతనలు, పెన్షన్లు, అప్పుల కిస్తీలు, వడ్డీలకు తడిసిమోపెడు

**హైదరాబాద్ ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** తెలంగాణ అప్పులు సర్కార్‌కు భారంగా పరిణమించనున్నాయి. ఇప్పటికే తెలంగాణ ఏర్పాటు తర్వాత రాష్ట్ర అప్పులు గణనీయంగా పెరిగాయి. ఈ అప్పులు క్రమేపీ ఏటా పెరుగుతుండటం, మరోవైపు కేంద్రం నుండి అర్థిక సహకారం మొక్కుబడిగానే ఉండటం ప్రభుత్వానికి కష్టకాలం తప్పడం లేదు. దీనికి తగినట్లుగా ఉద్యోగుల వేతనాలు భారీగా పెరగడం, పెన్షన్లు, తెచ్చిన అప్పులకు సంబంధించిన కిస్తీలు, వాటికి అయ్యే వడ్డీలకు తోడు ఉద్యోగ నియామకాల నేపథ్యంలో రాష్ట్ర ఖజానాపై పెను భారం కానుంది. ఇప్పటికే రాష్ట్ర అప్పులు 4.50 కోట్ల రూపాయలు దాటినే నేపథ్యంలో ఇటీవల ప్రవేశపెట్టిన 2023-24 వార్షిక బడ్జెట్‌లో 46,318 కోట్ల రూపాయల మేర రుణ సమీకరణకై నిర్ణయించింది. ఇక ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలకు సంబంధించి ప్రస్తుత అర్థిక సంవత్సరంలో 29,535 కోట్ల రూపాయలు, పెన్షనకు 11,385 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోంది. దీనికి తగినట్లుగా కొన్ని ఖాళీ పోస్టుల భర్తీ, పిఆర్సీ నేపథ్యంలో 2023-24లో ఉద్యోగుల వేతనాలు, పెన్షన్ల కింద దాదాపు 42 వేల కోట్ల రూపాయలు వ్యయం చేయడం తప్పనిసరి కానుంది.
మరోపక్క ఈ ఆర్థిక సంవత్సరంలో వడ్డీలకే దాదాపు రూ.19 వేల కోట్లు కట్టాల్సి వస్తోంది. ఇందుకు గాను ప్రతీ నెలా సగటున రూ.1,583 కోట్లను బడ్జెట్ నుండి చెల్లిస్తోంది. ఇవి కాకుండా పాత అప్పుల వాయిదాలకు కనీసం నెలకు రూ.2 నుండి 3 వేల కోట్ల వరకూ కడుతోంది. దీంతో ప్రతీ నెలా దాదాపు 4 వేల కోట్ల రూపాయలకు పైగా కిస్తీలు, వాటికి వడ్డీలకే పోతున్నాయి. కాగా గత ఏడాది అక్టోబరు నాటికి తెలంగాణ అప్పులు 4,33,817.6 కోట్ల రూపాయలుగా ఉన్నాయి.
ఈ మొత్తం రాష్ట్ర ప్రభుత్వం, దాని పరిధిలోని కాళేశ్వరం, పవర్, భగీరథ తదితర కార్పొరేషన్లు, ప్రభుత్వ రంగ సంస్థలు అన్నీ కలిపి చేసిన అప్పులుగా ఉన్నాయి. రాష్ట్రం ఏర్పడే నాటికి కేవలం 75 వేల 577 కోట్ల రూపాయల మేర అప్పులు ఉండగా, ప్రతీ ఏటా పెరుగుతూ 2022-23 అర్థిక సంవత్సరం నాటికి అవి దాదాపు 4.50 లక్షల కోట్ల రూపాయలకు పైగా చేరాయి. నాబార్డు, ఇతర కార్పొరేషన్ల నుండి రాష్ట్ర ప్రభుత్వ కార్పొరేషన్లు, ప్రభుతన రంగ సంస్థలు తీసుకున్న అప్పులు 1 లక్షా 50 వేల 365.60 కోట్ల రూపాయలు తీసుకున్నాయి.
ఇక ప్రస్తుత 2022-23 వార్షిక బడ్జెట్‌లో 59,672 కోట్ల రూపాయల రుణాలు సేకరించనున్నట్లు పేర్కొంది. అయితే ఆర్థిక నియంత్రణలో భాగంగా కేంద్రం ఈ అప్పుల్లో 14,520 కోట్ల రూపాయలకు కోత పెట్టి 45,152 కోట్ల రూపాయలకే అనుమతించింది. అందులోనూ ఇటీవల మళ్లీ 1,800 కోట్ల రూపాయలకు కోత పెట్టి 43,352 కోట్ల రూపాయల వరకే అనుమతించింది.
ఇటీవల ప్రవేశపెట్టిన 2023-24 వార్షిక బడ్జెట్‌లో 58,672 కోట్ల రూపాయలు అప్పుల లక్ష్యాన్ని సవరించి 50,422 కోట్ల రూపాయలకు పరిమితం చేసింది. ఇందులో కేంద్రం కోతపెట్టిన 16,320 కోట్ల రూపాయలు పోను 34,102 కోట్ల రూపాయల మేరకు రుణాలు చేస్తోంది. ఇందులో ఇప్పటి వరకూ దాదాపు 32 వేల కోట్ల రూపాయలకు పైగా అప్పులు సేకరించింది. అయితే ప్రతీ నెలా రాష్ట్రానికి వచ్చే ఆదాయం ఖర్చులకే సరిపోని పరిస్థితి నెలకొంది. కేవలం అప్పుల మీదే ఆధారపడి రైతు బంధు తదితర పథకాలతో పాటు, ఇప్పటికే చేసిన అప్పులకు కిస్తీలు, వాటికయ్యే వడ్డీలు చెల్లించాల్సి వస్తోన్న నేపథ్యంలో రుణ సమీకరణపైనే ప్రత్యేక దృష్టి పెట్టడంతో రాష్ట్ర ఖజానాకు పెను భారంగం తయారైంది.


తెలంగాణ ప్రభుత్వం
ఫారం-VII
రూఢీ ప్రకటన (డిక్లరేషన్)
స్పెషల్ డిప్యూటీ కలెక్టరు వారి కార్యాలయము (భూసేకరణ), జోగులాంబ గద్వాల జిల్లా
(భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతు బద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం-2013 (కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 19(1) మరియు రాష్ట్ర రూల్ 25(1) అనుసరించి)
జిల్లా కలెక్టరు జోగులాంబ గద్వాల ప్రొసీడింగ్స్ నెం.జి/636/2022 తేది: 24.1.2023
ప్రత్యేక ఉపకలెక్టరు, (భూసేకరణ) జె.యల్.ఐ.పి లేఖ నెం.ఎ2/210/2017 తేది: 22.12.2022
జిల్లా రాజపత్రం నెం. 74/2023 తేది:24.01.2023
ఈ దిగువ నిర్దిష్టపరిచిన జోగులాంబ గద్వాల జిల్లా, గద్వాల మండలము పూడూరు గ్రామము విస్తీర్ణము ఎ.2.29 సెం.లు ప్రజాప్రయోజనం నిమిత్తము అనగా Package No.99 (D) Guddemdoddi B/R Left Main Canal నిర్మాణ నిమిత్తము, అవసరమైయున్నదని భావించనైనది.
కావున జోగులాంబ గద్వాల జిల్లా, గద్వాల మండలము పూడూరు గ్రామము విస్తీర్ణము ఎ.2.29 సెం.లు గల భూమి ఈ క్రింది అనుబంధంలో చూపిన వానిని పైన చూపిన ప్రాజెక్టు నిర్మాణంకు అవసరమైనందున భూమిని సేకరించుటకు ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయనైనది.

| క్ర. సం. | సర్వే నెం. | భూమి విధం (పట్టా/ప్రభుత్వ ఇనాం మొ.) | భూమి రకం (మెట్ట/తరి మొ.) | భూసేకరణ చేయు విస్తీర్ణము ఎ.సెం.లు | పేరు/చిరునామా (భూమికి సంబంధించిన వ్యక్తుల వివరాలు) | చెట్ల రకం/ సంఖ్య, కట్టడం రకం/విస్తీర్ణము చ.గజాలలో |
| --- | --- | --- | --- | --- | --- | --- |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 1 | 806 | పట్టా | మెట్ట | 2.29 | 1) మొహ్మద్ రియాజ్ తండ్రి : అబ్దుల్ రషీద్ 2) చిన్న పకీర్ తండ్రి: మదార్ సాబ్ 3) పకీర్ తండ్రి:మదార్‌సాబ్ 4) బడేసాబ్ తండ్రి:మదార్‌సాబ్ 5) అబ్దుల్ జలీల్ తండ్రి: ఇమాంసాబ్ 6) యం.డి.జబీర్ తండ్రి: ఇమాంసాబ్ 7) బాబు తండ్రి:మదార్‌సాబ్ 8) పకీర్‌బాష తండ్రి:చిన్నబడేసాబ్ అనుభవదారులు 1)జబీర్‌సాబ్ తండ్రి: ఇమాంసాబ్ 2)అలీసాహెబ్ తండ్రి: పెద్ద దౌలత్ సాహెబ్ 3) షాహెద్ బాష తండ్రి: పెద్ద దౌలత్ సాహెబ్ | |
| | | | | 2.29 | | |

సెక్షన్ 15 (కేంద్ర చట్టం 30/2013) క్రింద భూసేకరణ పై వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన పిదప ఇట్టి ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయనైనది.
ఇట్టి భూసేకరణ వలన ఎవ్వరు నిర్వాసితులు కాలేదు మరియు జీవనోపాధి కోల్పోలేదు. కావున పునరావాసం మరియు పునరుపాధి కల్పన ప్రతిపాదనలు ఏమియును లేవు.
భూసేకరణ తలపెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్లేట్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు.
పైన చూపిన భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైన పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ ప్రత్యేక ఉప కలెక్టరు, జవహరు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు, గద్వాల గారి కార్యాలయములో పరిశీలించుకొను నిమిత్తము అందుబాటులో ఉండును.
సం/- స్పెషల్ డిప్యూటీ కలెక్టరు, జవహరు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు గద్వాల. సం/-అదనపు కలెక్టరు జోగులాంబ గద్వాల జిల్లా సం/-కలెక్టర్ జోగులాంబ గద్వాల జిల్లా
DIPR. RO.NO: 1223/LA/PP/Advt/Pub/2022-23


# రాజకీయాల్లో విష సంస్కృతి పెంచుతోన్న బండి సంజయ్

- కొండగుట్టు దేవాలయాన్ని అభివృద్ధి చేస్తామంటే విమర్శలా?
- సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్



మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతున్న మంత్రి కొప్పుల ఈశ్వర్

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ రాజకీయాలలో విష సంస్కృతిని నింపుతూ నోటికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం సరికాదని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ మండిపడ్డారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంపులో గల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ బుధవారం కొండగట్టు దేవాలయం పునర్నిర్మాణంలో భాగంగా అభివృద్ధి చేస్తానని మొదట రూ.100 కోట్లు కేటాయించి ప్రపంచంలోనే కొండగట్టు ఆంజనేయ స్వామి దేవాలయం గొప్పగా నిర్మించాలని రూ.500 కోట్ల నుండి రూ.1000 కోట్ల వరకు ఖర్చు పెడతానని తెలపడంతో పాటు 850 ఎకరాలలో గుడి నిర్మాణాలు ఉండాలని తెలిపిన విషయం తెలిసిందే కానీ,బండి సంజయ్ కొండగట్టు అభివృద్ధి కెసిఆర్ బంధువుల భూములు ఉండడం చేతనే దేవాలయాన్ని అభివృద్ధి చేస్తున్నాడని తెలుపడం సిగ్గుచేటని అన్నారు.అనేక సంవత్సరాల నుండి కొండగట్టు దేవాలయం అభివృద్ధి చెందడం లేదని వేలాదిమంది భక్తులు దేవాలయాన్ని దర్శించుకోనడంతో పాటు హనుమాన్ జయంతిలో ఘనంగా జరుగుతాయని అందులో భాగంగానే ధర్మపురి యాదాద్రి బాసర తదితర దేవాలయాల వలె కొండగట్టును అభివృద్ధి చేస్తానని సిఎం పేర్కొంటే బండి సంజయ్ మాత్రం ఇష్టం వచ్చినట్లు విమర్శించడం సమంజసం కాదన్నారు.

**బండి సంజయ్‌కు మంత్రి కొప్పుల సవాల్**

నీకు దమ్ము ధైర్యం ఉంటే నీకో సవాలు వేస్తున్నాను కొండగట్టు అభివృద్ధి మీరు చేస్తారా...? మమ్ములను చేయమంటావా ఏదో ఒకటి చెప్పాలని మంత్రి కొప్పుల ఈశ్వర్ బండి సంజయ్‌కు సవాల్ విసిరారు.కొండగట్టుకు వేలాది మంది భక్తులు వస్తారని అనేక సంవత్సరాల చరిత్ర ఉన్నది కాబట్టే ఈ దేవాలయం అభివృద్ధి చేయాలని సిఎం కెసిఆర్ పేర్కొన్నాడని అన్నారు.బిజెపి పార్టీ దేవుళ్ల పేరు చెప్పుకొని ఓట్లు అడిగి పబ్బం గడుపుతున్నారు తప్ప ఒక్క దేవాలయాన్ని అంటారే తప్ప దాన్ని ఇంతవరకు అభివృద్ధి ఎందుకు చేయలేదని మండిపడ్డారు,ఏమన్నా విషయం ఉంటే పిచ్చివాడులా మాట్లాడొద్దని బిజెపి పార్టీ ప్రభుత్వ సంస్థలను అమ్మేస్తున్నదని దేవుళ్ల పేరు చెప్పుకొని ఓట్లు అడుగుతున్నారని,కొండగట్టు దేవాలయం గురించి మాట్లాడినందుకు హనుమాన్ భక్తులకు కొండగట్టు ప్రాంత ప్రజలకు బండి సంజయ్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు .కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, జెడ్పి చైర్మన్ దావ వసంత,డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ చంద్రశేఖర్‌గౌడ్,బాదినేని రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

వార్త

కోకిలమ్మ చేసుకున్న పుణ్యమేమి, కాకి చేసుకున్న ఖర్మమేమి? మధురభాష వల్లనే మర్యాద వస్తుంది.


–కరుణ శ్రీ

# ఇకనైనా ధరణి కష్టాలు తొలిగేనా?

భూ హక్కుల రికార్డులను పక్కాగా నిర్వహించడంతోపాటు భూమిబదలాయింపు జరిగిన వెంటనే రికార్డుల్లో మార్పులు చేసి భూయజమానులకు హక్కుపత్రం ఇచ్చి, భరోసా కల్పించడానికి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కొత్తరెవెన్యూ చట్టం ఇన్నాళ్లయినా ఇంకా బాలారిష్టాల నుంచి బయట పడలేకపోతున్నది. ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా ఎంతోమంది భూయజమానులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. కార్యాలయాల చుట్టూ నెలలకొద్దీ తిరుగుతున్నా సమస్యలకు పరిష్కారం ఎప్పుడు దొరుకుతుందో? ఎవరు పరిష్కరిస్తారో? తెలియని మీమాంసలోకొట్టుమిట్టాడుతున్నారు. దీనిని ఆసరాగా తీసుకొని కొందరు దళారులు, మరి కొందరు అవినీతి అధికారులు లంచాలకు అలవాటుపడుతున్నారు. వాస్తవంగా రెవెన్యూ శాఖలో పేరుకుపోయిన అవినీతికి చెక్‌పెట్టి పారదర్శకతతో కార్యకలాపాలు నిర్వహించాలనే ఆశయంతో తలపెట్టిన ధరణిపోర్టల్ సమస్యల వలయంగా మారిపోతున్నది. ఈవిషయం ప్రభుత్వ దృష్టికి రావడంతో సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశాలు ఇచ్చినా అవి ఇప్పటికీ అమలు కాలేదనే చెప్పొచ్చు. తాజాగా భూపరిపాలన ప్రధాన కమిషనర్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన నవీన్ మిత్తల్ దృష్టిసారించడంతో భూయజమానుల్లో ఆశలు రేకెత్తుతున్నాయి. క్షేత్రస్థాయిలో కమిషనర్ పర్యటించి సమస్యలను గుర్తించేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం యాదాద్రిజిల్లాలో పర్యటించి కొంతమేరకు సమాచారం సేకరించారు. ఇప్పుడే కాదు ఇంతకుముందు కూడా సమ స్యల గుర్తింపునకు ప్రయత్నం జరిగినా పూర్తిగా పరిష్కా రంవైపు అడుగులు పడలేదని చెప్పొచ్చు. మెదక్‌జిల్లా ములుగు గ్రామంలో ఆర్థికమంత్రి అప్పటిప్రభుత్వ ప్రధాన కార్యదర్శితోపాటు పలువురు ఉన్నతాధికారులు రైతులతో సమావేశమై సమస్యలను సమగ్రంగా చర్చించి దరఖాస్తులు తీసుకున్నారు. ఆ ఒక్కగ్రామం నుండి దాదాపు 270కి పైగా దరఖాస్తులు వచ్చాయి. పరిశీలించి, పరిష్కరిస్తామని హామీలు ఇచ్చారు. కానీ నేటికీ అవన్నీ పూర్తిగా పరిష్కారానికి నోచుకోలేదు. సంస్కరణలు, చట్టాలు, ఏమి తెచ్చినా అవి ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలి. కష్టనష్టాలను సమగ్రంగా అధ్యయనం చేసిఆచరణకు సాధ్యమవుతుందా? అందుకు తగిన సిబ్బంది ఉందా? వారికి ఆ మేరకు నైపుణ్యం ఉందా? తదితర అంశాలను పరిగణనలోకి తీసుకొని చట్టాలు చేయాలి. అంతేకాదు వీటివల్ల కొత్త సమస్యలు ఉత్పన్నమవుతున్నాయా? అయితే ఎవరు పరిష్కరించాలి? తదితర కోణాల్లో కూడా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి. కానీ చట్టం తెచ్చేముందు రాబోయే సమస్యల గురించి అంతగా పట్టించుకున్నట్లు లేదు. రెవెన్యూ రికార్డుల విషయంలో ఆది నుంచి భూయజమానులు ఇబ్బందులు ఎదుర్కొంటూనే ఉన్నారు.

ఇప్పుడే కాదు గత పాలకులు కూడా ఎన్నో చట్టాలు చేశారు. కానీ సమస్యలు పెరుగుతున్నాయే తప్ప తగ్గలేదని చెప్పొచ్చు. దశాబ్దాల తరబడి వేలాదికేసులు న్యాయస్థానాల్లో కొనసాగుతూనే ఉన్నాయి. అయితే తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త చట్టం (ధరణిపోర్టల్) రికార్డుపరంగా ఎంతో ప్రయోజనకరంగా కన్పిస్తున్నా ఆచరణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. క్షేత్రస్థాయిలో అధికారులు చేసిన చిన్నచిన్న పొరపాట్లకు భూయజమానులు నెలలతరబడి కార్యాలయాల చుట్టూ తిరిగి సమయాన్ని వృధా చేసుకోవడమే కాదు. ఎంతో వ్యయం చేసుకుంటున్నారు. రికార్డుల్లో జరిగిన పొరపాట్లకు ఇప్పటికీ కొందరు రైతులు ప్రభుత్వం నుంచిపొందాల్సిన రైతుబంధు లాంటి పథకాల ప్రయోజనాలు కూడా పొందలేకపోతున్నారు. వాస్తవంగా భూముల విషయంలో నిజం కాలం నుండి పటిష్టమైన చట్టంలేదనే చెప్పొచ్చు. తెలంగాణ ప్రాంతంలో 1936 నుంచి రికార్డ్స్ ఆఫ్ రైట్స్ నిర్వహించడం ప్రారంభించారు. నిజాం పరిపాలనలో హక్కుల రికార్డు నిర్వహణ కోసం భూమి హక్కుల రికార్డుచట్టం, 1346ఫస్లీ రూపొందించారు. ఆ తర్వాత హైదరాబాద్ రాష్ట్రంలో భూహక్కుల రికార్డు రెగ్యులేషన్, 1358 ఫస్లీ పేరుతో మరో చట్టాన్ని తీసుకువచ్చారు. ఇలా ఎన్నో మార్పులు చేర్పులు చేస్తూ 1971లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భూమి హక్కుల పట్టాదారు పాసుపుస్తకాలను చేశారు. ఇన్ని చేసినా ఖచ్చితమైన రికార్డులు తయారు చేయలేకపోయారనేచెప్పొచ్చు. అందుకే ఇప్పటికీ దేవుళ్ల భూములతోసహా వేలాది ఎకరాలు అన్యాక్రాంతమైనా ఏమి చేయలేని నిస్సహాయకస్థితి. శాసనసభలో కూడా ఈ విషయం ఎన్నోసార్లు చర్చకు వచ్చింది. భూముల విషయంలో రాజుల మధ్య కొంత కాలం, జాగీర్దారుల మధ్య కొంతకాలం, ఆ తర్వాత భూకమాంధుల మధ్య చివరకు వారిపై తిరగబడ్డ సన్నజనం కూడా ఈ పోరాటంలో పాలుపంచుకున్నారు. నక్సలిజం ఆవిర్భావానికి ఇప్పటికీ కొనసాగడానికి ప్రధాన సమస్యల్లో భూమి ఒకటనేది నిర్వివాదం. రాజకీయ అవసరాల కోసం పేదల జీవితాలతో భూమిని చూపి ఆటలాడుకుంటున్నారనే విమర్శలు ఏనాటి నుంచో వినిపిస్తున్నాయి. మొత్తానికి అస్తవ్యస్తంగా ఉన్న భూరికార్డుల హక్కులను పటిష్టం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త రెవెన్యూ చట్టం ఆహ్వానించదగినదే. భూరికార్డుల నిర్వహణలో అధునాతనమైన పరిజ్ఞానాన్ని వినియోగించి పట్టాదారు పాసుపుస్తకాల జారీలో జాప్యాన్నినివారించడం, అవినీతి నిర్మూలించే లక్ష్యంగా చట్టాన్ని తీసుకువచ్చిన మాట వాస్తవమే కావచ్చు. కంప్యూటర్ సాంకేతిక పరిజ్ఞానం పట్ల గ్రామాల్లో ఉన్నరైతులకు అంత అవగాహన లేకపోవడంతో కొత్త దళారులు పుట్టుకొచ్చారు. రకరకాల సమస్యలు సృష్టిస్తున్నారు. పాలకులు శ్రద్ధ తీసుకొని క్షేత్ర స్థాయిలో జరుగుతున్న వాస్తవాలను సేకరించి పరిష్కారం వైపు అడుగులు వేస్తే రైతులకు ఎంతో మేలు జరుగుతుంది.

మనలోని ప్రతిభను గుర్తించి, దానిని వెలికితీసి రాణింపునకు తీసుకురావడానికి ప్రయత్నించేవారే మంచి మిత్రులు.



హెన్రీఫోర్డ్

ప్రతి ఒక్కడూ ఇది చెడు అని చెప్పగలడు. అయితే అందులో నుంచి బయటపడే మార్గం చెప్పగలిగినవాడే నిజమైన ఆప్తుడు.



స్వామి వివేకానంద

## ప్రజావాక్కు



### ప్రభుత్వ పాఠశాలల్లో ఇంటర్నెట్

ప్రభుత్వ పాఠశాలల్లో ఇంటర్నెట్ సదుపాయం కల్పనలో ఆంధ్రప్రదేశ్ దక్షిణాది రాష్ట్రాల్లో రెండోస్థానం పొందడం అభినందనీయం. కేరళ 94 శాతంతో మొదటిస్థానంలో ఉండగా, 45 శాతంతో రాష్ట్రం రెండోస్థానంలోఉంది. మిగతా దక్షిణాది రాష్ట్రాలు మరీ తక్కువ శాతాలతో కొనసాగుతున్నాయి. ప్రత్యేక శ్రద్ధతో శరవేగంగా అభివృద్ధిపరుస్తున్న కారణంగా ఆంధ్రప్రదేశ్ కొద్ది మాసాలలోనే అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఇంటర్నెట్ సదుపాయం అందుబాటులోకి తెచ్చి మొదటిస్థానంలో నిలిచే అవకాశం ఉంది. ఈ ఘనత సాధించిన రాష్ట్రాలు ఢిల్లీ, పాండిచ్చేరిలసరసననిలిచేలా రాష్ట్రప్రభుత్వం చేస్తున్నకృషి అభినందనీయం. విద్యలో నాణ్యతకు ప్రపంచస్థాయిలో విద్యార్థులు నైపుణ్యాలను అందుకునేందుకు ఇంటర్నెట్ సదుపాయం, ట్యాబ్‌లు అందుబాటులోకి రావడం అన్నది ప్రాథమిక అవసరం.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### ఊసరవెల్లులా?

విశాఖ ఒక్కటే రాజధాని అని బుగ్గన ఏ సందర్భంలో అన్నారో తెలియదని సలహాదారు సజ్జల గారి వివరణ? అంటే న్యాయస్థానం పరిధిలో ఉన్నఅంశాలు కూడా సందర్భాన్ని బట్టి, ప్రాంతాన్ని బట్టిమార్పులు చేర్పులతో ప్రకటనలు చేస్తారా? న్యాయస్థానాల్లో ఒకమాట, చట్టసభలలో వేరేమాట, బహిరంగవేదికలపైమరోమాట? ముఖ్యమంత్రి, మంత్రి సలహాదారులది తలోమాట? మరలా మమ్మల్నే నమ్మమంటారు? అసలు వీళ్లదిఒక రాజకీయ పార్టీయేనా? లేక మరేదైననా?

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### వ్యవసాయ బోర్లకు మీటర్ల బిగింపు

ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం పెట్టిన షరతులతో రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ బోర్లకు మీటర్లు బిగించే ప్రయత్నం పట్ల రైతుల నుండి తీవ్ర వ్యతిరేకత ఎదురవుతున్నా ఈ ప్రక్రియలో ముందుకు వెళ్తానే ఉంది. తాజాగా అమృత్ జల్ పేరుతో మున్సిపల్ సంస్కరణల్లో భాగంగా విజయవాడ పట్టణంలో పలు ప్రాంతాలలో ఇంటి కుళాయిలకు మీటర్లు బిగించడం ప్రారంభమైంది. ఈ పైలట్ ప్రాజెక్టు విజయవంతం అయితే, వచ్చే రెండేళ్లలో రాష్ట్రమంతటా ఈ మీటర్ల బిగింపు ప్రక్రియ పూర్తి చేస్తామనిపురపాలక శాఖామాత్యులు ఇటీవలే ప్రకటించారు. నీటి మీటర్ల బిగింపు ప్రక్రియ పట్ల తీవ్ర స్థాయిలో వ్యతిరేకత ఎదురవుతున్నా ప్రభుత్వం వెనుకడుగు వేయకపోవడం బాధాకరం.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### స్వార్థ రాజకీయాలు విడనాడాలి

భారతదేశంలో స్వాతంత్ర్యం రాకముందు ఎంతో మంది భారతీయులు నిస్వార్థంగా స్వాతంత్ర్య పోరాటం చేసి అమరులయ్యారు. వారు బ్రిటిష్ కొలువులో ఉద్యోగాలు చేసి ఉండి ఉంటే లక్షలు సంపాదించేవారేమో కానీ వారు అలాచేయలేదు. కాని నేడు మనదేశంలో రాజకీయ నాయకులు పదవులు అడ్డం పెట్టుకొని రాబందుల్లా ప్రజల సొమ్ము తింటున్నారు. బాబా సాహెబ్‌అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచిస్తే ఆయన పొందుపరిచిన రాజ్యాంగ సూత్రాలు తుంగలో తొక్కిస్వార్థ పూరితంగా కోట్లు సంపాదిస్తున్నారు. ఇదే ఇలాగేపోతే ప్రజాస్వామ్యం అంతరించిపోయే అవకాశం ఉంది. కావునా రాజకీయ నాయకులు, పార్టీలు తమ పద్ధతులు మార్చుకోవాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

### చేజేతులా జీవితం నాశనం

మానవ జీవితంలో వైవాహిక, దాంపత్యజీవితం ఎంతో మధురమైంది. అది పెద్దలు కుదిర్చిన పెళ్లా, ప్రేమ వివాహమా అనేది పక్కన పెడితే, అన్నింట్లో ఆలుమగలు సర్దుకుపోతేనే సంసారం సంతోషంగా సాగుతుంది. అయితే ఈ మధ్యకాలంలో చాలా జంటలు పెళ్లయిన ఏడాదిలోపే మనస్పర్ధలతో దూరంగా ఉండటం, విడిపోతున్నవి సమాజంలో చాలా కన్పిస్తున్నాయి. ఇందులోఇరువురి తప్పొప్పులు ఉంటున్నాయి. అయినా పంతాలకు పోయి వాటిని ఒప్పుకోకుండా తన మాట, చేత గెలవాలని పట్టుపడుతున్నారు. ఇందులోఎక్కువగా భర్తపైభార్యకు, భార్యపై భర్తకు అనుమానం. ఇతరులతో ఫోన్‌లో సన్నిహితంగా మాట్లాడుతున్నారని, పలుసంబంధాలున్నాయనే అనుమానంతో భార్యలు ఈ సమస్యను మరింత తీవ్రం చేస్తున్నారు. నిజనిజాలు తెలుసుకోకుండానే వారిజీవితాలను నాశనం చేసుకుంటున్నారు. అక్కడక్కడ పురుషుల తప్పులూ కన్పిస్తున్నాయి. ఇలాంటి సమస్యలను ఎవరికి వారు సామరస్యంగా పరిష్కరించుకోవాలి.

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

### కేసుల పరిష్కారం సాధ్యమేనా?

ప్రజాప్రతినిధుల అవినీతి బాగోతాలు, వారిపై కేంద్ర దర్యాప్తు, నిఘాసంస్థల అభియోగాల నమోదు నిత్యం మీడియాలో వస్తున్నాయి. అయినా, దశాబ్దాలు గడిచినా, కేసులు పరిష్కారం కావడం లేదు. పరిస్థితి ఎక్కడి వరకు వచ్చిందంటే ఇలా అవినీతికిపాల్పడినవారు, బాహాటంగాసవాళ్లు విసురుతున్నారు. నిజానికి ఇది మనప్రజాస్వామ్యవ్యవస్థకు ప్రమాదకర హెచ్చరిక. ఈదురదృష్టకర పరిణామానికి మేధావులుపరిష్కారం చూపాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఆకలి కేకలే దేశాభివృద్ధా!

*మింగ మెతుకు లేదు మీసాలకు సంపంగి నూనె' అన్న చందంగా ఉంది ప్రభుత్వ శైలి. దీనితో ఏదో ఒక రూపంలో ప్రజలపై భారం పడుతూనే ఉంది. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు నిధులు లేవు. ప్రతిపక్షాలు నిలదీసినా సరైన జవాబు లేదు. కుంటిసాకులు చెప్పడమే సరిపోతుంది. వాస్తును నమ్మి జ్యోతిష్యానికి మంగళహారతులు పట్టి, ఆధ్యాత్మికత పేరుతో ప్రజల సెంటిమెంటును ఆసరా తీసుకొని దేవాలయాలకు కోట్లు కుమ్మరించి సుంద రీకరణ చేయడం అవసరమా? ఎంకి పెళ్లి సుబ్బి చావుకువచ్చినట్లు ఉంది నేటి రాజకీయ చదరంగం. ప్రజల స్థితిగతులకు స్కానింగ్ చేసితగిన చికిత్స చేయాలి. అప్పుడే ప్రభుత్వం ప్రజలచే బేష్ అనిపించుకుంటుంది. మానవీయ విలువలు చిగురులు తొడిగి మనిషి మనిషిగా బతుకుతాడు. ఆ దిశగాపాలకులు పరుగులు పెడతారని ఆశిద్దాం.*



పూసాల సత్యనారాయణ

ప్రజాస్వామ్యంలో పాలకులు ప్రజలకు ప్రాథమికంగా అందించాల్సింది ఇల్లు, తిండి, గుడ్డ ఆ తర్వాతనే అన్ని హైటెక్ సదుపాయాలు. దేశ స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు గడిచినా అవేమీ మచ్చుకైనా కానరావు. సాంకేతికత, నవ నాగరికత పెరిగిన దేశంలో ఆకలికి అలమటించేవారి సంఖ్యగణనీయంగా పెరుగుతుంది అనిసోషల్ మీడియా కోడై కూస్తుంది. ఇది ఆందోళన కలిగించే విషయమే మరి! ప్రపంచ ఆకలి సూచిక 2022లో పరిశీలిస్తే 121 దేశాల్లో మనదేశం 107 ర్యాంక్‌లో ఉన్నది. నేపాల్ 81, శ్రీలంక 64, పాకిస్థాన్ 99, బంగ్లాదేశ్ 84. చిన్న దేశాలతో పోలిస్తే మనదేశంలో ఆకలికేకలు మిన్నంటుతున్నాయని స్పష్టంగా తెలుస్తూనే ఉంది. చిన్న పిల్లల్లో పోషకాహార లోపాలు, వయసు తగినట్లుగా ఎత్తు బరువు లేకపోవడం దారిద్ర్య దిగువరేఖలో ఉన్నవారికి ప్రభుత్వ సంక్షేమఫలాలు అందకపోవడం కూడా ఒక కారణమే. భేటీ బచావో నినాదం చిరునామా లేకుండాపోయింది. అజమాయిషీ అంతకన్నా లేదు. మతానికి ముడివేసుకున్న ఏ పార్టీ అయినా దేశాన్ని అన్ని కోణాల్లో అభివృద్ధి చేయలేకపోతుంది. మూఢనమ్మకాలకు పుట్టినిల్లు అయిన భారతదేశంలో దేవుని పేర బాబాలు, జ్యోతిష్యులు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నారు. ప్రజలను మోసం చేసి విలాసవంతమైన జీవనం సాగిస్తున్నారు. ఆధ్యాత్మిక ముసుగులో స్త్రీలపై లైంగిక వేధింపులే కాకుండా రేప్‌లు చేసి హత్యలు చేస్తున్నారు. పాలకులు వారి అడుగులకు మడుగులొత్తి నేరస్తులను పెంచి పోషించుతున్నారు. ఇది చదువుకున్న మూర్ఖత్వం కాక మరేమిటి? మానవత్వం మంట గలుపుతున్నారు. రాజకీయాల్లో పెరుగుతున్న నేర చరితులు కారణంగా ప్రజాస్వామ్య ఉనికి ప్రశ్నార్థకంగా మారింది. 'గొర్రెల మందలో తోడేలు పడ్డట్టు ఉంది' శాస్త్రీయ దృక్పథం లేకుండా సాగించే పరిపాలన. చైనాతో పోటీపడేనా ! అగ్రరాజ్యాలకు ధీటుగా సవాలు విసిరే సత్తా ఉందా! సంశయమే మరి! ప్రపంచ యుద్ధం వల్ల కలిగే నష్టం కంటే అవినీతి వల్ల జరుగుతున్న నష్టమే ఎక్కువగా ఉంటుందనిన్యాయస్థానాలు నొక్కి వక్కాణించినా ఫలితం లేకుండాపోయింది. ఇంకెప్పుడు మారేది ప్రభుత్వ వైఖరి. అవినీతికి పాల్పడే వారిపై కఠిన శిక్షలు ఎక్కడా? అవినీతి నిరోధక అధికారులు కేసులు నమోదు చేసి కోర్టులో దాఖలు చేసినప్పటికీని సాక్ష్యాలను ఎందుకు ప్రవేశపెట్టలేకపోతున్నారు? ప్రభుత్వం నుండి ఒత్తిడికి గురి అవుతున్నారా? ఎసిబి సిబ్బంది అభియోగం మోపిన అధికారితో ఎందుకు కుమ్మక్కు కావాలి? కోర్టులో కూడా ఎక్కువ కేసులు పరిష్కారంకాకుండా ఎందుకు ఉంటాయి? కోర్టులో సిబ్బంది కొరతను తీర్చే ప్రభుత్వం ఎందుకు జాప్యం చేయాలి? ఉన్నత న్యాయస్థానాలు తమ పని దినాలను పని గంటలు ఎందుకు



పెంచడం లేదు? సంక్రాంతి, దసరా సెలవులు కోర్టు వారికెందుకు? న్యాయవ్యవస్థలో మార్పులు అత్యంత అవసరం. బూజు పట్టిన చట్టాలు ప్రక్షాళన చేసేదెప్పుడు? కేంద్ర ప్రభుత్వం దీనిపై దృష్టి ఎందుకు పెట్టడం లేదు. 'ఉట్టి కెగరనమ్మ స్వర్గానికి ఎగిరినట్టు' ఉంది. నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వ తీరు. పంచభూతాలు కాలుష్యం కాకుండా చర్యలు తీసుకుంట్ను దాఖలాలు ఎక్కడ? అడవులు మాయం కాకుండా తీసుకున్న చర్యలేవి? పారిశ్రామీకరణ వల్ల పొంగి పొరలే కర్బన్ ఉద్గారాలపై కళ్లెంవేసేది ఇంకెప్పుడు? నదులు సముద్రాలు కలుషితం అయి జలచరాలు అదృశ్యమైపోతున్నాయి. కాలుష్యం సృష్టించే శిలాజ ఇంధనాన్ని కరిగించడం మానుకున్నారా? యూస్ అండ్ త్రో ప్లాస్టిక్ వస్తువుల వలన భూమి జీర్ణించుకోలేకపోతుంది. ప్లాస్టిక్ ఉత్పత్తి నిషేధిస్తే గాని కొలిక్కిరాదు. లేని యెడల మానవాళి మూల్యం చెల్లించుకోక తప్పదు. మరో దిక్కు భూమి అధికంగా వేడెక్కితే మంచు పర్వతాలు కరిగిపోవడమే కాకుండా సముద్ర జలాలు వేడెక్కి ఎల్‌నినో సంభవిస్తుందని దాని వలన అతివృష్టి, అనావృష్టి ఏర్పడవచ్చని వాతావరణ శాస్త్రజ్ఞులు హెచ్చరించిన పరిశోధనలు ఎక్కడ? వారికి నిధులు సమకూర్చుతున్నారా? ప్రభుత్వం నుండి స్పందన లేకపోవడం గమనించదగిన విషయం. దేశం ఎటువైపు ప్రయాణం చేస్తుంది? సాంకేతికతతో మేధస్సు ఉపయోగించకుండా సోమరిగా తయారై కొత్త ఆలోచనలకు సృజనాత్మకతకు మెరుగులు పెట్టడం లేదని తెలుస్తుంది. నూతన శాస్త్రీయ పద్ధతులు అవలంబించాలని ఆరాటం అంతకన్నా లేదు. యువత సోమరితనం మాని ఆరోగ్య జీవనశైలితో పరిశోధనలు చేసి కొత్త ఆవిష్కరణలకు పిలుపు నివ్వాలి. దానికి ప్రభుత్వం కీలకపాత్ర వహించాలి. ఆర్థికమాంద్యంతో సాఫ్ట్‌వేర్ కంపెనీలు ఉద్యోగులను బలవంతంగా బయటకు పంపివేస్తున్నారు. ప్రభుత్వాలు దుబారా ఖర్చులకు పెద్దపీట వేస్తున్నాయి. ఆర్థికపరమైన క్రమశిక్షణ లేకుంటే సగటు మనిషిపై అధిక భారంపడి బతికి బట్టకట్టలేడు. తెలంగాణ ప్రభుత్వ విషయానికి వస్తే ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు చెల్లించే పరిస్థితి లేదు. ఉద్యమాలు హోరెత్తుతున్నాయి. ప్రభుత్వ ఆస్తులు బ్యాంక్‌లలో తాకట్టుపెట్టి లక్షల కోట్ల అప్పులు తెచ్చి బహుబలి ప్రాజెక్టులు కట్టి దశాబ్దాలు గడిచినా కూడా అప్పులు తిరిగి చెల్లించే పరిస్థితి లేదు. మింగ మెతుకు లేదు మీసాలకు సంపంగి నూనె' అన్న చందంగా ఉంది ప్రభుత్వ శైలి. దీనితో ఏదో ఒక రూపంలో ప్రజలపై భారం పడుతూనే ఉంది. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు నిధులు లేవు. ప్రతిపక్షాలు నిలదీసినా సరైన జవాబు లేదు. కుంటిసాకులు చెప్పడమే సరిపోతుంది. వాస్తును నమ్మి జ్యోతిష్యానికి మంగళహారతులు పట్టి, ఆధ్యాత్మికత పేరుతో ప్రజల సెంటిమెం టును ఆసరా తీసుకొని దేవాలయాలకు కోట్లు కుమ్మరించి సుంద రీకరణ చేయడం అవసరమా? ఎంకి పెళ్లి సుబ్బి చావుకువచ్చినట్లు ఉంది నేటి రాజకీయ చదరంగం. ప్రజల స్థితిగతులకు స్కానింగ్ చేసితగిన చికిత్స చేయాలి. అప్పుడే ప్రభుత్వం ప్రజలచే బేష్ అనిపించుకుంటుంది. మానవీయ విలువలు చిగురులు తొడిగి మనిషి మనిషిగా బతుకుతాడు. ఆ దిశగాపాలకులు పరుగులు పెడతారని ఆశిద్దాం. ●

# ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలి!

ఆళవందార్ వేణు మాధవ్

ఇరవై మూడు సంవత్సరాల క్రితం అప్పటి వాజ్‌పేయి ప్రభుత్వం, ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరించడం ద్వారా ప్రభుత్వ యాజమాన్యంలోని మోడరన్ ఫుడ్స్ ఇండియా లిమిటెడ్ (ఎమ్ఎఫ్ఐఎల్)ని హిందుస్తాన్ లీవర్ అనే ప్రైవేట్ బహుళజాతి కంపెనీకి విక్రయించాలని నిర్ణయించింది. పార్లమెంటు ముందు నిరసన ప్రదర్శనలు, పార్లమెంటు సభ్యులకు, ఢిల్లీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం, కోర్టుకు వెళ్లడం వంటి వివిధరకాల పోరాటాలను ఉపయోగించి కార్మికులు సుదీర్ఘమైన, కష్టతరమైన ఏడు సంవత్సరాలు పాటు కొనసాగారు. దాదాపు రెండేళ్లపాటు ఫ్యాక్టరీ గేటు వద్ద ధర్నాకూడా చేశారు. అయినప్పటికీ వారి ప్రయత్నాలన్నీ ఫలించలేదు. చివరికి మోడరన్ ఫుడ్స్ బహుళజాతి సంస్థకు విక్రయించబడ్డాయి. ఈ పోరాటం విజయంతో ముగియనప్పటికీ, కార్మికుల ఉద్యమంలో ఇది ఒక పెద్ద మార్గనిర్దేశకం, మరొకలక్ష్య సంస్థ అయిన బాల్కో (భారత్ అల్యూమినియం కంపెనీ) కార్మికులతోపాటు వివిధ విద్యుత్ బోర్డు కార్మికుల కార్మిక సంఘాలకు స్ఫూర్తినిచ్చింది. ప్రైవేటీకరణ కార్యక్రమానికి వ్యతిరేకంగా రాష్ట్రాలు ఉద్యమంలో పాల్గొనాలి. ఈ వ్యతిరేకత నేపథ్యంలో వాజ్‌పేయి ప్రభుత్వం అక్టోబర్ 2002లో ప్రైవేటీకరణ పరిణామాలను పరిశోధించడానికి ప్రధాన మంత్రి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాల్సి వచ్చింది. సెప్టెంబరు 2004లో ప్రత్యేకకమిటీ తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించే సమయానికి ఎన్డీయే ప్రభుత్వంపోయి యూపిఏ అధికారంలోకి వచ్చింది. నివేదికను పార్లమెంటు ముందు ఉంచి చర్చించాలని యూనియన్ డిమాండ్ చేసింది. అయితే ప్రధాని మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని ప్రభుత్వం ఈ డిమాండ్‌ను పట్టించుకోలేదు. మోడరన్ ఫుడ్స్‌ను అమ్మకానికి పెట్టినప్పుడు, రొట్టెలు తయారు చేయడం ప్రభుత్వ వ్యాపారం కాదు అని ప్రభుత్వం పేర్కొంది. నేడు ప్రభుత్వం అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మకానికి పెట్టింది. వ్యాపారంలో ఉండటం ప్రభుత్వ వ్యాపారం కాదు అని ప్రకటించింది. మోడరన్ ఫుడ్స్ లాస్ మేకింగ్ అని పేర్కొంటూ పెట్టుబడిదారీ మీడియా అమ్మకాన్ని సమర్థించడానికి ప్రయత్నించింది. ఈ సమర్థన నేడు కూడా ఉపయోగించబడుతోంది. ఉదాహరణకు ఎయిర్ ఇండియా ఇటీవలి విక్రయంలో ఈ రెండు అంశాలలో మనం పాలక వర్గాన్ని, దాని ప్రభుత్వాలను సవాలు చేయాలి. ముందుగా ఏదైనా పెట్టుబడిదారులు నష్టానికి దేనినైనా కొనుగోలు చేస్తారా?



ఏ పెట్టుబడిదారుడి ఏకైక లక్ష్యం తన లాభాలను పెంచుకోవడమే. అమ్మకాలను సమర్థించడం కోసం సంస్థ ఉద్దేశ్యపూర్వకంగా నష్టపోయేలా మార్చబడింది. (ఉదాహరణకు ఎయిర్ ఇండియా) పెట్టుబడిదారీ నిజమైన ఆసక్తి ఏమిటంటే అన్ని ఆస్తులను తక్కువ ధరకు సంపాదించడం. కంపెనీ మొత్తం ఆస్తులు, దీని విలువ రూ.2000కోట్లు. బహుళజాతి హిందూస్థాన్ లీవర్‌కు కేవలం రూ. 124 కోట్లకు అమ్మకం జరిగింది. ప్రభుత్వం పన్నులు వసూలు చేసే అధికారం కలిగి ఉంది. ప్రజల శ్రేయస్సు, భద్రతను నిర్ధారించే బాధ్యత ప్రభుత్వానికి ఉంది. కాంగ్రెస్, బిజెపి, ఇతర పార్టీలతో సహా వివిధ పార్టీలు ఏర్పాటు చేసిన సర్కార్‌ల రికార్డు ఏమిటి? నేటి భారత దేశంలో మనకు రాజులకు బదులుగా ఈ ప్రభుత్వాలు ఉన్నాయి. ప్రజల నుండి పెరుగుతున్న పన్నులను వసూలు చేయడంలో ప్రభుత్వాలు చాలా వేగంగా, శక్తివంతంగా ఉండటం మనం చూస్తున్నాం. కానీ ప్రజల సుఖం, సురక్ష బాధ్యత విషయానికి వస్తే నిజజీవితంలో ప్రభుత్వాలు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నాయి. మరోవైపు వారు బడా కార్పొరేట్‌లకు అనుకూ లంగా పోటీపడుతున్నారు. వారికి లెక్కలేనన్ని పన్ను ప్రయోజనాలను ఇస్తారు. వారి రుణాలను మాఫీ చేస్తారు. ముందుకు సాగడానికి ఉద్దేశించిన చట్టాలు, విధానాలను ఆమో దించారు. 1947 దశాబ్దాల తర్వాత భారతదేశం ప్రపంచంలోని అత్యంత పేద దేశాలలో ఒకటిగా గుర్తించబడింది. భారతదేశం అంటే మీరు బిలియనీర్ పెట్టుబడిదారుల కంటే దాని ప్రజలను ఉద్దేశించినట్లయితే, ఈ రోజు దృశ్యం నిజంగా భిన్నంగా లేదు. మానవాభివృద్ధికి సంబంధించిన ప్రతి గణనలో భారతదేశం ప్రపంచంలోని దేశాలలో అట్టడుగున ఉంది. మనం పేదరికం, ఆకలి, పోషకాహార లోపం, శిశుమరణాలను తీసుకున్నా, జాబితా అంతులేనిది. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న మనం ప్రభుత్వ సేవలు లాభదాయకంగా ఉండాలని అంగీకరించే సమయం ఇది. ప్రజల కనీస అవసరాలైన ఆహారం, నీరు, పారిశుధ్యం, విద్య, ఆరోగ్యం, విద్యుత్, రవాణా మొదలైన వాటిని నెరవేర్చడం ప్రభుత్వ కర్తవ్యం. మోడరన్ ఫుడ్స్, ప్రైవేటీకరణకు సంబంధించిన ఇతర ఉదాహరణలతో అనుభవం మనకు బోధిస్తుంది. ఏదైనా సంస్థను ప్రైవేటీకరించడం కోసం నష్టాన్ని కలిగించడాన్ని అంగీకరించలేం. మొదటిగా అమ్మకాలను సమర్థించడం, అమ్మకం ధరను తగ్గించడం కోసం ఇటువంటి అనేక సంస్థలు ప్రభుత్వంచే నష్టదాయకంగా మారాయి. లాభదాయకంగా లేదా లాభదాయకంగాలేని ప్రభుత్వ సంస్థను స్వాధీనం చేసుకోవాలని ఏ పెట్టుబడిదారుడు కోరుకోడు. ప్రజల అవసరాలు అతి ముఖ్యమైనవి. ఆ అవసరాలను తీర్చడం ప్రభుత్వ బాధ్యత. లాభాల పరిగణనలు ఉండకూడదు. ●

# దేశంలో ఎటు చూసినా హత్యలే!



మునిగంటి శతృఘ్నచారి

ఏ దినపత్రిక చదివినా దేశంలో ఎక్కడో ఓ చోట ప్రతి రోజూ జరుగుతున్న హత్యల సమాచారాలు తప్పనిసరిగా ఉంటున్నాయి. రాజకీయ హత్యలు, భూమి కోసం, ఆస్తిపాస్తుల కోసం అయిన వారినే చంపుకుంటున్నారు. ప్రేమికుల హత్యలు, మద్యం మత్తులో క్షణికావేశంతో హత్యలు, సర్వసాధారణమైనాయి. ఇవేకాకుండా కొత్తగా అక్రమసంబంధాల హత్యలు, అనగా భర్తను ప్రియుడిచేత, భార్య చంపించడం, తనకు అడ్డు తగులుతుందని భార్యను భర్త చంపడం ఈ మధ్య బాగా ఎక్కువైపోయాయి. ఈ సృష్టిలో 84 లక్షల రకాల కోటాను కోట్ల జీవరాశులు ఉన్నాయి. ఇందులో ఏ జీవి కూడా తమ సజీవులను చంపుకోవు. క్రూరమృగాలైన సింహాలు, పులులు కూడా తమ వాటిని చంపుకోవు. ఈజీవరాసులలో మానవజాతి కూడా ఒకటి. మాట్లాడే గుణం, నవ్వే అదృష్టం, అపురూపమైన అందమైన రూపం, అమితమైన తెలివితేటలు ఈ మానవ జాతికే ఉన్నాయి. కానీ దురదృష్టం ఏమిటంటే మనిషి మరో మనిషిని చంపుకునే నీచమైన, నికృష్టమైన గుణం మనిషికే ఉంది. రోజురోజుకు మనిషి తెలివితేటలు ఎంత అభివృద్ధి చెందుతున్నాయో ఒకరినొకరు చంపుకునే రాక్షసగుణం కూడా అంతే అభివృద్ధి చెందుతుందనే చెప్పొచ్చు. ప్రతిరోజూ దినపత్రికలలో వచ్చే హత్యల విషయాలను పరిశీలిస్తే అయిదు రకాలుగా విభజించవచ్చు. రాజకీయ హత్యల గురించి చర్చిస్తే ఆశ్చర్యకర విషయం ఏమిటంటే ఈ రాజకీయ హత్యలు మనదేశంలో రుజువు కావు. నేరస్తులకు శిక్షలు పడవు. ఉదాహరణకు 70 ఏళ్ల దాటినా సుభాష్‌చంద్రబోస్‌ది తెలలేదు. 1966లో రష్యాలో తాష్కంట ఒప్పందం అనంతరం మరణించిన శాస్త్రిది కూడా మిస్టరీ హత్యనే అంటారు. మెడచుట్టూ నల్లబడిందని భార్యను కూడా దగ్గరకు అనుమతించలేదు. ఇలా రాజకీయ హత్యలు పకడ్బందీగా జరుగుతుంటాయి. రాజకీయ పలుకుబడిని ఉపయోగించి నేరస్తులు తప్పించుకుంటారు. మరొక రకం హత్యలు ఆస్తిపాస్తుల కోసం జరుగుతున్న హత్యలు. యాభై, అరవై ఏళ్ల క్రితం ఎకరం భూమి విలువ వేలలోపే ఉండేది. కానీ నగరాలకు సమీపంలో ఉండే భూముల విలువ, రహదారులు, పక్కన ఉండే భూముల విలువ ఎకరం కోట్లలోకి వచ్చింది. అందుకే గజం భూమికోసం ఒకరికొకరు హత్య చేసుకుంటున్నారు. ఇక ఆస్తులు పంచుకునే విషయంలో గొడవపడి సొంత అన్నదమ్ములు కూడా చంపుకుంటున్నారు. ఆస్తుల కోసమే సొంత తల్లిదండ్రులను చంపుకుంటున్నారు. అలాగే మద్యం మత్తులో విచక్షణాజ్ఞానాన్ని కోల్పోయి క్షణికావేశంలో హత్యలు చేసుకుంటున్నారు. తాగడానికి డబ్బులివ్వడం లేదనో, భార్యను భర్త చంపిన సంఘటనలు, తల్లిదండ్రులు డబ్బులు ఇవ్వడం లేదని కొడుకు చంపిన సంఘటనలు సర్వసాధారణమైపోయాయి. స్నేహితులతో కలిసి షాప్‌లపక్కనే ఓపెన్‌బార్‌లలో



తాగుతారు. తాగిన మద్యం మత్తులో వారు ఏం చేస్తున్నారో వారికే తెలియకుండాపోతుంది. మద్యంమత్తులో మహిళలను వేధించడం, హత్యలు చేయడం వంటివి చేస్తుంటారు. ఇక ప్రేమ హత్యల గురించి ప్రస్తావిస్తే ముఖ్యంగా అమెరికా, ఆస్ట్రేలియా దేశాలలో యుక్త వయసు రాగానే తల్లిదండ్రులకు చెప్పకుండానే తమకు ఇష్టమైనవారితో సహజీవనం చేస్తారు. ఒకవేళ మనస్పర్ధలు వస్తే విడిపోతారు. మనదేశంలో ప్రియుడు ప్రేమిస్తున్నాని, పెళ్లి చేసుకుంటానని నమ్మించి వశపరుచుకుంటాడు. కొన్ని రోజుల తర్వాత కట్నకానుకల కోసం తల్లిదండ్రులు వేరే సంబంధం చూస్తారు. పెళ్లికి సిద్ధపడుతాడు ప్రియుడు. ఇది తెలిసి ప్రియురాలు నిలదీస్తే తప్పించుకోవడానికి హత్య చేసి, కాల్చడమో, పూడ్చడమో చేస్తున్నారు. 'దిశ' సంఘటన తర్వాత వారం రోజులకే హన్మకొండలో ఇలాంటి సంఘటన ఒకటి జరిగింది. ఒక అబ్బాయి దళిత అమ్మాయి ప్రేమించుకున్నారు. కానీ అబ్బాయి వేరే పెళ్లి ప్రయత్నంలో ఉండగా అమ్మాయి నిలదీసింది. మాయమాటలు చెప్పి అమ్మాయిని రేప్ చేసి గొంతుకోసి, చంపి హన్మకొండ పోలీసు స్టేషన్‌లో లొంగిపోయాడు. మూడు సంవత్సరాల క్రితం ఓ దళిత అబ్బాయి ఓ అమ్మాయి ప్రేమించుకొని పెళ్లి చేసుకున్నారు. వారికి ఓ కొడుకు కూడా జన్మించాడు. అమ్మాయి తండ్రి కిరాయి గుండాల చేత అల్లుడిని చంపించాడు. అప్పట్లో ఈ సంఘటన రాష్ట్రంలో సంచలనం రేపింది. శిక్ష తప్పదనుకొని తండ్రి ఆత్మహత్య చేసుకున్నాడు. ఇలాంటి ప్రేమికుల హత్యలు ప్రతిరోజూ దేశంలో ఎక్కడో ఓ చోట జరుగుతూనే ఉన్నాయి. అక్రమ సంబంధాల హత్యలు ఇప్పుడివి జోరుమీదున్నాయి. ప్రతిరోజు దిన పత్రికలలో వస్తున్నాయి. ఇతర స్త్రీతో కొనసాగిస్తున్న అక్రమ సంబంధానికి భార్య అడ్డువస్తుందో అని, లేక విషయం తెలిసి నిలదీస్తే భర్త భార్యను హత్య చేస్తున్నాడు. ఇంకోరకం వారు భర్త ఉన్నా భార్య మరొకరితో అక్రమ సంబంధం కొనసాగిస్తుంది. భర్త అడ్డు ఉన్నాడని ఆ ప్రియుడి సహాయం తీసుకొని భర్తను హత్య చేయిస్తుంది. ఇటువంటివి నిత్యకృత్యమైపోయయి. మన హిందూ వివాహ వ్యవస్థ ఎంతో ఉన్నతమైంది. పవిత్రమైంది. ప్రపంచ దేశాల వాళ్లు కూడా ఎంతో గౌరవిస్తారు. పూర్వకాలంలో భార్య ముప్పైఏళ్ల వయసులో భర్త ప్రమాదవశాత్తు మరణిస్తే పిల్లల కోసం తన జీవితాన్ని అంకితం చేసేది. భర్త కూడా నలభై ఏళ్ల వయసులో భార్యపోతే పిల్లల కోసం మరో పెళ్లి చేసుకునేవాడు కాదు. మరిప్పుడు అక్రమ సంబంధాలకు ఎగబడుతున్నారు. మరి ఈ హత్యలు అంతం కావాలంటే, కనీసం తగ్గాలంటే రెండు మార్పులు జరగాలి. విచారణ త్వరగా అయి నేరస్తులకు శిక్షలుపడడం, మొబైల్ ద్వారా గంటల వ్యవధిలోనే నేరస్తులు దొరుకుతున్నారు. మరి విచారణ సంవత్సరాల కాలం ఎందుకు అవుతుంది. మూడు నెలల క్రితం అత్త కొడలితల నరికి తలతో పోలీసు స్టేషన్‌లో లొంగిపోయింది. ఇంకా ఈ సంఘటనకు సాక్ష్యాలు రుజువులు ఎందుకు? గంటల వ్యవధిలోనే శిక్షలు విధించవచ్చు కదా! అలాగే శిక్షలు కఠినతరం చేయాలి. ముస్లిం దేశాల్లో అక్రమ సంబంధాలకు పాల్పడి దొరికితే తలనరికేస్తారు. అంతటి క్రూరమైన శిక్షకాకపోయినా శిక్షలు కఠినంచేయాలి. 70 ఏళ్ల క్రితం మన న్యాయవ్యవస్థ రూపొందించుకున్నాం. అప్పట్లో పోలీసు స్టేషన్లు, జైళ్లు అంటే భయపడేవారు. మరి ఇప్పుడు జైలు శిక్ష అనుభవించి విడుదలై కాలర్లు ఎగరేసుకుంటూ తిరుగుతున్నారు. అదేదో గొప్ప అనుభవంగా భావిస్తున్నారు. అందుకే ఈ హత్యల విచారణ రెండు, మూడు వారాలలోనే పూర్తికావాలి. నేరస్తులకు శిక్షలు మరింత కఠినం చేయాలి. అప్పుడే ఈ హత్యలు కొంతలో కొంతైనా తగ్గుతాయి. ●

# ఉక్రెయిన్‌పై క్షిపణులతో విరుచుకుపడ్డ రష్యా

## 32లో 16 క్షిపణుల్ని కూల్చివేశామన్న ఉక్రెయిన్

## కీవ్‌పై రష్యా నిఘా బెలూన్లు?

**కీవ్, ఫిబ్రవరి 16:** ఉక్రెయిన్‌పై రష్యా దాడుల్ని మరోసారి ఉధృతం చేసింది. గురువారం భారీ సంఖ్యలో ఉక్రెయిన్‌లోని కీలక



లక్ష్యాలపైకి క్షిపణుల్ని వదిలింది. దాదాపు 32 క్షిపణుల్ని వదిలినట్లు ఉక్రెయిన్ అధికారులు తెలిపారు. వాటిలో 16 క్షిపణుల్ని కూల్చివేశామని తెలిపారు. కొన్ని క్షిపణులు లక్ష్యాల్ని చేరుకొని తమ దేశ మౌలిక వసతుల్ని ధ్వంసం చేశాయని ఎర్కొన్నారు. నల్ల సముద్రంలోని యుద్ధనౌక నుంచి రష్యా క్షిపణి దాడులకు పాల్పడుతున్నదని ఉక్రెయిన్ తెలిపింది. తమ దేశ తూర్పు ప్రాంతంలోకి శత్రు సేనలు చొచ్చుకువస్తున్నాయని ఉక్రెయిన్ తెలిపింది. అయితే, తమ సైన్యం వీరోచితంగా పోరాడుతోందని, శత్రు సైన్యానికి భారీ నష్టం కలిగిస్తోందని ఉక్రెయిన్ రక్షణశాఖ ఉపమంత్రి హన్నామల్యార్ తెలిపారు. లుహాన్స్క్ ప్రాంతంలో ఉక్రెయిన్ సేనల్ని తరిమికొట్టామని రష్యా రక్షణశాఖ కూడా పేర్కొంది. ఉక్రెయిన్ సేనలు 3 కిలోమీటర్లమేర వెనక్కి పారిపోయాయని తెలిపింది. బుధవారం రష్యా జరిపిన దాడుల్లో డొనెట్స్క్ ప్రాంతంలోని పోక్రోవ్స్క్ పట్టణంలో నాలుగు బహుళ అంతస్తుల భవనాలు, ఓ పాఠశాల ధ్వంసమైందని ఉక్రెయిన్ అధికారి ఒకరు తెలిపారు. ఈ ఘటనల్లో ముగ్గురు మృతి చెందగా, 11మంది గాయపడ్డారు. ఉక్రెయిన్‌పై యుద్ధం ప్రారంభించి ఫిబ్రవరి 24కు యేడాది కానున్న సందర్భంగా రష్యా దాడుల్ని ఉధృతం చేస్తున్నట్లుగా భావిస్తున్నారు. మరోవైపు ఉక్రెయిన్ సైన్యానికి ఆయుధాలు అందిస్తామని పాశ్యాత్య దేశాలు ప్రకటిస్తున్న నేపథ్యంలో ఈ దాడులు జరగడం గమనార్హం. తమ దేశంపైకి రష్యా నిఘా బెలూన్లను పంపిస్తోందని ఉక్రెయిన్ చెబుతోంది. కీవ్‌పైకి బెలూన్లను పంపగా, వాటిని కూల్చేశామని అంటోంది.




# ఢిల్లీలో లడక్ ప్రజల నిరసన వాణి

## లడక్‌కు రాష్ట్ర హోదా ఇవ్వాల్సిందే

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** వివాదాస్పద అధికరణం రద్దుచేసి జమ్ముకాశ్మీర్‌ను అసెంబ్లీతోకూడిన కేంద్ర పాలితప్రాంతంగాప్రకటించిన కేంద్రప్రభుత్వం లడక్‌ను కేంద్రపాలిత ప్రాంతంగామాత్రమే ప్రకటిం చింది. చవెంటనే తమకు రాష్ట్ర హోదా కల్పించాలని లడక్‌వాసులు నిరసన ప్రదర్శనలు నిర్వహించడం ప్రారంభించారు. న్యూఢిల్లీలోని జంతర్‌మంతర్‌లో పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలు జరనిగాయి. లేహ్ ప్రాంతా నికి చెందిన కార్గిల్ డెమొక్రటిక్ అలయన్స్ ఆధ్వర్యంలో ఈనిరసన కొనసాగింది. లడక్‌తోపాటు సామాన్య లడక్‌ప్రజలు కూడా వందలాదిగా ఈప్రదర్శనలో పాల్గొన్నారు. తమ నిరసన వాణి ప్రభుత్వానికి చేరు తుందన్న విశ్వాసం ప్రకటించారు. లడక్‌లో ప్రజా స్వామ్యం పునరుద్ధరణకావాలని, రాష్ట్రహోదా ఇవ్వడం ద్వారానే అది సాధ్యం అవుతుందని, అంతేకాకుండా లడక్‌ను రాజ్యాంగంలోని ఆరో షెడ్యూలులో చేర్చాలని మాజీ బిజెపి ఎంపి తుప్‌స్టాన్ ఛెవాంగ్ డిమాండ్ చేసారు. లడక్‌ప్రజలకు ఇచ్చిన హామీలను బిజెపి ప్రభుత్వం విస్మరించిందని ఆయన 2018లోనే పార్టీకి రాజీనామాచేసారు. స్థానికులను సంప్రదించకుండా అభివృద్ధి అంటూ పనులుచేపట్టడంప్రమాదకరమని ఆయన అన్నారు. అతిపెద్ద సోలార్‌విద్యుత్‌ప్రాజెక్టుకు ప్రతిపాదించారని, అయితే ఈ ప్రాజెక్టు చేపట్టేస్థలం సంచారజాతులకు కేటాయించిన స్థలమని పేర్కొన్నారు. అంతేకాకుండా ఈప్రాజెక్టువల్ల అక్కడ పర్యావరణం కూడా దెబ్బతింటుందని చెపుతున్నారు. స్థానికులను సంప్రదించకుండా ఏకపక్షంగా ప్రాజెక్టులుచేపట్టడం ఇక్కడిప్రజల స్వేచ్ఛకు ఆటంకమేనని అది ఎంతోప్రమాదకరమన్నారు. పర్యావరణ కార్యకర్త, విద్యావేత్త సోనమ్ వాంగ్‌చుక్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం తనహామీలను విస్మరించిందని ఆరోపించారు. 2020లో కొండప్రాంత మండలళ్ల ఎన్నికలకునిర్వహించారని, బిజెపి ఆరోషెడ్యూలులో చేరుస్తామనిన రాష్ట్ర హోదా ఇస్తామని హామీ ఇచ్చిందని అయితే కేవలం అసెంబ్లీలేని కేంద్రపాలిత హోదా మాత్రం ఇచ్చిందని అన్నారు. హిల్‌కౌన్సిల్‌లో వారు గెలిచేందుకు కృషిచేసామని, అయితే రాష్ట్రహోదాకు బదులు కేంద్ర పాలితప్రాంతం ఇచ్చారని, ఇపుడు మౌనం వహిస్తున్నారని వాంగ్‌చుక్ ఆరోపించారు. అంతేకాకుండా నిరసన ప్రదర్శనకు లడక్‌ఎంపి జామ్యాంగ్ త్సేరింగ్ నాంగ్యాల్ రాకపోవడం కూడా పలువురు ఆగ్రహం వ్యక్తంచేసారు. లడక్ స్వయంప్రతిపత్తి కొండప్రాంత మండలి విపక్ష నేత త్సేరింగ్ నాంగైయిల్‌మాట్లాడుతూ లడక్‌ఎంపి ప్రజల డిమాండ్లను పార్లమెంటులో చెప్పాలని, దిగ్విజయ్‌సింగ్‌జీ ఆరోషెడ్యూలు హోదాను ప్రస్తావించారని, వాస్తవానికి మా ఎంపి లేవనెత్తాలని పేర్కొన్నారు. లడక్ సమస్యపైనే రాహుల్‌గాంధీ వాయిదా తీర్మానం తీసుకువచ్చే ప్రయత్నంచేసారని, అయితే ప్రధానబాధ్యత మా ఎంపిదేనన్నారు. కార్గిల్ మాజీ ఎమ్మెల్యేఅస్గర్ ఆలీ కర్బాలాయ్ మాట్లాడుతూ రాష్ట్రహోదా అనేది ముఖ్యమని ఇది అత్యంత సున్నితమైన ప్రాంతమని, పాకిస్థాన్,చైనాలతో సరిహద్దు కూడా ఉందనిఆయన గుర్తుచేసారు. సరిహద్దులను భారతీయ రక్తం నిండి ఉన్న తాము నిరంతరం పరిరక్షిస్తున్నట్లు తెలిపారు. అందువల్లనే మాకు రక్షణ, భద్రత కూడా కల్పించాలని డిమాండ్‌చేసారు. సిక్కింకు రాష్ట్రహోదా ఇవ్వగాలేనిది లడక్‌కు ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. 370, 35ఎ అధికరణాలను రద్దుచేసిన సమయంలో జమ్ముకాశ్మీర్‌ను రెండు కేంద్రపాలితప్రాంతాలుగా విభజించారు. లడక్‌ను అసెంబ్లీలేని కేంద్రపాలిత ప్రాంతంగా మార్చారు. గడచిన రెండేళ్లుగా లేహ్, కార్గిల్‌వాసులు లడక్‌ప్రజల డిమాండ్లను పరిష్కరించాలనికోరుతూ నిరసన తెలుపుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇందుకు సంబంధించిన నియమించిన ఉన్నతస్థాయి కమిటీని కూడా లడక్‌ప్రాంత ప్రజలు, లేహ్, కార్గిల్ మండళ్ల తిరస్కరించాయి. అంతేకాకుండా కమిటీ సమావేశాలకు కదూఆ హాజరుకాలేదు.



## రాజులకు అరిష్టం..

## రాణులకు కోహినూర్ అదృష్టం!

**లండన్, ఫిబ్రవరి 16:** వలస పాలనకు గుర్తుగా బ్రిటన్ రాచకుటుంబం చేతిలో ఇప్పటికీ కోహినూర్ వజ్రం ఉంది. గతేడాది రాణి ఎలిజబెత్ 2 కన్నుమూశారు. మరణించేవరకు ఆమె కిరీటలంలోనే కోహినూర్ వజ్రం ఉండేది. ప్రత్యేక సందర్భాల్లో ఆమె దాన్ని ధరిస్తూ వచ్చారు. రాణి మరణం తరువాత ఆమె కుమారుడు కింగ్ ఛార్లెస్ 3 పట్టాభిషిక్తుడు కానున్నాడు. విక్టోరియా మహారాణి కోహినూర్ గురించి రాసిన వీలునామా ప్రకారం ఛార్లెస్ భార్య, బ్రిటన్ రాణి కెమిల్లాదానిని ధరించాల్సి ఉంటుంది. కానీ కెమిల్లా తన కిరీటంలో కోహినూర్‌ను పోలిన మరో వజ్రం ధరిస్తారని ఇటీవల బకింగ్‌హాం ప్యాలెస్ వర్గాలు తెలిపాయి. చరిత్రలో కోహినూర్ ధరించిన రాజులందరూ చరిత్రలో కలిసిపోయారు. అందుకే ఛార్లెస్ 3, కెమిల్లా కోహినూర్‌ను దూరం పెదుతున్నారా? అనే సందేహాలు మొదలయ్యాయి. భారత్‌కు చెందిన కోహినూర్ వజ్రం కాకతీయుల ఆధీనంలో ఉండేది. ఢిల్లీ సుల్తాను పంపిన మాలిక్ కాపుర్‌తో సంధిచేసుకుని అపారమైన సంపద, కోహినూర్ వజ్రం సమర్పించుకున్నాడని అంటారు. అలా కోహినూర్ వజ్రం లాహార్‌లోని బ్రిటిష్ ఈస్టిండియా కంపెనీకి చేరింది. అటునుండి బ్రిటన్‌లో ఉన్న క్వీన్ విక్టోరియా వద్దకు డైమండ్ చేరింది. కోహినూర్ చరిత్రలో దానిని ధరించిన రాజులందరూ కాలగర్భంలో కలిసిపోయారు. దాంతో విక్టోరియా జాగ్రత్త పడింది. అరుదైన సందర్భాల్లో మాత్రమే దానిని ధరిస్తూవచ్చింది. మహారాణులు మాత్రమే ఈ వజ్రాన్ని ధరించాలంటూ ఆమె వీలునామా కూడా రాసింది. ఈ వజ్రాన్ని స్వాధీనం చేసుకున్న ఢిల్లీ రాజు అల్లావుద్దీన్ cల్జి దాన్ని సమర్‌ఖండ్‌కు పంపించాడు. ఆ తరువాత మొఘల్‌రాజు బాబర్ చేతికి వచ్చింది. ఆయన బాబర్ నామాలో ఈ వజ్రం గురించి ప్రత్యేకంగా రాశాడు. దానిని సుల్తాన్ ఇబ్రహీం లోకి తనకు బహుమతిగా ఇచ్చినట్లు పేర్కొన్నాడు. ప్రపంచంలో ఒక రోజు ఉత్పత్తి అయ్యే సంపదలో సగం ధరకు సమానమైనది కోహినూర్ అని బాబర్‌నామాలో వ్యాఖ్యానించాడు. బాబర్ నుంచి ఔరంగజేబు వరకు ఈ వజ్రం మొఘల్ వారసుల చేతులు మారుతూ వచ్చింది. ఔరంగజేబు మనవడైన సుల్తాన్ మహ్మద్ కాలంలో ఇది పరాయివారి సొంతమైంది. ప్రస్తుతం కోహినూర్ వజ్రం టవర్ ఆఫ్ లండన్ వద్దనున్న జువెల్ హౌస్‌లో ఉంది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 126, మృతి ఒక్కరు

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,84,5020

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి16:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 126 కేసులు నమోదయ్యాయి. మృతి ఇద్దరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,84,502 కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,51,910మంది కోలుకోగా 1835 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,757కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,327కి చేరగా,79,88,819 మంది వరకు కోలుకున్నారు. 1,48,421మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,30,186కి చేరింది. అందులో 67,57,359మంది కోలుకున్నారు. 71,580 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,73,275 చేరింది. అందులో 40,32,834మంది కోలుకున్నారు. 40, 310 మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,744కి చేరింది.అందులో 35,56,650 మంది కోలుకున్నారు. 38,049 మంది మం౯ణించారు.



## మహిళా అధికారి పట్ల దురుసుగా ప్రవర్తించారని ఒడిశా బిజెపి ఎమ్మెల్యేపై కేసు నమోదు

**భువనేశ్వర్, ఫిబ్రవరి 16:** ఒడిశా బిజెపి ఎమ్మెల్యే జయనారాయణ్‌మిశ్రా సంబల్‌పూర్‌లో ఓ మహిళా పోలీస్ అధికారి పట్ల దురుసుగా ప్రవర్తించారు. బిజెపి నిర్వహించిన నిరసన ప్రదర్శనలో ఆయన ఆమెను నెట్టేశారు. ఆ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో ఆయనపై విమర్శలు వస్తున్నాయి. విధి నిర్వహణలో ఉన్న అధికారిపై దాడికి పాల్పడ్డారంటూ మిశ్రాపై కేసు నమోదైంది. సంబల్‌పూర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద బిజెపి బుధవారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఆ పార్టీ కార్యకర్తలు కార్యాలయంలోకి చొచ్చుకువెళ్లేందుకు ప్రయత్నించారు. ఆ సమయంలో ధనుపాలీ పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జి ఇన్‌స్పెక్టర్ అనిత ప్రధాన్‌తో మిశ్రాకు వాగ్వాదం జరిగింది. ఆ సందర్భంగా తనను లంచగొండి, బందిపోటు అని ఆరోపించగా..ఎందుకు అలా అంటున్నారని ప్రశ్నించానని అనిత తెలిపారు. ప్రశ్నించినందుకే తన చెంప పగులగొడ్తానని దూషిస్తూ ఎమ్మెల్యే మిశ్రా తనను నెట్టేశారని ఆమె ఆరోపిస్తున్నారు. కాగా, తననే ఆమె నెట్టేశారని మిశ్రా అంటున్నారు. మహిళా కార్యకర్తలను చిత్రహింసలు పెడుతున్నారని తెలిసి తాను అక్కడికి వెళ్లానని, అప్పుడు అనిత తనను ఉద్దేశిస్తూ 'నువ్వు పోలీసులపై బాగా వాగుతున్నావ్ఫ' అంటూ నెట్టేశారని మిశ్రా ఆరోపిస్తున్నారు. తాను ఆమెను నెట్టలేదని ఆయన అన్నారు. ఈ అంశంలో ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకున్నారు. ఘటనా స్థలంలో ఏంజరిగిందనేదానిపై నివేదిక కోరామని, సమాచారం అందాక చర్యలు తీసుకుంటామని సంబల్‌పూర్ ఎస్‌పి తెలిపారు.

# ప్రజల శ్రేయస్సుకోసమే ఎన్నికలసంఘం సిఫారసులను వెల్లడించలేదు

## జార్ఖండ్ గవర్నర్ రమేష్ బైస్

**రాంచి, ఫిబ్రవరి 16:** జార్ఖండ్‌ప్రభుత్వాన్ని నిస్తేజపరచడం ఇష్టం లేకనే తాను ముఖ్యమంత్రి హేమంత్‌సోరెన్‌పై వచ్చిన లాభాపేక్షతో వ్యవహరించారన్న కేసుపై ఎన్నికల సంఘం అభిప్రాయం తీసుకోలేదని బదలీపై వెళుతున్న గవర్నర్ రమేష్‌బైస్ తెలిపారు. రాజ్‌భవన్‌లో ఆయన కొందరు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ అలాంటి వివాదమే గవర్నర్‌వద్దకు వస్తే తాను కొంత సమయం తీసుకుని కూలంకషంగా చర్చించి సంప్రదింపులు జరిపిన తర్వాతనే ఆదేశాలు జారీచేస్తానని, అయితే తనకు ఇలాంటి వ్యవహారాల్లో నిర్దిష్టమైన కాలపరిమితి అంటూ ఏమీ ఉండదని అన్నారు. ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ మంచి నాయకుడని ప్రశంసిస్తూనే అధికారులు, మంత్రుల్లో పనివిధానం అత్యంత అధ్వాన్నంగా ఉందని, వారికి కొంత దూరదృష్టి లోపించిందని అన్నారు. ముఖ్యమంత్రి సోరెన్‌తోపాటు, ఆయనపార్టీ నాయకులు ఇతర విపక్షాల నాయకులు కూడా ఉత్తర్వులు జారీచేయాలని డిమాండ్‌చేసినా ఎన్నికల సంఘం అభిప్రాయానికి వెళ్లాలనే భావించారు. గతంలో కూడా జార్ఖండ్‌ప్రభుత్వాలు పదేపదే నిర్వీర్యం అయ్యాయని, అందువల్లనే మరోసారి జార్ఖండ్‌లో అనిశ్చితి రాకూడదని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. అందువల్లనే తాను ఎన్నికలసంఘం అభిప్రాయాన్ని బహిరంగపరచలేదన్నారు. సోరెన్ తనవద్దకు వచ్చి ఎన్నికల సంఘం నిర్ణయాన్ని బహిరంగపరచాలనికూడా కోరారని, అయితే తాను అందుకు బదులుగా ముందు ప్రభుత్వ విధులపై దృష్టిపెట్టాలని చెప్పానన్నారు. సమయం వచ్చినపుడు తాను నిర్ణయం తీసుకుంటానని చెప్పానని రమేష్‌బైస్ చెప్పారు. ఎన్నికల సంఘం అభిప్రాయం వచ్చినప్పటికీ ప్రజాప్రయోజనాలదృష్ట్యా గవర్నర్ కొన్ని నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. అయితే ప్రస్తుతం బంతి తన తర్వాత వచ్చే గవర్నర్ చేతిలో ఉంటుందని ఆయన చెప్పారు. జార్ఖండ్‌ప్రభుత్వాన్ని నిస్తేజపరచాలన్న నిర్ణయమే ఉంటే ఎన్నికల సంఘం సిఫారసులమేరకు ఆనాడే ఆదేశాలు జారీచేసేవాడినన్నారు. విమర్శలుచేసినా తాను రాజ్యాంగంలో పొందుపరిచిన నిబంధనలమేరకు మాత్రమే చర్యలుచేపడతానని అన్నారు. జార్ఖండ్‌లో ముఖ్యమంత్రి హేమంత్‌సోరెన్‌పై వచ్చిన లాభాపేక్ష చర్యలు ఉత్తర్వులు జారీచేయడం వంటి వాటిపై తలెత్తిన రాజకీయ సంక్షోభంపై ఆయన మాట్లాడుతూ ఒకరు తన నీడను చూసి తానే భయపడితే నేనుచేసేదే



ముందని చమత్కరించారు. 1932 తర్వాత ఏర్పడిన జిల్లాలపట్ల తనకు ఆందోళనగా ఉందని ఈ జిల్లాలకు భవిష్యత్తు ఎలా ఉంటుందన్నదే తన కలవరమన్నారు.

# బేషరతుగా పెండింగ్‌జీతాలు చెల్లించాలి

## కాశ్మీర్‌లోయలోని పిఎం ప్యాకేజి పండిట్ల నిరసన

**శ్రీనగర్, ఫిబ్రవరి 16:** జమ్ముకాశ్మీర్‌లోపునరావాసం పొందిన కాశ్మీరీపండిట్ కుటుంబాలు ఉద్యోగులు తమకు పెండింగ్‌లో ఉంచిన జీతాలను వెంటనే విడుదలచేయాలని, మహాశివరాత్రి పండుగ సందర్భంగా జీతాలు వెంటనే విడుదలచేసి తమ ఆర్థిక ఇబ్బందులు తొలగించాలంటూ పిఎం ప్యాకేజి పండిట్ ఉద్యోగులు నిరసన ప్రదర్శనలకు దిగారు. గడచిన కొన్ని నెలలుగా తమ జీతాలు పెండింగ్‌లో ఉంచారని, వెంటనే విడుదలచేయాలని అఃల కాశ్మీర్ వలస,నిరాశ్రయ ఉద్యోగుల సంఘం అద్యక్షురాలు రూబాన్ సప్రూ డిమాండ్‌చేసారు. ఈనెల 18వ తేదీ మహాశివరాత్రి పర్వదినం ఉన్నందున జీతాలు రాక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. పాలనా యంత్రాంగం ఇటీవలే




పిఎం ప్యాకేజి పండిట్ ఉద్యోగుల జీతాలు వెంటనే విడుదలచేయాలని, వారి లోయలో విధులకు హాజరవుతున్నవారి జీతాలు చెల్లించాలనిఆదేశించింది. అయితే సప్రూ మాట్లాడుతూ ప్రభుత్వం ఎలాంటి షరతులను జతచేయకుండా ముందు పెండింగ్ జీతాలు విడుదలచేయాలన్నారు. సుమారు ఐదువేల మందివరకూ పిఎం ప్యాకేజి పండిట్ ఉద్యోగులు గత ఏడాది మే 12వ తేదీనుంచి సమ్మెలోకి వెళ్లారు. రాహుల్‌భట్ అనే పండిట్ ఉద్యోగిని మిలిటెంట్లు కార్యాలయంలోనే కాల్చిచంపినప్పటినుంచి వారు విధులకు రావడంలేదు. ఎక్కువమంది పండిట్లు లోయను వదిలి వచ్చేసారు. అంతేకాకుండా జమ్ములో రోజూ నిరసనప్రదర్శనలు కూడానిర్వహిస్తున్నారు. అయితే వారిలో ఎక్కువమంది లోయలో విధులకు హాజరవుతున్నట్లు తేలింది. జమ్ములోని ప్రెస్‌క్లబ్, అక్కడే ఉన్న బిజెపి కార్యాలయం వద్ద కూడా పండిట్లు నిరసనప్రదర్శన నిర్వహించారు. ప్రభుత్వం తమ పెండింగ్‌జీతాలు విడుదలచేయాలని, తమను విధులకు హాజరు కావాలని ఒత్తిడిచేయకూడదని వారు డిమాండ్‌చేసారు. తమకు విధినిర్వహణలో భద్రత, రక్షణ, పునరావాసం కావాలని కోరారు. భద్రతా కారణాలవల్ల తాము లోయలో విధులకు రాలేమని, రాలేకపోతున్నామని సప్రూ తెలిపారు. తాత్కాలికంగా తమనను ముందు జమ్ములో నియమించాలని కోరారు. అంతేకాకుండా తమను జమ్ములోని పునరావాసం కార్యాలయం పరిధిలో ఉంచాలని వారుకోరారు. లోయలో తమపై మిలిటెంట్లు కాల్పులకు దిగుతున్నందున తమను పూర్తిగా జమ్ములోనే నియమించాలని వారు కోరుతున్నారు.


# పాక్‌లో ఒకేసారి రూ.22 పెరిగిన పెట్రోల్ ధర

## డీజిల్, గ్యాస్, విద్యుత్ రేట్లనూ పెంచిన ప్రభుత్వం

**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 16:** పాకిస్థాన్‌లో ఒకేసారి లీటర్ పెట్రోల్ ధర రూ.22.20మేర పెంచడంతో ఆ దేశ పౌరులు లబోదిబోమంటున్నారు. అదేవిధంగా డీజిల్ ధరను లీటర్‌కు రూ.17.20మేర పెంచారు. బుధవారం అర్ధరాత్రి ఈ ప్రకటన వచ్చింది. పాకిస్థాన్ ఫైనాన్స్ డివిజన్ దీనిపై వివరణ ఇస్తూ..అమెరికన్ డాలర్‌తో పోలిస్తే పాక్ రూపాయి విలువ భారీగా తగ్గిపోయినందున ఈ పెంపు అనివార్యమైందని పేర్కొంది. పెరిగిన ధరలతో లీటర్ పెట్రోల్ రూ.272కు, లీటర్ డీజిల్ ధర రూ.280కి చేరింది. కిరోసిన్ ధరను కూడా రూ.12.90మేర పెంచారు. దాంతో, కిరోసిన్ లీటర్ ధర రూ.202.73కు చేరింది. పెరిగిన ధరలు ఫిబ్రవరి 16నుంచి అమలులోకి రానున్నట్లు ఆ ప్రకటన పేర్కొంది. ఉద్దీపన ప్యాకేజీ కోసం అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ(ఐఎంఎఫ్) షరతులు విధించినందునే పాక్ ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలు పెంచినట్లు భావిస్తున్నారు. పాక్ ప్రభుత్వం బుధవారం మినీ బడ్జెట్‌ను పార్లమెంట్‌కు సమర్పించింది.

పెట్రోల్, డీజిల్‌తోపాటు విద్యుత్, గ్యాస్ ధరలను పెంచుతూ బడ్జెట్‌లో ప్రతిపాదించింది. తద్వారా రూ.17,000 కోట్లు ఆర్జించాలని అంచనా.

# శిథిలాల్లో అద్భుతం.. 228 గంటల తర్వాత ప్రాణాలతో బయటపడిన మహిళలు



**అంకరా, ఫిబ్రవరి 16:** తుర్కియే, సిరియాలో సంభవించిన వరుస భూకంపాలు మాటలకందని విషాదాన్ని నింపాయి. ఘోర విపత్తు తలెత్తి 9 రోజులు అవుతున్నా, నేటికి సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఎటుచూసినా కూలిన భవనాల శిథిలాలు, వాటి కింద చితికిన బతుకులే దర్శనమిస్తున్నాయి. భూకంప ధాటికి భవనాలు పేకమేడల్లా కూలడంతో లక్షలాది మంది నిరాశ్రయులయ్యారు. వేలాది మంది విగత జీవులుగా మారారు. మరికొందరు అయిన వారిని కోల్పోయి అనాథలుగా మిగిలారు. అసలు వారు ప్రాణాలతో ఉన్నారో లేరో తెలియని పరిస్థితి. ఘోర మృత్యుకంపం ధాటికి ఇరు దేశాల్లో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఇప్పటి వరకు మరణించిన వారి సంఖ్య 42వేలు దాటింది. మొత్తంగా భారీ భూకంపం రెండు దేశాలోలన పూడ్చుకోలేని నష్టాన్ని, తీరని శోకాన్ని మిగిల్చింది. అయితే ఇప్పటికే పలుచోట్ల చిన్నారులు, మహిళలతో సమా కొంతమంది ప్రాణాలతో బయటపడడం అద్భుతమనే చెప్పాలి. భూకంపం వచ్చిన 9 రోజుల తర్వాత కూడా ఇద్దరు మహిళలు సజీవంగా బయటపడ్డారు. తుర్కియేలోని కహ్రామన్‌మారస్‌లో శిథిలాల కింద చిక్కుకున్న 45యేళ్ల మెలికే ఇమామోగ్లు, 74 యేళ్ల సెమిలే కెకెక్ అనే ఇద్దరి మహిళలను రెస్క్యూ సిబ్బంది సురక్షితంగా బయటకు తీశారు. మహిళను రక్షించి అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలిస్తున్న దృశ్యాలను డారికా మేయర్ ముజాఫర్ బియిక్ షేర్ చేశారు. మరోవైపు భూకంపాల వల్ల తీవ్రంగా ప్రభావితమైన మరో తుర్కియే నగరం అంటాక్యాలో 228 గంటల తర్వాత గురువారం శిథిలాల కింద నుంచి ఎరిల్మాజ్ అనే మహిళతో పాటు ఆమె ఇద్దరు పిల్లలను సజీవంగా బయటకు తీశారు. రక్షించిన సిబ్బందితో మొదటగా ఆమె' ఇది ఏ రోజు' అని అడగటం విశేషం. అంతేకాకుండా తుర్కియేలో ధ్వంసమైన భవనం శిథిలాల నుంచి ముస్తఫా అనే 13 యేళ్ల బాలుడిని రక్షించారు. సుమారు 74 దేశాలకు చెందిన సహాయక బృందాలు ప్రజలను ప్రాణాలతో కాపాడేందుకు నిరంతరం శ్రమిస్తున్నట్లు తుర్కియే ప్రభుత్వం తెలిపింది.

## సరిహద్దు కంచెవద్ద మిలిటెంట్లతో పోరు - ఒక ఉగ్రవాది మృతి, మరో ఇద్దరు పరారీ

**శ్రీనగర్, ఫిబ్రవరి 16:** రాష్ట్రంలోని అంతర్జాతీయ సరిహద్దుల్లో ఉన్న తంగ్‌ధర్ సెక్టార్‌లోకి మిలిటెంట్లు చొరబాట్లను సైన్యం అణిచివేసింది. ఈసందర్భంగా ఒక ఉగ్రవాది కూడా సైన్యం కాల్పుల్లో హతమయ్యాడు. 16వ తేదీ తెల్లవారుఝామున జరిగిన ఈసంఘటనలో తంగ్‌ధర్ సెక్టార్‌లో మిలిటెంట్లు వాస్తవాధీనరేఖ వెంబడి చొరబాట్లకు ప్రయత్నించడం గుర్తించారు. వెంటనే హెచ్చరికలుజారీచేసినా పెడచెవినపెట్టడంతో కాల్పులకు దిగి చొరబాట్లను కట్టడిచేసారు. ఈ కాల్పుల్లోనే ఒక మిలిటెంట్ చనిపోయినట్లు భద్రతాదళ అధికారులు ప్రకటించారు. సరిహద్దు కంచెను దాటుకుని ముగ్గురు ఉగ్రవాదులు భారత్‌లో చొరబడేందుకు నిర్ణయించారని వాటి సమాచారంతోనే భారీ ఎత్తున గాలింపు చర్యలుచేపట్టాని అదికారులు తెలిపారు. చెక్‌పోస్ట్‌కు సమీపంలోనే ఉగ్రవాదులు, దళాల మధ్య కాల్పులు జరిగాయి. దీనితో ముగ్గురిలో ఒకరు చనిపోగా మిగిలిన వారు పాక్‌వైపు పరారయ్యారని తెలిపారు.




# బిబిసి కార్యాలయాల్లో మూడోరోజూ కొనసాగిన ఐటి సర్వే

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** ప్రతిష్ఠాత్మక మీడియా సంస్థ బిబిసిపై ఆదాయం పన్ను(ఐటి)శాఖ సర్వే మూరోరోజూ కొనసాగింది. ఢిల్లీ, ముంబయిల్లోని బిబిసి కార్యాలయాల్లో మంగళవారం ఉదయం 11..30కి మొదలైన సర్వే గురువారం కూడా కొనసాగింది. పన్ను ఎగవేతకు పాల్పడుతోందన్న అనుమానంతో ఆ సంస్థ కార్యాలయాల్లో ఐటి అదికారులు సర్వే నిర్వహిస్తున్నారు. దాంతో, బిబిసికి చెందిన 10మంది ఉన్నతస్థాయి సిబ్బంది తమ ఇళ్లకు కూడా వెళ్లకుండా ఆఫీసుల్లోనే ఉండి ఐటి అదికారులకు వివరాలు అందిస్తున్నారు. ఐటి అధికారులు భారత్‌లో బిబిసి కార్యకలాపాలకు సంబంధించిన పత్రాలను పరిశీలిస్తున్నారు. బిబిసిలోని ఆర్థిక విభాగాలకు చెందిన సిబ్బందిని ఇళ్లకు కూడా వెళ్లనీయకుండా తనిఖీలు నిర్వహిస్తున్నారు. పాత్రికేయులు, ఇతర సిబ్బందిని మాత్రం రాత్రివేళ ఇళ్లకు వెళ్లేందుకు అనుమతిస్తున్నారు.

తమ కార్యాలయాల్లో సర్వే జరుగుతున్నా..భారత్‌లో బిబిసి ప్రసారాలు ఎప్పటిలాగే కొనసాగుతాయని ఆ సంస్థ తెలిపింది. 2002 గుజరాత్ అల్లర్లపై ఇండియా..ది మోడీ క్వశ్చన్ పేరుతో బిబిసి డాక్యుమెంటరీని రూపొందించడంపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. 2002లో గుజరాత్ సిఎంగా ప్రధాని మోడీ ఉన్న సమయంలో ఆ అల్లర్లు జరిగిన విషయం గమనార్హం. మోడీకీ, బిజెపికి వ్యతిరేకంగా ప్రచారం సాగించడంలో భాగంగానే ఆ డాక్యుమెంటరీని రూపొందించారని బిజెపి నేతలు అంటున్నారు. ఆ డాక్యుమెంటరీని భారత్‌లో ప్రసారం చేయకుండా ఇప్పటికే కేంద్రం చర్యలు చేపట్టింది. యుట్యూబ్‌తోపాటు ట్విట్టర్‌లో వాటిని ప్రసారం కాకుండా నిలిపి వేయాలని ఆదేశించింది.

# ప్రపంచ దేశాల్లో పెరుగుతున్న వైరస్ 67.81కోట్లకు పెరుగుతున్న కేసులు

## 67.86 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, ఫిబ్రవరి 16:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. కొత్తకేసులతోనే చిక్కుసమస్యలన్నీ ఎదురవుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా గురువారం నాటికి ప్రపంచ దేశాల్లో మొత్తం 67.81 కోట్లమందికి కరోనాసోకి 67.86 లక్షలమంది చనిపోయారు. మరో 40,974 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.07 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.06 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.56 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.12 లక్షలమంది చనిపోయారు. మరో 6458 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.11 కోట్లకుపైగా నమోదుకాగా మరో 24.28 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.41 కోట్లకుపైగా నమోదుకాగా 16.06 లక్షలమంది చనిపోయారు. 8085 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 11.92 కోట్లకుపైగా నమోదుకాగా మరో 32.62 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 15.34 లక్షలమంది చనిపోయారు. మరో 15,600 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 19.83 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.39 కోట్లకుపైగా రోగులు ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.79 కోట్లకేసులు నమోదుకాగా వారిలో 13.49 లక్షలమంది చనిపోయారు. మరో 10,212 మందిపరిస్థితి ఆందోళనకరగా ఉంది. రికవరీలు 6.61 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,40,904 మందిపరిస్థితి విషమించింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27కోట్లకుపైగా కరోనా కేసులు నమోదుకాగా వారిలో 2,58,562 మంది చనిపోయారు. రికవరీలు 1.21కోట్లవరకూ ఉన్నాయి. మరో 4,58,987 మందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు తేలింది. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.39 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 25,748 మంది చనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.18 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నట్లు నివేదికలు స్పష్టంచేస్తున్నాయి.

## బిజెపి అధికారంలోకి రాగానే

# దేవాలయాలపై ప్రభుత్వ పెత్తనం తీసేస్తాం



● కొండగట్టు పేరుతో సిఎం కెసిఆర్ కొత్త డ్రామా: బిజెపి ఎంపి లక్ష్మణ్

**హైదరాబాద్ ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే దేవాలయాల మీద ప్రభుత్వం పెత్తనం తీసేసి, భక్తుల ఆధ్వర్యంలో ఉండేలా కృషి చేయనున్నట్లు బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ స్పష్టం చేశారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. పంజాబ్ సిఎం భగవంత్ మాన తెలంగాణలో పర్యటన చేస్తున్నాన్నారు. తెలంగాణలో వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు డ్రామా ఆడుతున్నారన్నారు. ఒకరినొకరు పొగడటం కోసం క్విడ్ ప్రో కో చేస్తున్నారన్నారు. బిఆర్ఎస్ ద్వారా జతీయ రాజకీయాలు నడుపుతానని కెసిఆర్ కలలు కంటున్నారన్నారు. భగవంత్ మాన్ మాట్లాడుతూ నదులకు నడక నేర్పాడని అన్నారు. నదులకా లేదంటే లిక్కర్‌కా అంటూ ప్రశ్నించారు. ఢిల్లీలో మదనఖయని దూరంగా ప్రజలకు ఇంటింటికి మద్యం ఏరులై పారేలా ఆప్ సర్కారు చేసిందన్నారు. ఇరిగేషన్ పాలసీ కాదు కానీ లిక్కర్ పాలసీ మీకు కరెక్టు అన్నారు. మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ నిర్వాసితులను చూపిస్తే బాగుండేదన్నారు. కాళేశ్వరం నిర్వాసితులకు 70శాతం ఇప్పటి వరకు పరిహారం ఇవ్వలేదు అది చూపించాల్సి ఉందన్నారు. డబుల్ బెడ్ రూం ఇండ్లు కూడా నిర్వసితులకు అందన్నారు. కొండగట్టు పేరుతో కొత్త డ్రామా మొదలు పెట్టారన్నారు. తెలంగాణలో భక్తులు దేవాలయాలకు ఇచ్చిన సొమ్ములను ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. భక్తుల ద్వారా దేవాలయాలకు వచ్చిన ఆదాయం ఎంత దేవాలయాలకు నుంచి గుడులకు వెళ్లందన్నారు. హిందువులను అవమానిస్తే మీ సహజ మిత్రులు మజ్లీస్‌పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. బిజెపి అధికారం లోకి రాగానే దేవాలయాల మీద ప్రభుత్వ పెత్తనాన్ని తీసేస్తామన్నారు. లోకసత్తా జయప్రకాష్ నారాయణ తమ్ముడు నాగేంద్రబాబుతో పాటు పలువురు నేతలు డా.లక్ష్మణ్ సమక్షంలో పార్టీలో చేరారు.

## అడవులను కాపాడేందుకు మొక్కలు పెంచడం ఒక్కటే మార్గం: మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

**హైదరాబాద్ ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** పర్యావరణ మార్పుల నుంచి భూమిని రక్షించేందుకు ప్రస్తుతం ఉన్న అడవులను కాపాడుకుంటూ మొక్కలు పెంచడం ఒక్కటే మార్గమని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. మంత్రి తన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మొక్కలు నాటారు. ఎంపి సంతోష్‌కుమార్ ట్విట్టర్ ద్వారా మంత్రికి జన్మదిన శుభకాంక్షలు తెలియజేసి, ఆయన ఇచ్చిన పిలుపు మేరకు గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి పాల్గొన్నారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎంపి సంతోష్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ చేపట్టిన హరితహారం స్ఫూర్తితో ఎంపి సంతోష్‌కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమం పర్యావరణ పరిరక్షణకు ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బిగాల గణేష్‌తోపాటు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## బ్రెయిలీలిపిలో కెసిఆర్ సంక్షిప్త జీవితచరిత్ర

### పుస్తకాన్ని ఆవిష్కరించిన మంత్రి కెటిఆర్

**హైదరాబాద్ ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదినోత్సవం సందర్భంగా గురువారం ప్రగతి భవన్‌లో మంత్రి కెటిఆర్ బ్రెయిలీ లిపిలో కెసిఆర్ సంక్షిప్త జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించారు. దేశంలో ఎవరి జీవిత చరిత్ర బ్రెయిలి లిపిలో లేదన్నారు. మొదటిసారిగా తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ జీవిత చరిత్ర మాత్రమే ఉంద న్నారు. సిఎం కెసిఆర్ కారణ జన్ముడని, తెలంగాణ సాధకుడు కెసిఆర్ జీవిత చరిత్రను ప్రత్యేకంగా అందులో కోసం రూపొందించడం అద్భుతం అన్నారు. ఈ సందర్భంగా బ్రెయిలి లిపిలో పుస్తకాన్ని తీసిన రాష్ట్ర వికలాంగులు కార్పోరేషన్ ఛైర్మన్ వాసుదేవరెడ్డిని అభినందిం చారు. ఈ కార్యక్రమంలో ఎంపి గాయత్రి రవి, టిఎస్ఐఐసి ఛైర్మన్ బాలమల్లు, వేణు గోపాలచారి, సతీష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, పూల రవీందర్, అర్జున్, మహేందర్, గాయత్రిలు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ రాష్ట్ర అవార్డులకు దరఖాస్తు చేసుకోండి

### చేనేత, జౌళి శాఖ సంచాలకుడు వెంకటేశం

**హైదరాబాద్ ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ రాష్ట్ర అవార్డులు ప్రధానం చేసేందుకు చేనేత కళాకారులను దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆ శాఖ సంచాలకులు వెంకటేశం తెలిపారు. దీనికి సంబంధించి అర్హతలను వెల్లడించారు. చేనేత కళాకారులు 31.12.2022 నాటికి 30 సంవత్సరాల వయస్సు, 10 సంవత్సరాల అనుభవం ఉండాలన్నారు. చేనేత డిజైనర్లు 31.12.2022 నాటికి 25 సంవత్సరాల వయస్సు 5 సంవత్సరాల అనుభవం ఉండాలన్నారు. దరఖాస్తులను ఏప్రిల్ 15వ తేదీలోగా ఆయా జిల్లాల్లో ఉన్న చేనేత జౌళి శాఖ సంచాలకులకు సమర్పించాలన్నారు.

## ఎంపి కోమటిరెడ్డి నష్టం జరిగేలా మాట్లాడలేదు: ఎమ్మెల్యే జగ్గారెడ్డి

**హైదరాబాద్ ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యాఖ్యలను వక్రీకరించారని, కాంగ్రెస్ పార్టీ విషయంలో ఎవరు ఏం మాట్లాడినా పార్టీకి నష్టం జరగదని సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. గురువారం రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మాణిక్‌రావు [illegible] అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని అన్నారు. అయితే తాను థాక్రేను మర్యాద పూర్వకంగానే కలిసినట్లు తెలిపారు. రాష్ట్ర ఇన్‌చర్జిగా బాధ్యతలు తీసుకున్న తరువాత తొలిసారిగా కలిసానని అన్నారు. తమ మధ్య అనేక రాజకీయ అంశాలు చర్చకు వచ్చాయన్నారు. బిఆర్ఎస్, బజిఎపిని ఏవిధంగా ఎదుర్కోవాలనే అంశంపై చర్చించినట్లు తెలిపారు. పార్టీలోని అంతర్గత విషయాలపై మా మధ్య చర్చ జరగలేదన్నారు. థాక్రే అనుభవం తెలంగాణ కాంగ్రెస్‌కు ఉపయో పడుతుందన్నారు. రాష్ట్రంలో 70 స్థానాల్లో విజయం కోసం పనిచేస్తామన్నారు. కాంగ్రెస్ బలం, బలహీనలను థాక్రేకు వివరించినట్లు తెలిపారు. చాలా మంది సీనియర్ నాయకులు పాదయాత్రకు సంబంధించిన షెడ్యూల్ అందించారన్నారు. తన పాదయాత్రకు సంబంధించిన రూట్ మ్యాప్‌ను త్వరలోనే అందిస్తానన్నారు. ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యాఖ్యలను వక్రీకరించారని, ఆయన చెప్పింది ఒకటైతే, మీడియాలో వచ్చింది మరొకటి అన్నారు. ప్రజలకు మరోలా అర్థమైందన్నారు. పార్టీకి నష్టం జరిగేలా కోమటిరెడ్డి మాట్లాడలేదన్నారు.

## దివ్యాంగులకు స్వయం ఉపాధి కోసం దరఖాస్తుల ఆహ్వానం

**హైదరాబాద్ ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్స్‌కు స్వయం ఉపాధి నిమిత్తం దరఖాస్తులు చేసుకోవాలని ఆ శాఖ డైరెక్టర్ బి శైలజ సూచించారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటనలో ప్రస్తుత 2022-23 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన దివ్యాంగులకు స్వయం ఉపాధి, పునరావాసం పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఈ పథకంలో భాగంగా వ్యవసాయ, దాని అనుబంధ పరిశ్రమలు, సేవా వ్యాపా రాలను స్థాపించి తద్వారా స్థిరమైన ఆదాయాన్ని పొంది, సాధారణ జీవనాన్ని గడపాలన్న ఉద్దేశంతో ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అర్హులైన దివ్యాంగుల నుండి ఈ నెల 16వ తేదీ నుండి 28వ తేదీ వరకూ దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించబడతాయని, ఇతర వివరాలకు 040-24559048 ఫోన్‌లో కార్యాలయ పని వేళల్లో సంప్రదించాలని తెలిపారు.

## మరోసారి పెరగనున్న వంట నూనెల ధరలు!

**హైదరాబాద్ ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** వంట నూనెల ధరలు మరోసారి పెరగనున్నాయి. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో విపరీతంగా పెరిగిన వంట నూనె ధరలు కొన్ని రోజులుగా తగ్గుతూ వస్తున్నాయి. దీంతో ఒకింత ఉపశమనం పొందిన సామాన్యులకు తాజాగా మరోసారి పెరిగే అవకాశాలు కన్పిస్తున్నాయి. మన దేశంలో అత్యధికంగా ఉపయోగించే పామాయిల్ వంట నూనె ప్రస్తుతం ఇండోనేషియా నుండి అధికంగా దిగుమతి అవుతోంది. తాజాగా ఇండోనేషియా పామాయిల ఎగుమతులపై ఆంక్షలు విధిస్తుందనే ప్రచారం పెద్దఎత్తున ఊపందుకుంది. ఫలితంగా ఇండోనేషియా నుండి పామాయిల్ దిగుమతులు తగ్గిపోతే దాని ప్రభావం వంటనూనెపై తీవ్రంగా ఉండి, వాటి ధరలు పెరిగే అవకాశాలు స్పష్టంగా ఉన్నట్లు మార్కెట్ వర్గాలు విశ్లేషిస్తుననఖనయి. కాగా రెండు, మూడేళ్ల క్రితం లీటరుకు 80 రూపాయల నుండి 90 రూపాయలు పలికిన వంట నూనె ధరలు తదుపరి 200 రూపాయలకు చేరుకున్నాయి. అయితే ఏడాది కాలం నుండి కాస్త తగ్గిన నూనె ధరలు ఇప్పుడు 150 రూపాయలకు పైగానే ఉన్నాయి. అయితే మరో సారి వంట నూనెల ధరలు పెరగబోతున్నాయనే సంకేతాలు వస్తున్నాయి.

## విద్యుత్ బిల్లుల భారం తగ్గించండి

### నేత కార్మికుల వేడుకోలు

**హైదరాబాద్ ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** విద్యుత్ బిల్లు భారంతో తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోందని, తమకు రాయితీ ఇవ్వాలని నేతన్నలు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. అసలే నష్టాల్లో, కష్టాల్లో కొట్టుమిట్టాడు తున్న నేతన్నలకు విద్యుత్ బిల్లుల భారం మరింత కుంగదీస్తోంది. ప్రధా నంగా నేత వస్త్రాలు తయారు చేసే కార్మికుల ఇబ్బం దులు అన్నీ ఇన్నీ కావు. ఇప్పటికే రెక్కాడితేనే కాని డొక్కాడని పరిస్థితుల్లో ఉన్న వారిపై విద్యుత్ బిల్లు ల భారంతో మూలిగే నక్కపై తాటికాయ పడినట్లయింది.
నేసిన చీరలు తది తర వస్త్రాలకు గిట్టుబాటు ధర రాక, మాస్టర్ వీవర్స్ ఇచ్చే కూలీ సరిపోక, మగ్గం నేయడానికి ఉపయోగించే కరెంటు బిల్లులు కట్టుకలేక వారు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి నెలకొంది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కుల వృత్తులను ప్రోత్స హించేందుకు రజకులు, నాయీబ్రాహ్మణులకు నెలకు 250 యూనిట్ల వరకూ విద్యుత్ రాయితీ ఇస్తోంది. వారికి ఏవిధంగా రాయితీ ఇస్తోందో అదే విధంగా తమకు కూడా విద్యుత్‌లో రాయితీ ఇచ్చి ఆదుకోవాలని రాష్ట్రంలోని నేత కార్మికులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

## గర్భిణీ అభ్యర్థులపై సర్కారుది హేయమైన చర్య

**హైదరాబాద్ ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** ప్రభుత్వం, పోలీసు నియామకాల్లో బోర్డు తప్పిదాలతో కోర్టు మెట్టి కాయలు, యువమోర్చా పోరాటం ఫలితంగా ఏడు మార్కులతో అర్హత సాధించిన అభ్యర్థులలో గర్భిణిలు తప్పక ఫిజికల్ ఫిట్‌నెస్ పరీక్షల్లో తప్పకుండా పాల్గొనాలని అధికారులు పేర్కొనడం సిగ్గు చేటు అని బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షులు భాను ప్రకాష్ అన్నారు. మానవీయ కోణంలో ఆలోచనలేని ప్రభుత్వం, అధికారులు ఉండటం తెలంగాణ దౌర్భాగ్యంగా భావిస్తున్నా మన్నారు. నియమాలు పొరపాట్లు, ప్రశ్నా పత్రాల్లో తప్పులు, ఏర్పాట్లలో డొల్లతనం, పోటీలలో పాల్గొన్న అభ్యర్థులకు కనీస అవసర ఏర్పాట్లు చేయటంలో పూర్తిగా విఫలమైన బోర్డు తప్పిదాలను అన్నింటిని కప్పిపుచ్చుకుని ఉత్తీర్ణత సాధించిన మహిళా అభ్యర్థుల్లో ఉన్న గర్భిణులు డైరెక్ట్‌గా పాల్గొన వచ్చని మెయిన్స్‌లో సెలెక్ట్ అయిన వారికి తరువాత ఫిజికల్ టెస్టులు నిర్వహిస్తామని అధికారికంగా తెలిపిన విషయాన్ని కాదని, ఇప్పుడు ఇప్పుడు ఫిజికల్ పరీక్షలలో పాల్గొనమని ఎలా చెప్తారన్నారు. సంవత్సరాల తరబడి ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న మహిళా అభ్యర్థుల పట్ల ఇంత హేయమైన విధానాన్ని అవలంభించడం ప్రభుత్వం, అధికారులకు రాష్ట్రంలోని మహిళల పట్ల వారి వివక్షతకు పరాకాష్ట అన్నారు. గర్భిణీ మహిళల పరిస్థితిని అర్థం చేసుకోలేని మూర్ఖులు అధికారంలో ఉండి మనల్ని పాలించడం రాష్ట్రానికే కళంకం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు వెంటనే స్పందించి సెలెక్ట్ అయిన అభ్యర్థుల్లో గర్భిణీలకు మెయిన్స్ రాసే అవకాశం కల్పించాలని, సెలెక్ట్ అయిన అభ్యర్థులకు తరువాత ఫిజికల్ పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేకపోతే డిజిపి కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు.

**పోలీసు నియామకాల్లో ప్రభుత్వ వైఖరిపై బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షుడు భానుప్రకాష్**

# బిసిల బడ్జెట్ 20వేల కోట్లకు పెంచాలి

● పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను తక్షణమే విడుదల చేయాలి
● బిసి సంక్షేమ మంత్రి కార్యాలయం ముట్టడిలో ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, ఫిబ్రవరి 16, ప్రభాత వార్త:** రాష్ట్రప్రభుత్వం బిసిల సంక్షేమానికి కేటాయించిన 6289 కోట్లు ఏమూలాకు సరిపోదని ..ఆ బడ్జెట్‌ను 20వేలకోట్లకు పెంచాలని అలాగే కాలేజీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను 5500నుంచి 20వేలకు పెంచడంతోపాటు పెండింగ్‌లో ఉన్న ఫీజులను విడుదల చేయాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం బిసి విద్యార్థులు, నిరుద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో ఖైరతాబాద్‌లోని బిసిసంక్షేమశాఖ మంత్రి గంగుల కమలాకర్ కార్యాలయాన్ని ముట్టడించారు. దీనికి జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, నిరుద్యోగ జేఏసీ ఛైర్మన్ నీల వెంకటేష్ నాయత్వం వహించగా ఆర్.కృష్ణయ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ గతంలో సిఎం కెసిఆర్ మొత్తం ఫీజుల రియంబర్స్‌మెంట్ చెల్లిస్తామని హామీ ఇచ్చి దాన్ని నిలబెట్టుకోలేదని మండిపడ్డారు. హాస్టల్ విద్యార్థుల మెస్‌ఛార్జీలను కూడా రూ.1500 నుంచి 3వేలకు, పాఠశాలలు, గురుకుల విద్యార్థుల మెస్‌ఛార్జీలు 900నుంచి 3వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. మంత్రి కెటిఆర్ పురపాలకశాఖకు న్యాయం చేస్తు న్నాడన్న ఆయన అందుకు అభినంది స్తున్నానని బిసి సంక్షేమశాఖ కూడా ఆయనకే కేటాయిస్తే తమకు న్యాయం జరుగుతుందని ఆశభావం వ్యక్తం చేశారు.
రాష్ట్రంలో 290 కాలేజీ హాస్టళ్లు ఉంటే ఒక్కదానికి కూడా సొంతభవనం లేదని ..టెంపులకు బడ్జెట్ కేటాయి స్తున్నారు కానీ హాస్టళ్ల విద్యార్థులకు మెస్ ఛార్జీలు పెంచమంటే పెంచడం లేదని మండిపడ్డారు.ప్రభుత్వం వెంటనే స్పందించిన బిసిల సమస్యలు పరిష్కరించకుంటే పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో నాయకులు రాజ్‌కుమార్, సతీష్, రాజేందర్, నందగోపాల్, లక్ష్మణ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో కలిసి మంత్రి గంగుల కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న ఆర్.కృష్ణయ్య

## బదలీలు చేసిన తరువాతే పదోన్నతులు ఇవ్వాలి

### ప్రభుత్వానికి గెజిటెడ్ హెడ్మాస్టర్ల అసోసియేషన్ విజ్ఞప్తి

**హైదరాబాద్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులకు ముందుగా బదలీలు చేసిన తరువాతనే పదోన్నతులను చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ హెడ్మాష్టర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ప్రస్తుతం పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులకు బదలీలకు అవకాశం ఇవ్వకుండా ప్రమోషన్స్ ఇచ్చినట్టయితే సీనియర్ ప్రధానోపాధ్యాయులకు బదలీలకు ఒక ఖాళీ కూడా మిగలకుండా తీవ్రమైన నష్టం జరుగుతుందని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి రాజభాను చంద్రప్రకాష్ ఆందోళన వ్యక్తం చేశారు. రిలీవింగ్ కోసం ప్రభుత్వం నిర్ణయించిన తేది ఏప్రిల్ 23 కాబట్టి.. ఆలోగా బదలీలు, ప్రమోషన్స్‌ను పూర్తి చేయడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు. బదలీలు చేపట్టకుండా పదోన్నతులు ఇస్తే.. కొత్తగా పదోన్నతులు పొందే వారికి లాభం చేకూరి.. ఇప్పటికే ప్రధానోపాధ్యాయులుగా ఉండి.. బదలీలు లేని వారికి నష్టం జరుగుతుందన్నారు. కాబట్టి ప్రభుత్వం ముందుగా ప్రధానో పాధ్యాయుల బదలీలను చేపట్టిన అనంతరమే పదోన్నతులను చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## కాంగ్రెస్ సిద్ధాంతాన్ని నమ్మిన నాయకుడు కోమటిరెడ్డి

### ఎఐసిసి కార్యక్రమాల అమలు కమిటీ ఛైర్మన్ మహేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్ ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నిర్వహించబోయే పాదయాత్రలపై రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్‌రావు థాక్రేతో చర్చించినట్లు ఎఐసిసి కార్యక్రమాల అమలు కమిటీ ఛైర్మన్ మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. గురువారం థాక్రేను కలిసిన అనంతరం మీడియాతో మాట్లా డారు. పాదయాత్రలపై చర్చించినట్లు, అదేవిధంగా వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ మేనిఫెస్టోపై చర్చించామన్నారు. కోమటిరెడ్డి కాంగ్రెస్ సిద్ధాంతాన్ని నమ్మిన నాయకుడు అన్నారు. ఇప్పటికే కోమటిరెడ్డితో థాక్రే మాట్లాడారని అన్నారు. ఈనెల 28న కోమటిరెడ్డి, మార్చి 1న ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, 2వ తేదీన భట్టి పాదయాత్రలు చేస్తారన్నారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డితోపాటు ఉత్తమ్, భట్టి, కోమటిరెడ్డిలతో పాటు తాను కూడా పాదయాత్ర చేస్తాన న్నారు. ఆదిలాబాద్ నుంచి హైదరాబాద్ వరకు పాదయాత్ర చేపట్టనున్నట్లు వెల్లడించారు. దీనికి సంబంధించి షెడ్యూల్‌ను త్వరలోనే వెల్లడిస్తామన్నారు. మార్చి మొదటి వారంలో పాదయాత్రలు చేయాలని ఆలోచిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్‌లో అందరం కలిసే ఉన్నామని, నాయకుల మధ్య అభిప్రాయ బేదాలే తప్ప విభేదాలు లేవని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ గురించి మాట్లడటానికి బండి సంజయ్ ఎవరన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు.

## సింగరేణి థర్మల్ కేంద్రంలో రూ.696 కోట్లతో ఎఫ్‌జిడి ప్లాంట్

**హైదరాబాద్ ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** సంపూర్ణ వాయు కాలుష్య నివారణకు సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంలో 696 కోట్ల రూపాయల వ్యయంతో ఫ్లూ గ్యాస్ డీసల్ఫరైజేషన్ (ఎఫ్‌జిడి) ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ఈ మేరకు సింగరేణి సిఎండి శ్రీధర్ వీటి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించినట్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి సంబంధించి హైదరాబాద్ సింగరేణి భవన్‌లో ఆయన సమీక్ష నిర్వహించారు. నిర్మాణపు పనులు మరింత వేగవంతం చేయాలని, గడువు కన్నా ముందే పనులు పూర్తి చేసి ప్లాంటు ప్రారంభించాలన్నారు. కేంద్ర పర్యావరణ అటవీ మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు రాష్ట్రంలో నిర్మిస్తున్న తొలి ప్రాజెక్టు ఇదేనని తెలిపారు.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు - 6

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 16:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు బాగా తగ్గాయి. గురువారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 6 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,567 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 4012 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,84,58,753 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,425 మంది కోలుకోగా (99.51శాతం) గురువారం ఇద్దరు కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 31కు చేరింది. గురువారం జిహెచ్ఎంసి పరిధిలో 2 పాజిటీవ్ కేసులు నమోదు అయ్యాయి.

## రైళ్లలో మానవ అక్రమరవాణా అడ్డుకట్టకు ప్రత్యేక వ్యూహాలు

### డిజిపి అంజనీకుమార్ నేతృత్వంలో రైల్వే భద్రతా కమిటీ సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 16:** రాష్ట్ర స్థాయి రైల్వే భద్రతా కమిటీ(ఎస్ఎల్ఎస్‌సిఆర్) సమావేశం డిజిపి అంజనీకుమార్ అధ్యక్షతన గురువారం డిజిపి కార్యాలయంలో నిర్వహించారు. జిఆర్‌పి ద్వారా రైళ్లు,రైల్వే ట్రాక్‌లపై మరణాలు, రైళ్లలో మానవ అక్రమ రవాణా, ఖాళీల భర్తీ,ప్రయాణీకుల వస్తువుల చోరీని ఆరికట్టడంతో పాటు గుర్తించడానికి ప్రత్యేక వ్యూహాలు, మరిన్ని సీసీ కెమెరాల ఏర్పాటు, నడుస్తున్న రైళ్లపై రాళ్ల దాడి తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. రైల్వే ట్రాక్‌ల దగ్గర నివసించే సాధారణ ప్రజల భద్రత,భద్రత కోసం రైల్వే ఫ్లాట్ ఫారమ్‌లను ఉపయోగించే ప్రజల కోసం పలు అంశాలను చర్చించారు. ప్రమాదాలు జరిగే బ్లాక్‌స్పాట్స్ లైన్ మ్యాన్ భద్రత,రైలు ప్రమాదాల నివారణ చర్యలు, కదులుతున్న రైలులో స్నాచింగ్ చైన్‌లు,మొబైల్ ఫోన్ల చోరీపై షార్ట్ ఫిల్మ్ రూపొందించాలని నిర్ణయించారు. జిఆర్‌పి, ఆర్‌పిఎఫ్ సీసీసీటీవీ కెమెరాల సమన్వయంతో తెలంగాణలోని అన్ని రైల్వే స్టేషన్‌లలో,చుట్టుపక్కల ఐటీ సేల్,డిజిపి కార్యాలయం,సైన్ బోర్డులు పెండింగ్‌లను ఏర్పాటు చేయడం ద్వారా మెరుగుపరబడుతుంది. ఎన్‌డిపిఎస్‌లో కఠిన చర్యలు, వారి కింగ్‌పిన్ జాడ, ఐఆర్‌సిటిసి అనుమతి లేకుండా ఆన్‌లైన్‌లో టిక్కెంగ్ బుకింగ్ చేసే మోసగాళ్లపై చర్యలు ఉంటాయని తెలిపారు. రైల్వే ట్రాక్‌లు,ఫ్లాట్‌ఫారమ్‌ల వద్ద మరణించిన వ్యక్తుల గణాంకాల ప్రకటన, బచ్‌పన్ బచావో ఆందోళన్ అమలు తదితర అంశాలను అమలుకు రాష్ట్ర స్థాయి కమిటీలు నిర్ణయించారు. సమావేశంలో రైల్వే ఏడీజీ బి.శివధర్‌రెన,ఏడీఎల్ డిజిపి ఎల్ ఆండ్ ఓ సంజయ్‌కుమార్ జైన్, ఐజి-పిఎసీఎస్సీ, ఆర్పీఎఫ్, సికిం ద్రాబాద్ రాజారాం, ఐఆర్‌పిఎఫ్ఎస్, ఇంటెలిజెన్స్ డిఐజి కార్తికేయ, ఐపిఎస్, డీడీ,డైరెక్టర్ ఐబి, ఎస్ తిరుజ్ఞాన సంబంధన్, డిఐజి,పిఅండ్ఎల్, ఎం రమేశ్, ఎస్ఆర్‌పి, సికింద్రాబాద్,దేబాష్మిత బెనర్జీ, షేక్ సలీమా తదితరులు పాల్గొన్నారు.

# యాసంగిలో 66.84 లక్షల ఎకరాలకు చేరిన సాగు

● ఒక్క వరి 51.54 లక్షల ఎకరాల్లో నాట్లు
● సాగులో రాష్ట్రంలోనే నల్లగొండ జిల్లా అత్యధికం

**హైదరాబాద్ ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** తెలంగాణలో ప్రస్తత యాసంగి సీజనులో ఇంత వరకూ 66 లక్షల 84 వేల 156 ఎకరాల్లో వివిధ పంటలు సాగయ్యాయి. ఇందులో ఒక్క వరి పంటే 51 లక్షల 53 వేల 858 ఎకరాల్లో నాట్లు పడ్డాయి. ఇప్పటి వరకు యాసంగి సీజనులో సాగైన పంటల వివరాలతో కూడిన తాజా నివేదికను వ్యవసాయ శాఖ ప్రభుత్వానికి సమర్పించింది. వీటిలో పేర్కొన్న వివరాల ప్రకారం రాష్ట్రంలో యాసంగి సాధారణ విస్తీర్ణం 47 లక్షల 85 వేల 513 ఎకరాలు కాగా, ఇంతవరకూ 139.67 శాతం చొప్పున 66 లక్షల 84 వేల 156 ఎకరాల్లో వివిధ పంటలను వేశారు. గత ఏడాది ఇదే సమయానికి పోల్చి చూస్తే ఈ యాసంగిలో సాగు భారీగా పెరిగింది.
ఇదే సమయానికి గత ఏడాది 44 లక్షల 56 వేల 43 ఎకరాల్లో వివిధ పంటలు సాగు కాగా, ఈ సారి 22 లక్షల 28 వేల 113 ఎకరాలు ఎక్కువగా వేయడం జరిగింది. ఇక యాసంగిలో వరి పంటదే అగ్రస్థానం. రాష్ట్రంలో వరి సాధారణ విస్తీర్ణం 33 లక్షల 53 వేల 921 ఎకరాలు కాగా, ఇప్పటి వరకూ 153.67 శాతం మేర 51 లక్షల 53 వేల 858 ఎకరాల్లో నాట్లు వేశారు.
ఇక జొన్నలు 1 లక్షా 17 వేల 319 ఎకరాల్లోను, మొక్కజొన్న 6 లక్షల 17 వేల 689 ఎకరాల్లోను, శనగలు 3 లక్షల 59 వేల 613 ఎకరాల్లో, మినుములు 44 వేల 881 ఎకరాల్లో, కంది 2,525 ఎకరాల్లో, వేరుశెనగ 2 లక్షల 40 వేల 480 ఎకరాల్లో, సన్‌ఫ్లవర్ 20 వేల 847 ఎకరాల్లో సాగు చేశారు.
కాగా రాష్ట్రంలోనే అత్యధికంగా నల్లగొండ జిల్లాలో 5 లక్షల 55 వేల 341 ఎకరాల్లో అన్ని పంటలూ కలిపి సాగయ్యాయి. తర్వాత స్థానంలో 4 లక్షల 81 వేల 951 ఎకరాలతో నిజామాబాద్, 4 లక్షల 74 వేల 189 ఎకరాలతో సూర్యాపేట్, 4 లక్షల 11 వేల 387 ఎకరాలతో కామారెడ్డి జిల్లాలు ఉన్నాయి.

# బిజెపికి కన్నా గుడ్‌బై

## టిడిపి వైపు అడుగులు!

### సోము విధానాలు నచ్చకపోవడమే కారణం

### కన్నా ఆరోపణలను ఖండించిన జివిఎల్

**విజయవాడ,ఫిబ్రవరి16,ప్రభాతవార్తప్రతినిధి:** భారతీయ జనతాపార్టీ (బిజెపి) పూర్వాధ్యక్షుడు, మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ ఆ పార్టీ ప్రాథ మిక సభ్యత్వానికి రాజీనామా చేసారు.గురువారం ఆయన తన ముఖ్య అనుచరులతో చర్చించిన మీదట మీడియాకు నేరుగాను, ప్రకటన రూపం లోను ఈ విషయాన్ని



వెల్లడించారు. ఆయనతో పాటు ఆయన అనుచరులుకుడా బిజెపిని వదిలి పెడుతున్నట్లు ప్రకటించారు. కొంత కాలం నుంచి ఏపీ బిజెపి అధ్యక్షుడు సోము వీర్రాజుపై నిప్పులు చిమ్ముతూ అసంతృప్తిని వ్యక్తం చేసిన కన్నా ఎట్ట కేలకు పార్టీని విడిచిపెడుతున్నామని ప్రకటించారు. కేవలం రాష్ట్ర నాయకత్వంపై అసంతృప్తితో తాను ఈ నిర్ణయం తీసుకున్నానని ఆయన ప్రకటించారు. తన రాజీనామా లేఖను పార్టీ అధ్యక్షుడు జెపీ నడ్డాకు పంపినట్లు తెలిపారు.వ్యక్తిగత కారాణా లతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తన రాజీనామా లేఖలో కన్నా ప్రస్తావించారు.

బిజెపి రాష్ట్ర నాయత్వంలోని ఓ కోటరీ కన్నాను లక్ష్యంగా చేసుకుని చేసుకుందని ఈ సందర్భంగా కన్నా వర్గీయులు ఆరోపించారు. ఆ కోటరీ చర్యలు పార్టీకి నష్టం చేసే విధంగా ఉన్నా అధినాయకత్వం జోక్య చేసుకుకోవడం, వారి చర్యలకు మరింత ఊతమిచ్చినట్టమవుతోందన్న అసంతృప్తి కన్నా శిబిరంలో ఉండేదన్నారు. వాని చర్యలు మరింత ఊతమిచ్చినట్టవుతుందన్న అసంతృప్తి కన్నా శిభిరంలో ఉండేది కన్నాను రాజకీయంగా దెబ్బతీసే క్రమంలోనే.ఆయన హయంలో నియమించిన పార్టీ జల్లా అద్యక్షులు ఆరుగురిని అర్ధాంతరంగా తొలిగిం చారని కన్నా సన్నిహితులు తెలిపారు.ఆ విషయంలో కన్నా బహిరంగంగానే పార్టీ రాష్ట్రఅధ్యక్షుడు సోము వీర్రాజుపై ఆరోఎణలు చేసారు.ఆయన జనసేన నేతలను సమన్వయం చేసుకోవడంలో విఫలమయ్యారనే అభియోగాలు చేసారు.అయితే గతంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షునిగా ఉన్న కన్నా లక్ష్మీనారాయణ నేరుగా తెలుగుదేశం పార్టీ ఏజెంటుగా వ్యవహరించారనే అనుమానాలు వచ్చాయి.ఆయన టీడీపీ లీడరు రాసిన స్క్రిప్ చదివేవారనే అభియోగాలు వచ్చాయి.పార్టీలో సాధారణ క్యాడరు నుంచి సుదీర్ఘ కాలం నుంచి పార్టీని నమ్ముకున్న వారు ఇదే ఆరోపణ చేసిన క్రమంలో సోము వీర్రాజును అధ్యక్షుడిగా నియమించారు.నిజానికి కన్నాను అధ్యక్షునిగా నియమించే సందర్భంలో ఆ పార్టీలోకి సోమును అధిష్టానం నియమిస్తుందని భావించారు.అది జరుగలేదు,తన ఆశించిన పదవికి భిన్నమైన పదవి వచ్చినా అందులోనే ఉంటూ సోము రాష్ట్ర అధ్యక్షుడిగా అధిష్టానాన్ని ఒప్పించి ఎంపికయ్యారు.అప్పటి నుంచి పార్టీలో సోము వర్సెస్ కన్నా వర్గపోరు అంతర్గాతంగా సాగింది.ఒక దశలో ఆయన పార్టీలో వ్యవహరిస్తున్న తీరు గమనించి జనసేన మధ్యవర్తిత్వం చేయడానికి ప్రయత్నించింది.ఆ సమయంలో కన్న ఘాటుగానే స్పందించారు.ఈ క్రమంలో కన్నా బిజెపి ఏపీ విభాగంపై అసహనం వ్యక్తం చేస్తూ పార్టీకి రాజీనామా చేసారు. ప్రస్తుతం ఆయన సైకిల్ ఎక్కేతుందుకు సన్నద్దమవుతున్నారు.10రోజుల కిందటనే ఆయన ఆ దశలో హైదారాబాద్‌లో టిడిపి అధినేతలతో చర్చలు జరిపినట్లు సమాచారం.ఈ నెల 22,24తేదిలో ఎదోక రోజు చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరే అవకాశం ఉంది.ఈ పరిణామాల నడుమ కన్నా మీడియాతో మాట్లాడుతూ2014లో నరేంద్ర మోడీ నాయకత్వానికి ఆకర్షితుడిని అయి బిజెపిలో చేరానన్నారు.పార్టీకి 2019లో అభ్యర్ధులను తానే ఎంపిక చేసానన్నారు. తాను కేవలం సోము వైఖరికి విసిగిపోయానని,ఆయన నాయకత్వంలో పార్టీ ముందుకు నడవదన్నారు.ఆయన కక్షసాధింపులు కారణంగానే పార్టీ నుంచి బయటకు వచ్చానన్నారు.ఇదీలా ఉంటే సోముపై కన్నా విమర్శలను ఎంపీ జీవీఎల్ నరసింహారావు తీవ్ర ఖండించారు. ఆడలేక మద్దల దర్వు అన్నట్లు కన్నా వ్యవహార సరళీ ఉందన్నారు.సోము అధిష్టానం ఏదీ చెబితే అది చేసారన్నారు.

# త్రిపురలో 70 శాతం పోలింగ్

**అగర్తలా, ఫిబ్రవరి 16:** రాజకీయ పార్టీల హోరాహోరీ ప్రచార కార్యక్రమాలు, ఎన్నికల హామీలు, పరస్పర విమర్శనాస్త్రాల పర్వం ముగిశాక పోలింగ్‌కు త్రిపుర రాష్ట్రం సిద్ధమైంది. గురువారం ఉదయం ఏడు గంటల నుండి పోలింగ్ ప్రారంభమైంది. మధ్యాహ్నం నాలుగు గంటల వరకు 3,337 పోలింగ్ కేంద్రాల్లో 60 శాసనసభ స్థానాలకు పోలింగ్ జరిగింది. పోలింగ్‌ముగిసే సమయానికి త్రిపురలో పోలింగ్ ప్రక్రియ ముగిసింది. ఎన్నికల్లో 69.96 శాతం పోలింగ్ నమోదయింది. చెదురుమదురు సంఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా కొనసాగింది.స్వేచ్ఛగా, పారదర్శకంగా, ప్రశాంతంగా పోలింగ్ జరిగేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ గిట్టే కిరణ్‌కుమార్ దినకరో చెప్పారు. పోలింగ్ కేంద్రాల్లో 1,100 కేంద్రాలు సున్నితమైన ప్రాంతాల్లో ఉండగా 28 సమస్యాత్మక ప్రాంతాల్లో ఉన్నాయి.

ప్రత్యేక రాష్ట్ర డిమాండ్ కోసం ఉద్యమం చేసి రాజకీయాల్లోకి అడుగుపెట్టిన తిప్రా మోతా రాకతో ఈ సారి త్రిముఖ పోరు కనిపిస్తోంది. బిజెపి, ఐపిఎఫ్‌టి కూటమి, సిపిఐ, కాంగ్రెస్ కూటమి, తిప్రా మోతాల మధ్యే అసలు పోరు ఆవిష్కృతం కానుంది. 13.53 లక్షల మహిళా ఓటర్లు సహా మొత్తం 28.13 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. మార్చి రెండో తేదీన ఓట్లు లెక్కిస్తారు.

# జాతీయ జియోస్పేషియల్ పాలసీ అభివృద్ధికి కృషి

- కేంద్రమంత్రి జితేంద్రసింగ్

**హైదరాబాద్ (ఉప్పల్), ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** ప్రధాని మోడీ నాయకత్వంలో జాతీయ సియోస్పేషియల్ పాలసీ, 2022 జాతీయ అభివృద్ధి, అర్థిక శ్రేయస్సుకు తోడ్పడేందుకు జియోస్పేషియల్ ఎకోసిస్టిమ్ సమగ్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందని కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి డా.జితేంద్రసింగ్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఉప్పల్‌లోని సర్వే ఆఫ్ ఇండియాలోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆప్ జియో -ఇన్ఫర్మేటిక్స్ సైన్స్ అండ్ టెక్నాలజీ సందర్శించి అధ్యాపకులు,ట్రైనీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కేంద్ర మంత్రి డా.జితేంద్రసింగ్‌తోపాటు, సర్వే కెపాసిటి బిల్డింగ్ కమీషన్ చైర్మన్ అదిల్ జైనుల్‌బాయ్, సర్వేయర్ జనరల్ ఆఫ్ ఇండియా సునీల్‌కుమార్, అడిషనల్ సర్వేయర్ జనరల్ శ్రీనివాస్, డిప్యూటి సర్వేయర్ జనరల్స్ వరణ్‌కుమార్, పంకజ్‌మిశ్రా, టెక్నికల్ ఆఫీసర్ జి.రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి డా.జితేంద్రసింగ్ మాట్లాడుతూ నేషనల్ జియోస్పేషియల్ పాలసీ ప్రకారం జియోస్పేషియల్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఏరియాల్లో అన్‌లైన్ కోర్సులు,ఐజిఒటి కర్మయోగి ప్లాట్‌పారమ్ ద్వారా అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. జియోస్పేషియల్ స్కిల్, మరియు నాలెడ్జ్ స్టాండర్డ్స్‌ను దేశవ్యాప్తంగా పెంపొందించేందుకు ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. జియోస్పేషియల్ నిపుణుల అవసరం ఎంతో ఉందని, భౌగోళిక, అనుబంధ సాంకేతికత రంగాల్లో శిక్షణ, అభివృద్ధి విధానం మరింత మెరుగుపర్చాలని సూచించారు. జియోస్పేషియల్ సైన్స్ అండ్ టెక్నాలజీ డోమైన్‌లో ప్రత్యేక కోర్సులలో శిక్షణ అందించేందుకు ఎన్ఐజిఎస్‌టి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ అభివృద్ధి చేసేందుకు ఎన్‌జిపితో చర్చిస్తుందని తెలిపారు. ప్రభుత్వం పేర్కొన్న లక్ష్యాలను సాధించేందుకు ఎన్ఐజిఎస్‌టి పునర్నిర్మాణ ప్రకియ కొనసాగుతుందని, డిజిటల్ క్లాస్‌రూమ్‌లు, ల్యాబ్‌లు, పీల్డ్ ఇన్‌స్టుమెంట్స్, ప్రాక్టికల్ పీల్డ్‌తో సహా సౌకర్యాల అధునీకరణకు తగు చర్యలు తీసుకుంటామన్నారు. సర్వేయింగ్ వ్యాయామాలు, హాస్టల్ సౌకర్యాలు డిపార్ట్‌మెంట్ ఆప్‌ఖ సైన్స్ అండ్ టెక్నాలజీ సంస్థ అమలు చేస్తుందన్నారు. బోర్డులలో నిపుణులు ప్రీమియర్ ఇన్‌స్టిట్యూట్‌ల నుంచి ప్రముఖ సబ్జెక్ట్ నిపుణులు, పరిశ్రమల నిపుణులు, సర్వే ఆఫ్ ఇండియా అధికారులు ఉంటారని తెలిపారు. ప్రస్తుత సాంకేతికత మరియు వినియోగదారుల క్రియాత్మక అవసరాలకు అనుగుణంగా బోర్ట్ ఆఫ్ స్టడీస్ సిలబస్ మరియు కోర్సు మయాడ్యుల్‌లను సవరించిందని కేంద్ర మంత్రి డా.జితేంద్రసింగ్ పేర్కొన్నారు. ప్రభుత్వం పేర్కొన్న లక్ష్యాలను సాధించేంచేందుకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సర్వే ఆఫ్ ఇండియాలోని పలు విభాగాలను సందర్శించి అధికారులకు సూచనలు చేశారు. సర్వే ఆవరణలో కేంద్ర మంత్రి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పలువురు సర్వే ఆప్ ఇండియా ఉద్యోగులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



ఉప్పల్ సర్వే ఆఫ్ ఇండియాలోని సర్వే మ్యాపింగ్ శిక్షణా కేంద్రాన్ని పరిశీలిస్తున్న కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి డా.జితేంద్రసింగ్, సర్వేయర్ జనరల్ సునీల్‌కుమార్ తదితరులు

# ఆదివాసీల అభివృద్ధే నా వ్యక్తిగత అభీష్టం

- ఆది మహోత్సవ్‌లో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** ఆదివాసీల సర్వతోముఖా భివృద్ధి తన వ్యక్తిగత అభిమత మని తనకు వారు వ్యక్తిగతంగా ఎంతో ఆప్తులని ప్రధాని మోడీ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆదివాసిల అభ్యున్నతికి ఎన్నో పథకాలు తెచ్చిందని, అలాగే వారి ఉత్పత్తులకు కూడా డిమాండ్ పెంచే కృషి చేస్తోందన్నారు. జాతీయ గిరిజన మహో త్సవ్‌ను స్థానికంగా ఉన్న మేజర్‌ధ్యాన్‌చంద్ నేషనల్ స్టేడియంలో ఆయన ప్రారంభించి ప్రసంగించారు. గడచిన ఎనిమిది తొమ్మిదిసార్లు ఇలా ఆదివాసి మహోత్సవాలు జరిగాయని, గిరిజన జాతికి సంబంధించిన ఈ మహోత్సవ్‌ల ద్వారా వారి ఉత్పత్తులకు సైతం విశేష ప్రచారం లభించిందని అన్నారు.

గిరిజన జాతి అభివృద్ధి సంక్షేమంతోనే వ్యక్తిగత సంబందాలు మెరుగుపడతాయని, తనకు ముఖ్యంగా సెంటిమెంట్‌గా భావిస్తానని మోడీ పేర్కొన్నారు. గుజరాత్‌లోకూడా తాను తొలినాళ్లలో ఆదివాసి సోదరసోదరీమణులకు సేవలందించినట్లు గుర్తుచేసారు. ఉమర్‌గామ్‌నుంచి అంబికాజీ వరకూ వారి జీవన శైలి సంస్కృతి తనకు ఎంతో నేర్పాయని, గిరిజన జీవన శైలి సంస్కృతి సాంప్రదాయాలు వారసత్వ సంపద అని ఆయన అన్నారు.

గిరిజన ఉత్పత్తులు సాధ్యమైనంతగా ఎక్కువ మార్కెట్‌కు వెళ్లాలని, వారికి గుర్తింపు పెరిగినట్లే వారి ఉత్పత్తులకు డిమాండ్‌కూడాపెరగాలని ఆయన ఆకాంక్షించారు. ప్రస్తుతం తమ ప్రభుత్వం ఈదిశగానే కృషిచేస్తోందన్నారు. దేశంలోని విభిన్న రాష్ట్రాల్లో సుమారు మూడువేలకుపైగా వన్‌దాన్ వికాస్ కేంద్రాలు ఏర్పాటు అయ్యాయని ప్రభుత్వం సుమారు 90 అటవీ



ఉత్పత్తులకు కనీస మద్దతుధరలను కూడా ప్రకటించిందని అన్నారు. అలాగే విబిన్న రాష్ట్రాల్లో 80 లక్షలకుపైగా స్వయం సహాయక బృందాలు ఏర్పడ్డాయని వాటిలో 1.25 కోట్లమంది సభ్యులుగా ఉన్నారని, గిరిజన సోదరసోదరీమణులతోపాటు అనేకమంది తల్లులు కూడా వారి జీవితాలను బాగుచేసుకోగలిగారని అన్నారు. 21వ శతాబ్దంలో భారత్ సబ్‌కాసాథ్, సబ్‌కా వికాస్ సూత్రంతో నడుస్తోందని, ఆదిమహోత్సవ్‌కూడా ఇదే స్ఫూర్తితోనడుస్తోందన్నారు. గిరిజనాభ్యున్న తి కోసం ఇపుడు గిరిజన ఉత్పత్తులు విదేశాలకు సైతం ఎగుమతి అవుతున్నాయన్నారు. గిరిజన సమాజం స్ఫూర్తితోనే మనం ఇపుడు అటవీ ఉత్పత్తుల సంరక్షణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. గిరిజన యువతలో ఉన్న నైపుణ్యాని వెలికి తీసి గరిష్టస్థాయిలో వినియోగిం చుకోవడంతోపాటు వారిలో స్వయం సమృద్ధికోసం వృత్తినైపుణ్యం, మార్కెటింగ్ వనరులు ప్రోత్సాహం కల్పించడంద్వారా గిరిజన యువతకు కొత్త ఉపాధి అవకాశాలను కూడా కల్పిస్తున్నట్లు తెలిపారు. గిరిజన పిల్లల విద్యాభ్యాసమే తమ ప్రభుత్వానికి తొలిప్రాధాన్యతగా చెప్పారు. 2004నుంచి 2014వరకూ కేవలం 90 ఏకలవ్య స్కూళ్లు మాత్రమే ఉన్నాయని, 2014నుంచి 2022 వరకూ ఇపుడు 500కిపైగా ఏకలవ్య గిరిజనపాఠశాలలను ఏర్పాటుచేసామన్నారు. వీటిలో 400 స్కూళలో విద్యాసంవత్సరాలు ప్రారంభం అయ్యాయని, లక్షకుపైగా విద్యార్థినీ విద్యార్థులు ఈ పాఠశాలల్లో చదువుకుంటున్నారన్నారు.

# సునీల్ యాదవ్‌కు బెయిల్ ఇవ్వొద్దు

## హైకోర్టులో వివేకా సతీమణి ఇంప్లీడ్ పిటిషన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 16:** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితుడిగా ఉన్న సునీల్ యాదవ్ బెయిల్ పిటీషన్‌పై గురువారం తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. ఈ కేసులో ఏ2 నిందితుడిగా ఉన్న సునీల్ యాదవ్‌కు బెయిల్ ఇవ్వొద్దంటూ వివేకా సతీమణి సౌభాగ్యమ్మ హైకోర్టులో ఇంప్లీడ్ పిటీషన్ దాఖలు చేశారు. వివేకా హత్య కేసులో సునీల్ కీలక పాత్ర పోషించాడని,బెయిల్ ఇస్తే ఆధారాలు తారుమారు చేయడంతో పాలు సాక్షులను బెదిరిస్తారని ఆమె పిటీషన్‌లో పేర్కొన్నారు. 2019 మార్చి 15న హత్య జరిగిన రోజు నుంచి ఇప్పటి వరకు జరిగిన అనేక పరిణామాలను ఇంప్లీడ్ పిటీషన్ ద్వారా కోర్టుకు వెల్లడించారు.' వివేకా హత్య తర్వాత నిందితుల వల్ల నేను, నా కుమార్తె ఎంతో మానసిక క్షోభ అనుభవించాం, బెయిల్ ఇవ్వొద్దని ఇంప్లీడ్ పిటీషన్ వేసే హక్కు బాధితులకు ఉంటుంది' అని సౌభాగ్యమ్మ తెలిపారు. సునీల్ యాదవ్ బెయిల్ పిటీషన్‌పై విచారణను హైకోర్టు ఈనెల 27కి వాయిదా వేసింది. వివేకా హత్య కేసులో నిందితులుగా ఉన్న సునీల్ యాదవ్,ఉమాశంకర్,దేవిరెడ్డి శివశంకర్‌లు చంచల్‌గూడ జైల్లో రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు. ఏ1 గా ఉన్న ఎర్ర గంగిరెడ్డి బెయిల్‌పై బయట ఉన్నారు. మరో నిందితుడు దస్తగిరి అప్రూవర్‌గా మారాడు. నిందితులకు సంబంధించిన బెయిల్ పిటీషన్లు సైతం తెలంగాణ హైకోర్టులోనే తేల్చుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించడంతో రెండు రోజుల క్రితం సునీల్ యాదవ్ బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఈ కేసును నాంపల్లిలోని సిబిఐ కోర్టు విచారిస్తోంది.

# మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు భూకబ్జాకోరు

- వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు షర్మిల

**మహబూబాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు భూకబ్జాకోరు అని భూమి కనిపిస్తే పాగా వేస్తాడని చుట్టూ ప్రక్కల భూమి కనిపిస్తే లాక్కోవడమే ఈయన పని అని వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు షర్మిల తీవ్రస్థాయిలో ఆరోపిం చారు. మహబూబాబాద్ జిల్లాలోని తొర్రూరు డివిజన్ కేంద్రంలో గురువారం ప్రజా ప్రస్థావన సందర్భంగా జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ.. దారిలో వస్తున్న క్రమంలో ఒ పెద్దాయనను ఇక్కడి ఎమ్మెల్యే పరిస్థితి ఎంటని ప్రశ్నించగా పెరుకు మాత్రమే దయాకర్‌రావు అని కాస్త అయిన దయలేనివాడు అని అన్నాడు.దయాకర్‌రావు ఒక క్రూరమనస్థత్వం కలవాడని అన్నారు. ఇలా కనబడ్డ భూమిని లాక్కొం టూ ఇప్పటిదాకా 500ఎకరాలు పోగుచేశాడని తెలిపారన్నారు. ఈయనకు నిజంగా దయ ఉంటే పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్లు ఇంతవరకు ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. కమీషన్‌ల కోసమే ప్రాజెక్టులను ఆపిన మూర్ఖుడు ఎర్రబెల్లి అయి తీవ్రస్థాయిలో విమర్శించారు. ఎమ్మెల్యే ఆస్తులు గుర్తురులో 200ఎకరాలలో పామాయిల్ తోటలు వేశాడు. కంఠాయపాలెంలో 300ఎకరాలు, సన్నూరులో 100ఎకరాలు, పెరికవేడులో 80ఎకరాలు ఇన్ని ఆస్తులు ఎక్కడి నుండి వచ్చాయన్ని ఆమె ప్రశ్నించారు. ఎవరికి అయింది బంగారు తెలంగాణ ఒక్క బి ఆర్ఎస్ నాయకులకు మాత్రమే బంగారుతెలంగాణ అయిందని ధ్వజమెత్తారు. ప్రజాప్రస్థావన యాత్రకు వస్తే మీ పెన్షన్‌లు, దళితబందు రావని బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరి పథకాలని నువ్వు ఆపుతావ్ మీకు అధికారమధం తలకెక్కిందని అన్నారు. టిడిపిలో నువ్వు ఉన్నప్పుడు కేసీఆర్‌ని బండబూతులు తిట్టావ్ కదా ఇప్పుడు ఎలా కొమ్ముకాస్తున్నావని ఎద్దేవా చేశారు. తొర్రూరు డివిజన్‌కేంద్రంలో కనీసం 100పడకల ఆసుపత్రి కూడా ఇప్పియలేని అసమర్థుడు ఎర్రబెల్లి అని అన్నారు. ఈ మంత్రిగారు ఒ మహిళా ఎంపిడివోను పట్టుకొని బాగా ఊపుతున్నావు అన్నాడని ఇతనికి మహిళల పట్ల ఎంత గౌరవం ఉందో ఇక్కడే అర్థమవుతుందని అన్నారు. సర్పంచ్‌లు పంచాయతీ నిధులు అడిగితే లేవని ఖాళీ బీరు సీసాలు అమ్ముకొని నడపండని అన్నారు. ఐదవ తరగతి కూడా పాస్‌కాని ఎర్రబెల్లి మంత్రి ఎలా అయ్యాడని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రసమితి అనే పెరును తీసివేసి బిఆర్ఎస్ అంటే బందిపోటు రాష్ట్రంగా పెరును మార్చుకున్నారన్నారు. ఇప్పటికి ఇంకా జైతెలంగాణ అని కూడా అనలేని దుర్మార్గుడు అని అన్నారు. రాష్ట్రంలో ఫీజురియంబర్స్‌మెంట్ ఇవ్వకుండా విద్యార్థుల జీవితాలతో సిఎం కేసిఆర్ చెలగాటం ఆడుతున్నారన్నారు. కేవలం ప్రజాసమస్యలకై కోట్లాడిన పార్టీ ఉందంటే అది ఒక్క వైఎస్సార్‌సిపి పార్టీనే అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు.



గజమాలతో సత్కరిస్తున్న నాయకులు



# బండి సంజయ్, రేవంత్ తిరిగేది భూ కబ్జాల కోసమా?

## ప్రభుత్వ విప్‌లు గువ్వల బాలరాజు, రేగా కాంతారావుల విమర్శ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 16:** పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి,బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ రాష్ట్ర మంతా తిరిగేది భూ కబ్జాల కోసమేనా అని ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు ప్రశ్నించారు. వీరిద్దరి మాటలకు అడ్డూ అదుపూ లేకుండా పోయాయని మండిపడ్డారు. మరోవైపు రేవంత్‌రెడ్డి తనపై చేసిన భూఆక్రమణలు నిరూపిస్తే చౌరస్తాలో ముక్కు నేలకు రాస్తానని ప్రభుత్వ విప్ రేగా కాంతారావు స్పష్టం చేశారు. గురువారం బిఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.... బిజెపి,కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులపై నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో సిఎం కెసిఆర్ ఏ మంచిపని చేసినా బండి సంజయ్ అడ్డుపడుతున్నారని గువ్వల బాలరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని,సిఎం కెసిఆర్‌పై నోటికొచ్చినట్లు మాట్లాడితే వార్తల్లో ఉండొచ్చనే కుత్సిత బుద్ధితో వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ప్రపంచమే అబ్బురపడే రీతిలో సిఎం కెసిఆర్ యాదాద్రిని పునర్నిర్మాణం మొదలు పెట్టినప్పుడు ఎలాంటి కూతలు కూశారో... కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధికి సిఎం కెసిఆర్ కార్యాచరణ ప్రకటిస్తే కూడా అలాంటి కూతలే కూశారన్నారు. అలాంటి పవిత్ర కార్యాన్ని కూడా కెసిఆర్ బంధువుల కోసమే అని బండి సంజయ్ నీచంగా వ్యాఖ్యానించటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ చేయటం,అందుకోసం నోటిఫికేషన్లు జారీ చేయటం బిజెపి నాయకులకు రుచించటం లేదని గువ్వలబాలరాజు అన్నారు.బిఆర్ అంబేద్కర్ పేరుతో నిర్మిస్తున్న రాష్ట్ర సచివాలయాన్ని కూల్చివేస్తామన్న బండిని,బిజెపిని ప్రజలు పాతాళానికి తొక్కేస్తారని హెచ్చరించారు. అబద్దాల పునాదులపై అధికారంలోకి రావాలని బిజెపి,కాంగ్రెస్ కలలుకంటున్నాయని,అందుకే ఒకరు కూల్చివేస్తామని, మరొకరు పేల్చేస్తామని పిచ్చికూతలు కూస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారను. వీళ్లిద్దరూ ఉండాల్సింది పిచ్చాస్పత్రుల్లోనని, ఈ విషయంలో వారివారి పార్టీల నేతలు ప్రత్యేక చొరవ చూపాలని ఆయన సూచించారు. దేశం అంతా తెలంగాణ మాడల్ కావాలని కోరుకుంటున్న ఈ నేపథ్యంలో సిఎం కెసిఆర్ ఇచ్చిన అబ్‌కీ బార్ కిసాన్ సర్కార్ నినాదంపై దేశం ఆలోచిస్తున్నదని గువ్వల బాలరాజు చెప్పారు. ఓడిపోయే పార్టీలే పొత్తుల గురించి మాట్లాడతాయని,బిఆర్ఎస్ పార్టీకి ఎవరితోనూ పొత్తు పెట్టుకోవాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు.

**ఒక్కటి నిరూపించినా పోటీ చేయను: ప్రభుత్వ విప్ రేగా కాంతారావు**

తాను 300 ఎకరాలు అక్రమంగా సంపాదించానని నిరూపిస్తే మణుగూరు చౌరస్తాలో ముక్కు నేలకు రాస్తానని,లేదంటే రేవంత్‌రెడ్డి ఆ పని చేసేందుకు సిద్దంగా ఉండాలని ప్రభుత్వ విప్ రేగా కాంతారావు సవాల్ విసిరారు. రేవంత్ తనపై విడుదల చేసిన చార్జిషీట్‌లో పేర్కొన్న ఏ ఒక్కదాన్ని నిరూపించినా తాను వచ్చే ఎన్నికల్లో పోటీ చేయని తేల్చి చెప్పారు. బిజెపి,కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు ఇద్దరు తిట్ల పురాణంలో పోటీ పడుతున్నారని విమర్శించారు. తిట్లతో అధికారం రాలేమనే విషయాన్నిన తెలుసుకుంటే మంచిదని రేవంత్‌కు సూచించారు. రేవంత్ గాలి మాటలు బంద్ చేయాలని, లేదంటే పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. తాము తలచుకుంటే రేవంత్ తన నియోజకవర్గంలోనే పాదయాత్ర చేసేవాడే కాదన్నారు.

# దేశం దశదిశా మార్చేశక్తి సిఎంలు కెసిఆర్, కేజ్రీవాల్‌కే ఉంది

- నాయకులు మంచివాళ్లయితేనే రాష్ట్రం అభివృద్ధి
- రంగీలా పంజాబ్‌గా మార్చేందుకు కృషి చేస్తున్నాను: పంజాబ్ సిఎం భగవత్‌మాన్‌సింగ్



సమావేశంలో మాట్లాడుతున్న పంజాబ్ సిఎం భగవత్‌మాన్‌సింగ్

**గజ్వేల్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** దేశంలో నాయకులు మంచివాళ్ళు అయితే రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయని పంజాబ్ ముఖ్యమంత్రి భగవత్‌మాన్‌సింగ్ పేర్కొన్నారు. గురువారం గజ్వేల్ నియోజకవర్గ పర్యటనలో భాగంగా పట్టణంలోని పాండవుల చెరువును సందర్శించారు. అనంతరం రైతులతో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడారు. గజ్వేల్ నియోజకవర్గం పర్యటించడం సంతోషంగా ఉందన్నారు. ఢిల్లీలో ముఖ్యమంత్రి కేజ్రీవాల్ చేసిన పనులే సిఎం కెసిఆర్ చేపడుతున్నారన్నారు. ఢిల్లీలో ఏర్పాటుచేసిన బస్తీ దవాఖానలు తెలంగాణ రాష్ట్రంలో సైతం బస్తీ దవాఖానలు నెలకొల్పడం సంతోషంగా ఉందన్నారు. తమిళనాడు సిఎం స్టాలిన్ ఢిల్లీకి వెళ్ళి అక్కడ విద్యా వ్యవస్థ గురించి తెలుసుకొని అదే తరహాలో తమిళనాడులో రూపొందించారన్నారు. నాయకులు మంచివాళ్ళు అయితే మంచి వ్యవస్థను తీసుకురావచ్చన్నారు. పంజాబ్‌లో వ్యవసాయ వ్యవస్థ విధానం 1947 కంటే ముందు విధానమే ఉందని, కొత్త వ్యవస్థ విధానాన్ని తీసుకురావాలని అన్నారు. పంజాబ్‌లో గ్రౌండ్ వాటర్ తక్కువగా ఉంటుందని, అందుకు నూతన ఒరవడి కోసం ప్రయత్నిస్తున్నామన్నారు. రానున్న కాలానికి నీళ్ళు అవసరం అని, నీళ్ళ సేకరణ కోసం మా వద్ద ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నామన్నారు. భారతదేశానికి పంజాబ్ ఎల్లప్పుడూ అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు. పంజాబ్‌లోని కొన్ని ప్రాంతాలలో నీళ్ళు లేక రెడ్ జోన్‌గా ప్రకటించామన్నారు. అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీ ముఖ్యమంత్రి అయిన తర్వాత అభివృద్ధి చెందిందని, ఉచిత కరెంట్, విద్య, వైద్యం, ఇరిగేషన్ లాంటి కార్యక్రమాలను నిర్వహించారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సిఎం కెసిఆర్ ఎన్నో అభివృద్ధి పనులు చేశారని, శుద్ధమైన జలాలతో పాటు చిన్న చిన్న చెక్‌డ్యాల ఏర్పాటు బాగున్నాయని కితాబిచ్చారు.

**రాష్ట్రంలో రైతు ఆత్మహత్యలు లేవు: రైతు వెంకట్‌గౌడ్**

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ప్రమాణస్వీకారం చేసినప్పటి నుండి రాష్ట్రంలో రైతు ఆత్మహత్యలు లేవని, సంవత్సరానికి మూడు పంటలు పండిస్తున్నా మని గజ్వేల్ పట్టణానికి చెందిన రైతు వెంకట్‌గౌడ్ పంజాబ్ ముఖ్యమంత్రి భగవత్ మాన్‌సింగ్‌కు తెలిపారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు మిషన్ కాకతీయ పథకం తీసుకువచ్చి చెరువులో పూడికతీతతో చెరువులు నిండుకుండలా ఉన్నాయన్నారు. సిఎం కెసిఆర్ కృషితో ఎక్కడ చూసినా నీళ్ళు కనబడు తున్నాయని, త్రాగునీటికి, సాగునీటికి ఎలాంటి కష్టాలు లేవని, సిఎం కెసిఆర్ దయతో మా రాష్ట్రం సస్యశ్యామలంగా ఉందని పంజాబ్ సిఎంకు తెలిపారు.

**పంజాబ్ సిఎంకు సన్మానం**

గజ్వేల్ నియోజకవర్గ పర్యటనలో భాగంగా విచ్చేసిన పంజాబ్ సిఎం భగవత్‌మాన్‌సింగ్ గజ్వేల్ పట్టణంలోని పాండవుల చెరువును సందర్శించిన అనంతరం మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, వైస్ చైర్మన్ జకియొద్దీన్, ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్, జెడ్‌పిటిసి పంగ మల్లేశంతో పాటు ఇరిగేషన్ అధికారులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ సిఎం కెసిఆర్ చేసిన అభివృద్ధి పనులను పంజాబ్ సిఎం భగవత్‌మాన్‌సింగ్ పరిశీలించడం హర్షించదగ్గ విషయమన్నారు. సిఎం కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే ఒక రోల్‌మోడల్‌గా చేశారని, రాష్ట్రంలో సిఎం కెసిఆర్ చేసిన అభివృద్ధి పనులను, సంక్షేమ పథకాలను పంజాబ్ సిఎంకు వివరించారు. ఆయన వెంట తెలంగాణ రాష్ట్ర నీటిపారుల శాఖ కార్యదర్శి రజత్‌కుమార్‌తో పాటు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాటల చిత్రీకరణలో 'కస్టడీ'

అక్కినేని నాగచైతన్య, వెంకట్ ప్రభు క్రేజీ కాంబినేషన్‌లో రూపొందుతున్న ప్రతిష్టాత్మక తెలుగు, తమిళ చిత్రం కస్టడీ.. ప్రస్తుతం హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో చిత్రీకరణ జరుపుకుంటోంది. లీడ్ పెయిర్ నాగచైతన్య, కృతిశెట్టిపై ఒక పాటను గ్రాండ్‌గా రూపొందిస్తున్నారు. ఈ పాట చిత్రీకరణ కోసం ఏడు విభిన్నమైన భారీసెట్లు వేశారు. ఇళయరాజా , యువన్ శంకర్ రాజా కలిసి ఈచిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరిస్తున్న పాటకు శేఖర్ మాస్టర్



కొరియోగ్రఫీ అందిస్తున్నారు. సినిమాకు సంబంధించిన ప్రతి అప్‌డేట్ కు మంచి స్పందన వస్తోంది.. అరవింద్‌స్వామి విలన్‌పాత్రలో నటిస్తున్నారు ప్రియమణి పవర్‌ఫుల్ పాత్రలో కన్పించనుంది.. నాగచైతన్య కెరీర్‌లో అత్యంత ఖరీదైన చిత్రాల్లో కస్టడీ ఒకటిగా ఉంది.. శ్రీనివాస సిల్వర్‌స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాస చిట్టూరి ఈచిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. పవన్‌కుమార్ సమర్పిస్తున్నారు. ఈచిత్రం మే12న ప్రపంచ వ్యాప్తంగా విడుదలకానుంది

# 'వెయ్ దరువెయ్' టీజర్ రిలీజ్

సుప్రీం హీరో సాయిధరమ్‌తేజ్ చేతులమీదుగా 'వెయ్ దరువెయ్' టీజర్‌ను విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ఈసినిమా టీజర్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉందన్నారు సినిమా చూడాలి అని కుతూహలాన్ని రేపుతోందన్నారు. సినిమా కచ్చితంగా తెలుగులో సక్సెస్





అవ్వాలని, సాయి అన్నకు, డైరెక్టర్, ప్రొడ్యూసర్‌కు మరిన్ని అవకాశాలు రావాలని కోరుకుంటున్నానని అన్నారు. సినిమాలో పనిచేసిన వాళ్ల అందరికీ ఆల్‌ది బెస్ట్ అని అన్నారు. హీరో సాయి రామ్ శంకర్ మాట్లాడుతూ, సాంగ్స్‌కు మంచి స్పందన వచ్చిందన్నారు. కోటికి పైగా వ్యూస్ రావటం చాలా ఆనందంగా ఉందన్నారు. సినిమా చాలా బాగా వచ్చిందన్నారు. అందరికీ తప్పకుండా నచ్చుతుందని అన్నారు. రద్శకుడు నవీన్‌రెడ్డి మాట్లాడుతూ, హీరో సాయి గారు నా మీద ఉంచిన నమ్మకాన్ని జయించానని అనుకుంటున్నానని అన్నారు. ఈ అవకాశం ఇచ్చిన ప్రొడ్యూసర్ గారికి థాంక్స్ అన్నారు కార్యక్రమంలో ప్రొడ్యూసర్ దేవరాజ్, హీరో కెరీర్‌లో మంచి హిట్ అవుతుందన్నారు. ఇది మేమంతా గట్టిగా నమ్ముతున్నామన్నారు. మార్చిలో రిలీజ్ చేయటానికి ప్లాన్ చేస్తున్నామని వెల్లడించారు.




# ఈ విజయం 'రైటర్ పద్మభూషణ్'కు రాసిపెట్టుంది: నాని



రైటర్ పద్మభూషణ్ చిత్రం యూనిట్‌ను నాచురల్‌స్టార్ నాని అభినందించారు. సుహాస్ హీరోగా నటించారు. షణ్ముఖ ప్రశాంత్ దర్శకత్వం వహించారు. ఈచిత్రాన్ని ఛాయ్‌బిస్కెట్ ఫిల్మ్స్, లహరి ఫిల్మ్స్ బ్యానర్లపై అనురాగ్‌రెడ్డి, శరత్ చంద్ర, చంద్రుమనోహర్ నిర్మించారు.. ఈచిత్రం పెద్ద విజయం అందుకుంది.. స్టార్‌హీరోలు ఈచిత్రంపై ప్రశంసల జల్లు కురిపించారు. తాజాగా నాచురల్‌స్టార్ నాని , రైటర్ పద్మభూషణ్ యూనిట్‌కు అభినందనలు తెలిపారు ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ఇంతకుముందు చాలా సార్లు చెప్పానని, సుహాస్ నా ఫేవరేట యాక్టర్ అననఆనరు. ఈచిత్రం గొప్పగా ఆడుతోందన్నారు. ఇంత మంది నుంచి ప్రశంసలు వస్తున్నాయన్నారు.. చాలా ఆనందంగా ఉందన్నారు. సుహాస్‌కు అభినందనలు అని




# 'బంగారు తెలంగాణ' త్వరలో రిలీజ్

బిపిన్, రమ్య జంటగా షిరిడీ సాయి క్రియేషన్స్ పతాకంపై శ్రీమతి రమ్య సమర్పణలో సాయిచరణ్, సాయి త్రిశాంక్ నిర్మాణ సారధ్యంలో డాక్టర్ ఏవిస్వామి, డాక్టర్ ఏవీ అనురాధ కోప్రొడ్యూసర్స్‌గా బిపిన్ స్వీయ దర్శకత్వంలో రూపొందిన చిత్రం బంగారు తెలంగాణ.. సెన్సార్ పూర్తిచేసుకుంది. యు సర్టిఫికెట్ అందుకుంది. అతి త్వరలో తెలుగు రాష్ట్రాల్లో థియేటర్లలో విడుదల చేయనున్నారు. ఈసందర్భంగా



నిర్మాత, దర్శకుడు బిపిన్ మాట్లాడారు. ఫిబ్రవరి 17న పుట్టినరోజు జరుపుకుంటున్న ప్రజల మనిషి తెలంగాణ సిఎం కెసిఆర్ అని అన్నారు. బంగారు తెలంగాణ కోసం ఎంతో మంది విద్యార్థులు ఉద్యమాలు చేసి తమ ప్రాణాలను అర్పించారన్నారు. అలాగే కేసిఆర్‌గారు ఆమరణనిరాహార దీక్ష చేపట్టి ప్రాణాలకు సైతం లెక్కచేయ కుండా పోరాడారని అన్నారు. వారందరి సమష్టి కృషి కారణంగానే బంగారు తెలంగాణ సాధ్యమైందన్నారు. తెలంగాణ రాక ముందు, వచ్చిన తర్వాత విషయాలను ఈచిత్రంలో చూపించటం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేసేలా ఈచిత్రం ఉంటుందన్నారు.

# టివి రంగానికి తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుంది: మంత్రి 'తలసాని'

తెలంగాణ సిఎం కెసిఆర్ జన్మదిన వేడుకలను ఒకరోజు ముందుగానే గురువారం నాడు తెలుగు టెలివిజన్ అండ్ డిజిటల్ మీడియా టెక్నీషియన్లు, వర్కర్స్ ఫెడరేషన్ నిర్వహించింది.. యూసఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కరరెడ్డి స్టేడియంలో సిఎం కెసిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.. ఈసందర్భంగా పలు సాంస్కృతిక ప్రదర్శనలు సాయంత్రం దాకా నిర్వహించారు. టివి ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడ నాగబాల సురేష్, ప్రస్తుత ఫెడరేషన్ అధ్యక్షుడు కె.రాకేష్, జనరల్ సెక్రటరీ పి.విజయ్‌మార్, ట్రెజరర్ కె.నరేందర్‌రెడ్డి, గ్రాఫిక్స్ యూనియన్ అధ్యక్షుడ మోహన్‌రాజు, మ్యూజిక్ యూనియన్‌అధ్యక్షుడు ఖుద్దూస్, డాన్సరీ యూనియన్ అధ్యక్షుడు ఇ.రమేష్ ఇలా అన్ని యూనియన్ల తాలుకూ అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు




పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా తెలంగాణ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ విచ్చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలను గుర్తుచేస్తూ రాసిన పాట చాలా బాగుందన్నారు. రచయిత, సంగీత దర్శకులకు అభినందనలు తెలిపారు. ఈరోజుల్లో టెలివిజన్ రంగానికి ఎంతోప్రాధాన్యత ఉందని, తెలుగు భాషలోనే అధిక సంఖ్యలో సీరియల్స్ నిర్మాణం జరుగుతున్నట్టు తెలుస్తోందన్నారు. ఫెడరేషన్‌వారు టివి నగర్, టివి భవనన కావాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారని అది ఇచ్చే సందర్భం కూడ త్వరలోనే వస్తుందన్నారు. ఈ రంగంలో వేలాది మంది ఉపాధి పొందుతున్నారని, అర్హులందరికీ ఆరోగ్యశ్రీ, కల్యాణలక్ష్మి పథకాలన్నీ ఏర్పాటు చేస్తామన్నారు. టివి రంగానికి తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, తెలంగాణ ఎఫ్‌డిసి చైర్మన్ అనిల్ కూర్మాచలం, తెలంగాణ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ సముద్రాల వేణుగోపాలచారి, వివికె అధినేత విజయ్‌కుమార్, మల్కాజ్‌గిరి ఎమ్మెల్మే మైనంపల్లి హనుమంతరావు, ఎమ్మెల్సీ పురాణం సతీష్ పాల్గొన్నారు

**తమిళచిత్రం 96లో తనదైన నటనలో ఆకట్టుకున్న గౌరి జి.కిషన్ తర్వాత జాను అనే చిత్రంలో నటించి మెప్పించింది.. ఇపుడామె హీరోయిన్‌గా నటించిన తొలి తెలుగు చిత్రం 'శ్రీదేవి శోభన్‌బాబు'.. సంతోష్ శోభన్ హీరోగా నటిస్తున్నారు. ప్రశాంత్‌కుమార్‌దిమ్మల దర్శకత్వం వహిస్తున్నారు. గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై ఈచిత్రాన్ని సుస్మిత కొణిదెల , విష్ణుప్రసాద్ నిర్మిస్తున్నారు.. ఈసినిమాను ఫిబ్రవరి 18న విడుదల చేస్తున్నారు. ఈనేపథ్యంలో హీరోయిన్ గౌరి.జి.కిషన్ మీడియాతో మాట్లాడారు. ఆమె మాటల్లోనే..**



# అందుకే అన్నీ తెలుసుకుంటున్నా

vaartha.com

2018లో 96తో కెరీర్ స్టార్ట్ చేశా.. అపుడు నేను 12 చదువుతునాన. నా బోర్డ్ ఎగ్జామ్స్ జరుగుతున్నపుడు 98 కోసం ఆర్టిస్టులు కావాలని ఆడిషన్స్ పోస్టర్ కన్పించింది.. నేనెపుడూ నటిగా అవ్వాలని అనుకోలేదు. కానీ ఆడిషన్ గురించి వినగానే మా పేరెంట్స్ చాలా సపోర్ట్‌చేశారు. బేసిగ్గా నేను ట్రెయిన్డ్ భరతనాట్యం డ్యాన్సర్‌ని. నాకు స్టేజ్‌మీద ఉపయోగ పడుతుందని అన్పిస్తే ఆడిషన్స్‌కు వెళ్లమని మా వాళ్లు చెప్పారు. అలాగే ఆడిషన్స్‌కు వెళ్లాను. అది వన్ ఇయర్ ప్రాసెస్ అయింది.. ఒకసారి ఆడిషన్ ఇచ్చాక ఇంకో నాలుగు రౌండ్స్ ఉన్నాయని అన్నారు. వెళ్లాను.. నిజానికి త్రిష చాలా టాల్‌గా ఉంటుంది.. అమె లుక్ ఎలా ఉంటుంది? ఈ అమ్మాయి ఆ లుక్‌కి మ్యాచ్ అవుతుందా. అనే విషయాలు గురించి మాట్లాడారు. అలా 96 మొదలైంది. శ్రీదేవి శోభన్‌బాబు సినిమా పక్కా కమర్షియల్ మూవీ.. ఇందులోనాది చాలా వైవిధ్యమైన పాత్ర. నాపాత్ర చాలా బావుంటుంది. 96లో చేసిన జాను పాత్ర తమిళ సినిమాలోనిదే అయినా.. తెలుగు రాష్ట్రాల్లో చాలా మంచి స్పందన వచ్చింది. ఈచిత్రంలో నా క్యారెక్టర్ అర్బన్ గర్ల్, మోడ్రన్‌గా ఉంటుంది. వైవిధ్య మైన జానుని చూస్తారు. ఫ్యామిలీ అంతా కలిసి చూసి ఎంజాయ్ చేసే సినిమా ఇది. నాకు మలయాళం చదవటానికి, రాయటానికి వచ్చు.. తమిళం ఇపుడు నేర్చుకుంటున్నా. భాష తెలిస్తే నటిగా ఎంతైనా ప్రూవ్ చేసుకోవచ్చు. ఏదైనా బయోపిక్ చేయాలన్నా, ఇంకేమన్నా చేయాలన్నా నేను రెడీగా ఉండాలి. అందుకే నేను అన్నీ నేర్చుకుంటున్నా.. స్క్రీన్ రైటింగ్ కోర్సు కూడ చేశా. కొన్ని ఇష్యూస్ గురించి ఓపెన్‌గా మాట్లాడగా.. మిలియన్ ఫాలోయర్లు ఉన్నపుడు నువ్వేం షేర్ చేయట్లేదని చాలా మంది అడిగారు. అలాంటిపుడు మా అంకుల్ నాకు కొన్ని విషయాల గురించి చెప్పారు. సోషల్‌మీడియాను ప్రెషర్‌గా తీసుకోను.. కానీ స్ట్రాంగ్‌గా ఏదైనా అన్పిస్తే దాని గురించి చెప్పమని అన్నారు. నేను ప్రస్తుతం దాన్ని అర్థం చేసుకోవటానికి ట్రై చేస్తున్నా. రామ్‌చరణ్ నా ఫేవరేట్ హీరో..

# తలకు రంగు వేసే ముందు..



**ఈ రోజుల్లో చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ జుట్టుకి రంగు వేసేవాళ్లే. కొందరు ట్రెండ్ అంటే, మరికొందరు తెల్లబడిన వెంట్రుకలు నల్లగా కనిపించేందుకు.. అయితే ఎలా వేసుకున్నా.. ఈ నియమాలు మరిచకపోవద్దు.**

❖. రంగు కొనేటప్పుడే అమ్మోనియా, సల్ఫేట్ ఫ్రీ, కలర్ సేఫ్ రకాలను కొనడం వల్ల.. ఆరోగ్య సమస్యలకు దూరంగా ఉండొచ్చు. అలానే రంగు వేసుకోవడానికి ముందే, చెవి వెనక కొద్దిగా ప్యాచ్ టెస్ట్ చేయాలి. కళ్లు మండినా, ఇతరత్రా అలర్జీలూ, తలనొప్పి వంటివి వచ్చినా నిర్లక్ష్యం చేయొద్దు. వెంటనే డాక్టరు దగ్గరకు వెళ్లండి. ఆ ఉత్పత్తిని వాడటం మానేయండి.

❖ జుట్టుకి కలరింగ్ చేయాలనుకున్నప్పుడు.. అది వేసుకోవడానికి వారం పదిరోజుల ముందు నుంచే. తలకి ఏ ఇతర రసాయనిక ఉత్పత్తులనూ వాడకపోవడమే మంచిది. మూడు రోజుల ముందు జుట్టుకి నాణ్యమైన కండిషనర్ పెట్టి తలస్నానం చేయాలి. ఆ తర్వాతే రంగు వేయాలి. ఇలా చేస్తే జుట్టుకు రంగు చక్కగా పట్టుకుని ఆరోగ్యంగా కనిపిస్తుంది. అదే పిచులా పొడిబారిన జుట్టుకు రంగు వేయడం వల్ల చూడ్డానికి ఏ మాత్రం బాగుండదు. అసహజంగానూ అనిపిస్తుంది.

❖ రంగువేసుకున్న మరుసటి రోజే తలస్నానం చేసేయకూడదు. కనీసం రెండు రోజులు ఆగి తలస్నానం చేస్తే రంగు జుట్టు కుదుళ్లకి పట్టుకుంటుంది. స్నానం చేసే నీళ్లలో ఉండే క్లోరిన్, కాల్షియం వంటి ఖనిజాలు తలపై చేరిప్పుడు అవి రంగులోని రసాయనాలతో చర్య జరిపి విచిత్రమైన రంగులోకి మారుతుంటాయి. వీలైనంత వరకూ తలస్నానాలు తగ్గించుకోవడం లేదా మంచి నీటితో స్నానం చేయడం ఇందుకు పరిష్కారం.

❖ తలకి రంగు వేసుకున్న తర్వాత మరీ వేడి నీళ్లతో స్నానం చేయడం వల్ల రంగు వేసిన ఫలితం ఉండదు. ఎందుకంటే వేడి నీళ్ల మాడులోని వెంట్రుకల కుదుళ్లని తెరుచుకునేట్టు చేస్తాయి. రంగూ త్వరగా వెలిసిపోతుంది. బదులుగా గోరువెచ్చని నీళ్లతో స్నానం చేయాలి. ❑

# రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపేలా కృషి..

**'ఎన్నో సవాళ్లతో కూడిన వృత్తిలో నిలబడగలిగానంటే భగవంతుడిపై ఉన్న నమ్మకం ప్రేమ.. అవి ప్రసాదించిన శక్తి ద్వారానే అని నా నమ్మకం. మనం నేర్చుకున్నది పది మందికి పంచగలిగతేనే మన ఉనికి సార్థకమవుతుందని విశ్వసిస్తా. నా మూడు దశాబ్దాలకు పైగా అనుభవాన్ని అందరికీ పంచుతూ..**

తెలంగాణ రాష్ట్ర మొట్టమొదటి మహిళా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగానికి దిశానిర్దేశం చేస్తా. రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపేలా కృషి చేస్తా' అంటున్నారు శాంతి. 'మహిళలు తమ గుర్తింపుకోసం ప్రయత్నించడం, తమకోసం సమయం కేటాయించుకోవడం తప్పనిసరిగా అలవాటు చేసుకోవాలి. భర్త కోసమో, పిల్లల కోసమో.. అవసరం ఉన్నా లేకున్నా త్యాగాలు చేయడం మహిళలకు అలవాటు. దాని మానుకోవాలి. అలా ప్రతిసారీ చేస్తూ పోతుంటే., కుటుంబంలో వారి స్థానం వెనకే' అన్న సలహాను ఇస్తున్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి.. రాష్ట్రంలోనే అత్యున్నత కార్యనిర్వాహక పదవి! దేశంలోని 28 రాష్ట్రాల్లో అయిదింటిలోనే మహిళలు ఈ హోదాలో ఉన్నారు. తెలంగాణ తొలి మహిళా సిఎస్‌గా వారి సరసన శాంతికుమారి కూడా చేరారు.

మెరైన్ బయాలజీలో పిజి, అమెరికాలో ఎంబిఎ పూర్తిచేసిన శాంతికుమారి ప్రజాసేవలోకి రావాలనుకున్నారు. అందుకోసం ఎంతో శ్రమించి ఐఎఎస్ సాధించారు. అప్పటికి ఆవిడ వయసు 24 ఏళ్లే! మొదటి ప్రయత్నంలోనే లక్ష్యాన్ని చేరుకున్నావిడ ఎక్కడ పనిచేసినా తన ముద్ర కనబరిచారు. సహాయ కలెక్టర్‌గా క్షేత్ర పర్యటనలతో ప్రజల జీవనాన్ని దగ్గరగా గమనించారు. సాయానికి చేయందించే ఆవిడ.. అన్యాయాన్ని సహించలేరు. మెదక్, నిజామాబాద్ జిల్లాల్లో సంయుక్త కలెక్టర్‌గా బియ్యం అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపి, రేషన్ దుకాణాలు సమర్థంగా నడిచేలా చేశారు. తర్వాత మెదక్ కలెక్టర్‌గానే కాదు.. విద్య, వైద్య, ఆరోగ్య రంగాలు, నైపుణ్యాభివృద్ధి, అటవీ శాఖల్లో 34 ఏళ్లపాటు భిన్న బాధ్యతలు నిర్వర్తించి వాటిని అభివృద్ధి మార్గంలో నడిపారు శాంతి. ఆ పనితీరుకే గుర్తింపుగా ఇప్పుడీ పదవి దక్కింది. ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమాల్లో రెండేళ్లు పనిచేసిన ఆవిడ.. పేదరిక నిర్మూలన, సమ్మిళిత అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణలకు కృషి చేశారు. ఆవిడ పనితీరును గమనించిన తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్.. సిఎం కార్యలయంలో శాంతికుమారి ఆధ్వర్యంలో పారిశ్రామిక ఛేదక విభాగం (ఛేజింగ్ సెల్)ను ఏర్పాటు చేశారు. ఆ నమ్మకాన్ని నిజం చేస్తూ దేశ, విదేశాల పారిశ్రామికవేత్తలతో సంప్రదింపులు, ప్రభుత్వ రాయితీలు, సౌకర్యాలు, రాష్ట్ర వనరుల గురించి అవగాహన కల్పించడంలో విజయం సాధించారు. నాలుగేళ్లలో పెట్టుబడుల సమీకరణలో దేశంలోనే తెలంగాణ అగ్ర స్థానంలో నిలవడంలో ప్రధాన పాత్ర పోషించారు. ఏ పదవిలో ఉన్నా వైద్యం, ఆరోగ్యం



ఆవిడకు బాగా ఇష్టమైన సబ్జెక్టులు, అందుకే వైద్య, ఆరోగ్య శాఖలో వ్యాధుల నియంత్రణకు పాటు పడ్డారు. ఆటవీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా రాష్ట్రంలో అటవీ సంరక్షణకు ఎనలేని కృషి చేశారు. తెలంగాణ ప్రభుత్వం పోడు భూములకు పట్టాల అంశంపై చేపట్టిన అధ్యయనంలోనూ శాంతికుమారిది కీలకపాత్రే. ❑

# ప్రేమను ఇచ్చిపుచ్చుకోవాలి!

**మొక్కకు నిత్యం నీరెంత అవసరమో.. బంధం శాశ్వతం కావాలంటే ప్రతిరోజూ భాగస్వామికి ప్రేమను అందించడం అంతే అవసరమంటారు నిపుణులు. ఒకరికొకరు ప్రేమను ఇచ్చిపుచ్చుకుంటూనే ఆ బంధం శాశ్వతమవుతుందని చెబుతున్నారు.**



◗ ప్రేమ ఉండటంవల్లే భాగస్వామి అవసరాలన్నీ తీరుస్తున్నాం కదా అనుకోకూడదు. మనసులోని ప్రేమను వారికి మాటల్లో చెప్పాలి. వారికి ఆ అను భూతిని కలిగించాలి. మృదువుగా మాట్లాడుతూ, భాగస్వామితో ఆలోచనలను పంచుకోవాలి. వారికి అన్నీ సమకూర్చడమే కాదు, ఏం కావాలో అడగాలి. వారి అవసరాలను తీరిస్తే అవతలివారి మనసులో స్థానం మరింత పదిలమవుతుంది.

**ప్రేమించి..** దంపతుల మధ్య ప్రేమను ఇచ్చిపుచ్చు కోవడం లోనే అసలైన బంధం దాగుంది. ఎదుటివారి మాలను విమర్శనాత్మ కంగా కాకుండా సానుకూలంగా చూడాలి. వారి అభిప్రాయాన్ని చులకనగా తీసుకోకుండా గౌరవించగలగాలి. అప్పుడే అవతలి వ్యక్తి మనసులో ప్రేమ మరింత పెరుగుతుంది. ఎదుటివారి ఆశయం, లక్ష్యం నెరవేర్చు కోవడంలో చేయందించాలి. అలా ఇరువురి ఆలోచనలు కలిస్తే మనసు కూడా ఒకటివుతుంది. ఇద్దరూ ఒకే మార్గంలో అడుగులు వేయగలిగితే భార్యాభర్తల మనసులూ.. ప్రేమబంధంతో పెనవేసుకుంటాయి. ❑

# నల్ల మిరియాలతో ప్రయోజనాలెన్నో..

పాలల్లో కాసిని మిరియాలు వేసుకుంటే.. జలుబు పరార్! మిరియాల చారు రుచినే కాదు..రోగనిరోధక శక్తినీ అందిస్తుంది. సుగంధ ద్రవ్యాల్లో రారాజుగా పిలుచుకునే నల్ల మిరియాల ప్రయోజనాలు మరిన్ని..

◗ వీటిల్లో యాంటీ ఆక్సిడెంట్లతో పాటు విటమిన్-ఎ, సి పుష్కలంగా ఉంటాయి. ఇవే మనలో వ్యాధినిరోధక శక్తిని పెంచుతాయి.

◗ 15 మిరియపు గింజలు, రెండు లవంగాలు, ఒక వెల్లుల్ని రెబ్బ తీసుకుని వాటిని దంచి వేణ్నీళ్లలో కాచి కొంచెం కొంచెంగా పుచ్చుకుంటే ఆయాసం, గొంతునొప్పి తగ్గుతుంది. కఫ హారంగా ఉంటుంది. 3. నాలుగు మిరియాలని కచ్చాపచ్చాగా దంచి తేనెతో కలిపి తమలపాకులో పెట్టి పుచ్చుకుంటే జ్వర తీవ్రత తగ్గుతుంది. ◗ మిరియాలు కాలేయాన్ని శుద్ధిచేసి దాని పనితీరును మెరుగుపరుస్తాయి. ఫ్యాటీ లివర్‌ని అదుపులో ఉంచుతాయి.

**ఇన్‌ఫెక్షన్లపై పోరాటం....** మిరియాల్లో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు అధికంగా ఉంటాయి. కొన్ని అధ్యయనాల ప్రకారం.. మిరియాల్లోని పెప్పరైన్‌కి రోగాలకు కారణమయ్యే క్రిములను లార్వా దశలోనే అంతమొందించే శక్తి ఉందని తేలింది.

◗. పేగులను శుభ్రపరిచి జీర్ణసంబంధ సమస్యలను నివారిస్తాయి. పొట్ట, పేగుల్లోని అదనపు గాలిని తొలగిస్తాయి.

◗ మిరియాలు జీర్ణక్రియను వేగవంతం చేస్తాయి. ఇవి రుచి మొగ్గలను ఉత్తేజితం చేయడం వల్ల జీర్ణప్రక్రియ వేగంగా జరుగుతుంది.

◗. భోజనంలో పావుచెంచా వాము, రెండుమూడు మిరియాలు, నెయ్యి, ఉప్పుతో కలిపి మొదటిముద్ద తింటే అజీర్ణం తగ్గుతుంది.

◗ పాలల్లో మిరియాలపొడి, పసుపు, శొంఠి వేసుకుని నిద్రపోయే ముందు తాగితే ఊపిరితిత్తుల సమస్యలు ఉండవు.



**మిరియాల టీ..కావాల్సినవి:** నీళ్లు-రెండు కప్పులు, మిరియాల పొడి-టీస్పూన్, తేనె-టుబుల్ స్పూన్, నిమ్మరసం-టీస్పూన్ సన్నగా తురిమిన అల్లం-టీస్పూన్, పసుపు-కొద్దిగా.

**తయారీ :** గిన్నెలో నీళ్లు పోసి బాగా మరిగించాలి. వీటిలోమిరియాల పొడి, అల్లం తురుము, తేనె, పసుపు, నిమ్మరసం అన్నీ వేసి అయిదు నిమిషాల పాటు మూత పెట్టి అలాగే ఉంచాలి. తర్వాత వడపోసి వేడివేడిగా తాగాలి. ❑

# పరమ పవిత్రం

**మాఘమాసం** బహుళ చతుర్దశినాడు మహాశివరాత్రి పర్వదినాన్ని భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. శివునికి చతుర్థి తిథి పూజలు అత్యంత ప్రీతికరం. శ్రీ మహావిష్ణువు. బ్రహ్మదేవుడు మధ్య సంభవించిన కలహాన్ని అంతం చేయడానికి పరమేశ్వరుడు మెట్టమొదట లింగరూపం ధరించింది శివరాత్రినాడేనని మన పురాణాలు చెబుతున్నాయి.ఈ రోజు త్రినేత్రుని దివ్వరూపం కోటి కాంతులై ప్రజ్వరిల్లుతుంది. లింగోద్భవం సమయంలో శివారాధనకు అత్యంత ప్రాధాన్యత నివ్వడం జరిగింది. శివరాత్రి అంటే మంగళకరమైన రాత్రి. ఈ శుభకరమైన శివరాత్రి రోజున శివపార్వతులు కైలాసంలో ఆనంద తాండవం చేసే శుభ సమయాన కోరిన కోరికలు నెరవేరి సుఖసంతోషాలు కలుగుతాయని నమ్ముతారు. ఈ రోజున పవిత్ర స్నానాలు, అభిషేకాలు, ఉపవాసం ఉంటూ జాగారం చేస్తే పరమేశ్వరుని అనుగ్రహం కలుగుతుందని భక్తులనమ్మకం. త్రిపురాసుర సంహారార్థమై శివుడు చేసిన ఘోర తపస్సు కరణంగా ఆయన కంటి నుండి ఉద్భవించిన నీరు భూమిపై పడి రుద్రాక్షాలుగా అవతరించాయని చెబుతారు. వీటిని ధరించడం వల్ల అనేక శుభాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం.

పార్వతీదేవి స్వేదం నుండి వుద్భవించిన బిల్వ వృక్షాలు కూడా శివునికి ఎంతో ప్రీతికరమైనవి. అనుగ్రహప్రదాత, మంగళ స్వరూపుడయిన పరమేశ్వరుడులో పురుషుడి శక్తి సగం, ఆయన సతీమణి పార్వతీ దేవి శక్తి సగం సమ్మేళతంగా ఉంటుంది. సమస్త చరాచర ప్రపంచం శక్తిరూపంతోనే ఏర్పడింది కాబట్టి శక్తి రూపం లేకుండా శివుడు ఏమీ చేయలేడు. అందుకే స్త్రీ, పురుషుడు కలిసి ఒకే రూపంగా ఏర్పడితేనే ఏదైనా సాధ్యమవుతుంది. ఈ విషయాన్ని మనకు తెలియచేయడానికి శివుడు అర్ధనారీశ్వర రూపాన్ని ధరించాడు.ఒకరు ఎక్కువ,మరొకరు తక్కువ కాదని స్త్రీ, పురుషులిద్దరూ సమానమేనని తెలియజెప్పాడు. 'ఓం నమశ్శివాయ' ఈ పంచాక్షరీ మంత్రం పరబ్రహ్మమయం. ఈ మంత్ర మహిమ గురించి ఈశ్వరుడే స్వయంగా చెప్పాడని మన పురాణాలు చెబుతున్నాయి. ఈ మంత్రం పలికినవారికి ఎంత ఫలం కలుగుతుందో, విన్న వారికి కూడా అంతే ఫలితం కలుగుతుందని, తెలిసీతెలియక చేసిన పాపాలు, దోషాలు తొలగిపోయి సుఖాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. అనుక్షణం 'ఓం నమశ్శివాయ' అనే శివపంచాక్షరి మంత్రాన్ని పటిస్తూ, మనసును పవిత్రంగా ప్రశాంతంగా ఉంచుకోవాలి. ఈ పర్వదినాన శివాలయాల్లో లోకకల్యాణార్థం పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం వేడుకగా నిర్వహిస్తారు. కన్నుల పండుగగా సాగే శివపార్వతుల కళ్యాణోత్సవం సర్వ మంగళకరమని భావిస్తారు.శివార్చన, ఉపవాసం, జాగారం శివరాత్రినాడు చేయాల్సిన ముఖ్య మైన మూడు విధులు. భక్తి శ్రద్ధలతో నిర్మలమైన మనస్సుతో శివతత్వాన్ని అర్థం చేసుకొంటే మనిషిలో మానవత్వం పరిమళిస్తుంది. ఈ శివరాత్రి పర్వ దినాన ప్రజలందరికి పరమేశ్వరుడు అనుగ్రహం లభించాలని కోరుకుందాం.

**- కాయల నాగేంద్ర**

ఆధ్యాత్మికం

# ఇవి ఎక్కువ కాలం మన్నాలంటే..



● వివిధ పదార్థాల్ని కట్ చేయడానికి ఉపయోగించిన కత్తుల్ని ఊరికే అలా పైపైన నీటితో కడిగేస్తుంటారు చాలామంది. కానీ దీనివల్ల ఆయా పదార్థాల అవశేషాలు పూర్తిగా తొలగిపోక.. క్రమంగా దానిపై తుప్పు వచ్చే అవకాశాలున్నాయి. అంతేకాదు.. వాటిపై బ్యాక్టీరియా పెరిగిపోయి.. అది ఇతర పదార్థాలకూ వ్యాపించే ప్రమాదం ఎక్కువని ఓ అధ్యయనంలో కూడా తేలింది. అందుకే ఉపయోగించిన ప్రతిసారీ కత్తుల్ని డిష్‌వాష్ సోప్‌తో శుభ్రం చేసి, పొడిగా తుడిచి, విడిగా భద్రపరచాలి. ● ఈ మధ్య డిష్‌వాషర్ల వాడకం పెరిగిపోయింది. అయితే ఈ క్రమంలో కొంతమంది కత్తుల్ని కూడా ఇందులోనే వేస్తుంటారు. ఇలా చేయడం వల్ల కత్తులు పదును కోల్పోవడంతో పాటు డ్యామేజ్ కూడా కావచ్చు. అందుకే వాటిని చేత్తోనే శుభ్రం చేయడం మంచిది.



● కత్తులు బాగా శుభ్రపడతాయన్న ఉద్దేశంతో కొందరు బ్లీచ్, నిమ్మకాయతో రుద్దుతుంటారు. అయితే అవి శుభ్రపడడం మాట అటుంచితే ఈ పదార్థాలు కత్తుల్ని త్వరగా తుప్పు పట్టేలా చేస్తాయట. ● అలాగే ఈ క్రమంలో స్క్రబ్బర్‌ని ఉపయోగించకూడదు. ఎందుకంటే ఆ గరుకుదనం వల్ల కత్తుల బ్లేడ్స్ పదును కోల్పోయే అవకాశాలున్నాయి. అంతేకాదు. కత్తుల్ని శుభ్రం చేసే క్రమంలో చేతులు, వేళ్లకు గాయాలు కాకుండా ఉండాలంటే 'కట్ రెసిస్టెంట్ కిచెన్ గ్లోవ్స్' ప్రస్తుతం మార్కెట్లో దొరుకుతున్నాయి.

●రోజువారీ హడావిడిలో కత్తుల్ని గిన్నెల మధ్యలో, ఏదో ఒక పాత్రలోనో పడేసే వారూ లేకపోలేదు. అయితే అలా చేస్తే దానికుండే పదునైన ఎడ్జ్ వల్ల ఇతర పాత్రలపై గీతలు పడడంతో పాటు కత్తుల షార్ప్‌నెస్ కూడా తగ్గుతుందట. అందుకే కిచెన్ కత్తుల్ని ప్రత్యేకమైన స్టాండ్‌లో మాత్రమే భద్రపరచాలి. ● కిచెన్ కతుల్ని ఎప్పటికప్పుడు పదు నెక్కించడం కూడా మర్చిపోవద్దు. ఇందుకోసం మార్కెట్లో విభిన్న రకాల నైఫ్ షార్ప్‌నర్స్ కూడా అందుబాటులో ఉన్నాయి. వాటిలో మీకు నచ్చింది ఇంటికి తెచ్చుకుంటే బయటికి వెళ్లే అవసరం లేకుండా ఎప్పుడంటే అప్పుడు కత్తుల్ని సాన పెట్టుకోవచ్చు.

● కాయగూరలు, పండ్లు, వంటివి కట్ చేసే క్రమంలో చాలామంది ప్లాస్టిక్ చాపింగ్ బోర్డులు ఉపయోగిస్తుంటారు. కానీ వీటికి బదులుగా చెక్కతో చేసిన చాపింగ్ బోర్డుల్ని వాడితే ఇటు ఆరోగ్యానికి నష్టం జరగదు. అటు కత్తి పదును కోల్పోకుండా ఎక్కువ కాలం మన్నుతుంది. ఎందుకంటే చెక్క కంటే ప్లాస్టిక్ మరింత గట్టి ఉపరితలాన్ని కలిగి ఉంటుంది. కాబట్టి కత్తి పదును తగ్గే అవకాశాలు ఎక్కువ.

●కత్తుల్ని నీటిలో ఎక్కువసేపు ఉంచినా తుప్పు పట్టే అవకాశం ఉంది. కాబట్టి కడిగిన వెంటనే పొడి క్లాత్‌తో తుడిచి నైఫ్ స్టాండ్‌లో అమర్చాలి. అలాగే అప్పుడప్పుడూ కాస్త వంట నూనెను కత్తి బ్లేడ్స్‌పై పూస్తే అవి తుప్పు పట్టకుండా జాగ్రత్త పడచ్చు. ● మాంసం కట్ చేయడానికి చెక్కతో చేసిన చాపింగ్ బోర్డులు ఉపయోగించడం వల్ల వాటిని శుభ్రపరచడం సులువవుతుంది. అలాగే హానికారక బ్యాక్టీరియా కూడా ఇతర పదార్థాలకు విస్తరించకుండా జాగ్రత్త పడచ్చు. ❑

## చెలిచిట్కా



వాడిన కాఫీ పొడిని ఎండబెట్టి దానికిపాత్రలు శుభ్రపరిచే పొడిని కలిపి తోమితే గిన్నెల జిడ్డు త్వరగా వదులుతుంది. ❑

# పెరుగు బాగా తోడుకోవాలంటే..

**కొవ్వు తీయని పాలను** తోడుపెట్టుకుంటే పెరుగు చిక్కగా, రుచిగా వస్తుంది. తోడు పెట్టేటప్పుడు పాలు మరీ చల్లగా, మరీ వేడిగా కాకుండా గోరువెచ్చగా ఉండేట్టు జాగ్రత్తపడాలి. పాలల్లో పెరుగుని కలిపి అలాగే వదిలేయూడదు. ఒక గిన్నెలో ంచి మరో గిన్నెలోకి తోడు పూర్తిగా కలిసేటట్లు తప్పనిసరిగా నురుగు వచ్చేవరకూ అటూఇటూ నాలుగైదు సార్లు అనాలి. ఇలా అయితేనే గట్టి తోడుకుంటుంది.

తోడుకోసం పుల్లని పెరుగుని వాడొద్దు. స్టీలు గిన్నెల్లో కన్నా మట్టి పాత్రల్లో



అయితే పెరుగు కమ్మగా రుచిగా వస్తుంది. మాడిపోయిన పాలని వాడితే పెరుగు వాసన వస్తుంది. తినలేం. అలాగే తోడు పెట్టాక ఒక ఎండుమిర్చి వేసినా పెరుగు గట్టిగా వస్తుంది. ❑

# అభిప్రాయాలను తప్పక చెప్పాలి !

**మిగతా సమయాల్లో ఎంత స్నేహంగా ఉన్నా.. ఆఫీసుల్లో మీటింగ్ సమయంలో మాత్రం సభ్యుల మధ్య విభేదాలు వస్తుంటాయి. ఒకరి ఆలోచనను మరొకరు వ్యతిరేకించడమే ఇందుకు కారణం. అలాగని అభిప్రాయాలను చెప్పకుండా ఉంటే మనకే నష్టం. మరెలాగంటారా?**

● ఎవరైనా సానుకూల దృక్పథంతోనే ఆలోచన పంచుకుంటారు. అవునా! అంటే వాళ్లూ మీలాగే ప్రాజెక్టు ముందుకు తీసుకెళ్లాలన్న ఉద్దేశంతోనే ఉంటారు. కాకపోతే మీ కోణం వాళ్లకి తట్టుండదు. కాబట్టి, నిందించినట్లుగా, ఆ మాత్రం తెలియదా అన్న ధోరణిలో మాట్లాడకూడదు. కచ్చితంగా బెడిసి కొడుతుందన్నట్లుగా చెబితే అవతలివాళ్లకే అవమానంగా అనిపిస్తుంది. దీంతో గొడవ ప్రారంభమవుతుంది. లోపాలను సానుకూలంగానే ఎలా చెప్పొచ్చో చూడండి. వాళ్లూ అర్థం చేసుకుంటారు.

● ఇలాంటిచోట అనుభవం మొదట ప్రస్తావనకి వస్తుంది. 'నీ అనుభవం ఎంత నాకు చెప్పడానికి' అని అవతలివారన్నా.. 'ఇన్నేళ్ల అనుభవం ఉంది నాకు తెలియదా' అని మీరన్నా పొరపాటే. మీ అభిప్రాయాన్ని మీరెలా నమ్ముతున్నారో.. అవతలి వారూ అంతేనని గుర్తుంచుకోవాలి. వారు కోపగించుకుంటే మీరూ అదే దారిలోకి వెళ్లొద్దు. మీ ఆలోచన సబబే.. కానీ.. ఫలానా విషయంలో ఇంకాస్త ఆలోచించాలి అనిపించింది. తప్పనిపిస్తే వదిలేయండి' అని ముగించడం మేలు. దృష్టి మీ పాయింట్ చెప్పడంపైనే ఉండాలి.



● ఆఫీసులో అందరూ అందరికీ నచ్చాలని లేదు. నిజంగానే భిన్నాభిప్రాయాలు ఏర్పడితే సరే! వ్యక్తి నచ్చక వాళ్ల ఆలోచనని వ్యతిరేకించొద్దు. ముందు వాళ్లు చెప్పేది సానుకూలంగా వినండి నిజంగానే వ్యతిరేకించాలా అని మిమ్మల్ని మీరు ప్రశ్నించు కోండి. సొంత ఫీలింగ్ ప్రభావం చూపట్లేదు అన్నాకే మాట్లాడండి. అలాగే కొద్దిపాటి మార్పులతో ఆలోచనను ముందుకు తీసుకోవచ్చా. సూచించండి. అవతలి వ్యక్తిని ప్రత్యర్థిగా.. మీకన్నా ముందుకెళ్లిపోతున్నాడని భావించనక్కర్లేదు. వ్యక్తిగతానికి,పనికీ తేడా చూపించేవాళ్లే దూసుకెళ్లగలుగుతారు. ❑




# ఢిల్లీ స్టేడియంలో ఢీ అంటే ఢీ

## ఆసీస్ వర్సెస్ భారత్ నేడు రెండో టెస్ట్‌మ్యాచ్

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియాతో రెండో టెస్టు కోసం భారత్ సిద్ధం అయింది. నాలుగు టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో 1:0తో ఆధిక్యంలోఉన్న భారత్ రెండో టెస్టులోనూ విజయం సాధించేపట్టుదలతో ఉంది. ఇప్పటికే టెస్టుల్లో అగ్రస్థానానికి చేరువగా వచ్చినభారత్ తొలిస్థానం దక్కించుకోవాలంటే ఈ విక్టరీ ఎంతోకీలకం. ఈక్రమంలో ఢిల్లీ వేదికగా జరిగే మ్యాచ్‌ల్లో పలు రికార్డులు సొంతంచేసుకునే ఛాన్స్ ఉంది. ఐదేళ్ల తర్వాత ఢిల్లీలోని అరుణ్‌జైట్లీ స్టేడియంలో టెస్టుమ్యాచ్‌జరుగుతోంది. చివరిసారి గెలిచిన ఆసీస్ ఇప్పటివరకూ మరొక విజయం సాధించలేకపోయింది. ఛతేశ్వర్‌పుజారా, రవీంద్రజడేజా, అక్షర్‌పేటల్, అశ్విన్, నాథన్ లయన్, స్టీవ్‌స్మిత్‌లు అరుదైన ఘనతలను తమ ఖాతాలో వేసుకునేందుకు ఢిల్లీ స్టేడియం వేదిక అవుతోంది. జడేజా ఒక్క వికెట్‌తీస్తే టెస్టుల్లో 250 మార్క్‌ను చేరుకుంటాడు. 2500 పరుగులు, 250 టికెట్లు తీసిన రెండో వేగవంతమైన క్రికెటర్‌గా రికార్డుసాధిస్తాడు. ఇక మరో రెండు వికెట్లు తీస్తే అక్షర్‌పటేల్ ఫేరిట కూడా ఒకరికార్డు ఉంటుంది. తక్కువ టెస్టుల్లోనే 50 వికెట్ల మార్క్‌ను తాకిన రెండోబౌలర్‌గా వస్తాడు. అశ్విన్‌కేవలం తొమ్మిది టెస్టుల్లోనే ఈమార్క్ అందుకున్నాడు. రవిచంద్రన్ అశ్విన్‌కూడా మూడు వికెట్లు తీస్తే తన ఖాతాలో ఒక రికార్డువస్తుంది. ఆసీస్‌పై వంద వికెట్లుతీసిన రెండోబౌలర్‌గా ఉంటాడు. కుంబ్లేమాత్రమే ఆసీస్‌పై 100 వికెట్లు తీసాడు. మరో ఐదు వికెటున లతీస్తే కుంబ్లే రికార్డు బ్రేక్‌చేస్తాడు. అలాగే బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో వంద వికెట్లు తీసిన బౌలర్‌గా నాథన్ లయన్‌కు రికార్డురావాలంటే ఐదు వికెట్లు సాధించాలి. బ్రెట్‌లీమాత్రం 53 వికెట్లుతీసాడు. టెస్టు క్రికెట్‌లో ఆసీస్ బ్యాటర్ స్టీవ్‌స్మిత్ టాప్20 జాబితాలోకి వస్తున్నాడు. మరో 73 పరుగులుచేస్తే ఎబిడివిలియర్స్, వివిఎస్ లక్ష్మణ్‌లను దాటేసి టెస్టు క్రికెట్‌లో అత్యధిక పరుగుల టాప్20 జాబితాలోకి వస్తాడు. ఛతేశ్వర్‌పుజారా వందో టెస్టు ఆడుతున్న 13వ భారతీయ క్రికెటర్‌గా మారతాడు. ఇపుడున్న జట్టు సభ్యుల్లో విరాట్‌కోహ్లీమాత్రమే వంద టెస్టులు ఆడిన క్రికెటర్‌గా ఉన్నాడు. మరో వందపరుగులుచేస్తే ఆసీస్ పై రెండువేల పరుగులుచేసిన క్రికెటర్‌గా పుజారా రికార్డుసాధిస్తాడు. ఇప్పటికే రెండుజట్లు ఢిల్లీ స్టేడియంలో ప్రాక్టీస్ ముమ్మరంచేసాయి. ఆసీస్ క్రికెటర్లు మొత్తంగా స్పిన్‌పైనే దృష్టికేంద్రీకరించి ప్రాక్టీస్ ముమ్మరంచేసారు.

# దిగ్గజ ఫుట్‌బాలర్ తులసీదాస్ మృతి



**హైదరాబాద్:** భారత దిగ్గజ ఫుట్‌బాలర్, ఒలింపియన్ తెలుగు క్రీడాకారుడు తులసీదాస్ బలరం(87) గురువారం కన్నుమూసారు. కొంతకాలంగా అనారోగ్యసమస్యలతో బాధపడుతున్న ఆయన ఆసుపత్రిలోమృతిచెందారని కుటుంబసభ్యులు తెలిపారు. గత ఏడాది డిసెంబరు 26న అనారోగ్య సమస్యలపై ఆసుపత్రిలో జాయిన్ అయిన తులసీదాస్ బలరాం మూత్రవ్యాధులు, ఉదరభాగం సంబంధిత వ్యాధితో బాధపడుతూ చికిత్స తీసుకున్నాడు. గురువారం ఉదయం పరిస్థితి విషమించి ఆయన కన్నుమూసారు. అంతర్జాతీయ స్థాయిలో ఫుట్‌బాల్ ఆడి దేశఖ్యాతిని పెంచిన తులసీదాస్ 1936 అక్టోబరు4న సికంద్రాబాద్‌లోని బొల్లారంలో జన్మించారు. తన కెరీర్‌లో జాతీయ జట్టుతోపాటు హైదరాబాద్, ఈస్ట్‌బెంగాల్ ఫుట్‌బాల్‌జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. దిగ్గజ ఫుట్‌బాలర్‌గాపేరున్న తులసీదాస్ బలరాం 1962లో జరిగిన ఏసియన్‌గేమ్స్‌లో గోల్డ్‌మెడల్‌గెలిచిన భారత జట్టులో సభ్యుడు. ఆసియా క్రీడల్లో బంగారు పతకం సాధించాడు. 1959లో మెర్డెకా టోర్నమెంట్‌రన్నరప్‌గా వచ్చాడు. ఈస్ట్‌బెంగాల్ తరపున 1598లో ఐఎఫ్ఎ షీల్డ్‌ట్రోఫీ, హైదరాబాద్ తరపున సంతోష్‌ట్రోఫి, బెంగాల్ తరపున సంతోష్‌ట్రోఫి, అర్జున అవార్డు కూడా పొందాడు. కలకత్తా ఫుట్‌బాల్‌లీగ్ టాప్‌స్కోరరుగా 1961లోనే రికార్డుసాధించాడు. ఆయన మృతిపట్ల క్రీడాసంఘాలు, అభిమానులు, స్నేహితులు ఒక దిగ్గజ ఫుట్‌బాలర్‌ను కోల్పోయామని సంతాపాలు ప్రకటించారు.

# పొరపాట్లు జరిగాయి క్షమించండి.. ఐసిసి




**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ క్రికెట్‌మండలి ఐసిసి మరోసారి తన తప్పులు బయటపెట్టుకుని క్షమాపణలు కోరింది. టెస్టుర్యాంకుల్లోను ఆల్‌ఫార్మాట్‌లలోను లీడింగ్ జట్ల పేర్లను తారుమారుచేసింది. ముందురోజు చేసిన తప్పులను సరిదిద్దుకుంటూ గురువారంమరో ట్వీట్‌చేసి క్షమాపణలుకోరింది. తమ రేటింగ్ పాయింట్ల లెక్కల్లో తప్పిదంతో ఈ గందరగోళం చోటుచేసుకుందని వివరణ ఇచ్చింది. టెస్టుర్యాంకింగ్స్‌లో ఆస్ట్రేలియా 126 పాయింట్లతోరేటింగ్‌లో టాప్‌ర్యాంకులో ఉంటే భారత్ 115 రేటింగ్‌తోరెండోర్యాంక్‌లో ఉన్నాయి. తమ తప్పిదానికి గురువారం క్షమాపణలు కోరింది. నిజానికి తొలిటెస్టుకుముందు టీమిండియా 111 పాయింట్లతోరెండోస్థానంలోను, 126 పాయింట్లతో ఆసీస్ తొలిస్థానంలోను ఉన్నాయి. తొలిటెస్టులో టీమిండియా 132 పరుగులతేడాతో విజయం సాధించిన తర్వాత ఐసిసి ర్యాంకింగ్స్ టేబుల్ అప్‌డేట్‌చేసింది. మ్యాచ్‌గెలిచిన భారత్‌కు నాలుగుపాయింట్లురాగా ఆసీస్‌కు ఎలాంటి పాయింట్లురాలేదు. అయితే ఐసిసి పొరపాటున టీమిండియా 115 పాయింట్లను టాప్‌గా పరిగణించి ఆసీస్‌కు 111 పాయింట్లు అంటూ చూపించింది. దీనితో టీమిండియా నంబర్‌వన్ అనిప్రకటించింది. ఐసిసి ర్యాంకుల్లో పొరపాట్లు కొత్తేమీకాదు. గతంలోకూడా ఇలాగే సాంకేతికలోపంకారణంగా 126 పాయింట్లతో వన్‌ప్లేస్‌లో ఉన్న ఆసీస్‌జట్టుకు 15 పాయింట్లుకోతపడటంతో రేటింగ్ 111కి పడిపోయింది. 115 పాయింట్లతో ఉన్న టీమిండియా నంబర్‌వన్ అని ప్రనకటించింది. రెండు గంటల్లోనే తప్పును సరిచేసుకుని ఐసిసి లెక్కసరిచేసింది. ఈ ఏడాదిలో నెలరోజుల్లోనే ఐసిసి రెండుసార్లు పొరపాట్లుచేసి ఆపై క్షమాపణలు కోరడం చర్చనీయాంశంఅయింది.



# ఆసీస్‌ను కంగారు పెడుతున్న కోహ్లీ రికార్డులు!

**న్యూఢిల్లీ:** టీమిండియాతో ఢిల్లీ గ్రౌండ్‌లో జరిగే రెండో టెస్టు ముంగిట ఆసీస్‌టీమ్‌లో కోహ్లీ రికార్డులు కంగారుపుట్టిస్తున్నాయి. ఢిల్లీ టెస్టులోనూ ఆజట్టు గెలవడం కష్టమేనని మాజీ క్రికెటర్లు చెపుతున్నారు. ఇందుకు ఢిల్లీ గ్రౌండ్‌లోపిచ్ ఒకటయితే రెండోది కోహ్లీ రికార్డులు. ఢిల్లీకి చెందిన విరాట్‌కోహ్లీకి అరుణ్‌జైట్లీ స్టేడియం కొట్టిన పిండి. చిన్నప్పటినుంచి అక్కడే మ్యాచ్‌లు ఆడుతూ పెరిగిన కోహ్లీకి పిచ్‌పైకూడా పూర్తిగా అవగాహన ఉంది. భారత్ తరపున ఢిల్లీ వేదికగా ఆడిన చివరిమూడు టెస్టుల్లో కలిపి కోహ్లీచేసిన పరుగులు 467. ఆస్టేడియంలో కోహ్లీ టెస్టు సగటు 77.83గా ఉంది. అలాగే విరాట్‌కోహ్లీ టెస్టుల్లో నమోదుచేసిన అత్యధిక స్కోరు 243పరుగులు కూడా ఇక్కడేచేసాడు.

శ్రీలంకతోజరిగిన టెస్టుమ్యాచ్‌లో ఆస్కోరు సాధించాడు. అది కూడా చివరిగా అక్కడ ఆడిన టెస్టుమ్యాచ్‌లోనే కోహ్లీచేసాడు. కోహ్లీ టెస్టుల్లో సెంచరీచేసి సుమారు మూడేళ్లవుతోంది. 2019లో బంగ్లాదేశ్‌పై ఐదురోజుల ఫార్మాట్‌లోసెంచరీచేసిన కోహ్లీ మళ్లీ మూడంకెలస్కోరుచేయలేదు. ఢిల్లీ మ్యాచ్‌లో కోహ్లీని కట్టడిచేయడం సులువు కాదని ఆస్ట్రేలియా మాజీలు తమ బౌలర్లను హెచ్చరిస్తున్నారు.

# సెల్ఫీలివ్వలేదని పృథ్వీషాపై దాడి



**ముంబయి:** యువక్రికెటర్‌పృథ్వీషా దాడికిగురయ్యాడు. తన స్నేమితుడితో కలిసి ఒక హోటల్‌కువెళ్లినపుడు ఈ సంఘటన జరిగింది. ముంబయిలోని ఓషివారా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుకూడాచేసాడు. తొలుత సెల్ఫీలను తిరస్కరించినందుకు దాడిచేసినట్లు భావించినా డబ్బు ఇవ్వకపోతే తప్పుడుకేసులు పెడతామని బెదిరించినట్లు కూడా ఫిర్యాదులో పృథ్వీషా స్నేహితుడు ఆశిశ్‌సురేంద్రపేర్కొన్నాడు. సురేంద్రతో కలిసి పృథ్వీషా శాంతాక్రూజ్‌లోని ఒక ఫైవ్‌స్టార్ హోటల్‌కువెళ్లాడు. నిందితులు సెల్ఫీకోసం పృథ్వీషాముందుకువచ్చారు. అయితే ఇద్దరితోమాత్రమే సెల్ఫీదిగేందుకు షా ఆసక్తిచూపించగా గ్రూప్‌లోని మిగతా వారుకూడా వచ్చి సెల్ఫీ ఇవ్వాలన్నారు. తాను స్నేమితులతోకలిసి భోజనానికి వచ్చానని ఇపుడు అందరితో సెల్ఫీ ఇవ్వడం కుదరదని పృథ్వీ షా వారికి సమాధానం ఇచ్చాడు. అప్పటికీ ఇవ్వాల్సిందేనని పట్టుబట్టడంతో షా స్నేహితుడు వెంటనే హోటల్‌మేనేజర్‌కు పిర్యాదుచేసాడు. హోటల్‌నుంచి వెళ్లిపోవాలని నిందితులకు మేనేజర్ హెచ్చరిచడంతో బయటకు వచ్చిన పృథ్వీషా ఆతడి స్నేహితుడి కారుపై బేస్‌బాల్ బ్యాట్లతో దాడికి పాల్పడ్డారు. బిఎండబ్ల్యు కారువెనుక ముందు భాగంలోని కిటికీలు ధ్వంసం అయినట్లు పోలీసులు తెలిపారు. సంఘటన సమయంలో కారులోనే పృథ్వీషా ఉన్నాడని, అయితే దీనిని వివాదంచేయకూడదనే ఉద్దేశ్యంతో ఆతడిని వేరేకారులో సురక్షితంగా ఇంటికి పంపించినట్లు సురేంద్రతెలిపాడు. ఒక మహిళ తన కారును వెంబడించి మరీ జోగేశ్వరి లోటస్ పెట్రోల్‌పంప్‌దగ్గర ఆపేసిందని అన్నారు. ఈ సమస్యను పరిష్కరించాలంటే 50వేలు ఇవ్వాలని డిమాండ్‌చేసిందని, లేదంటే తప్పుడు కేసులుపెడతామని బెదిరించారని వెల్లడించారు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు దర్యాప్తును వేగవంతంచేసారు. పృథ్వీషాను సెల్ఫీలు అడిగిన వివరాలను హోటల్‌సిబ్బందినుంచి రాబట్టిన పోలీసులు నిందితులిద్దరిని గుర్తించారు.సనా అలియాస్ సప్నాగిల్, శోభిత్ ఠాకూర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఎనిమిది మందిపై ఐపిసి సెక్షన్స్ 143, 148, 149, 384, 437, 504, 506 పరిధిలోకేసులునమోదుచేసి వారికోసం గాలింపుచర్యలు షురూచేసారు.

# మూడు మార్పులతో ఆసీస్ రెండో టెస్ట్‌కు రెఢీ



**న్యూఢిల్లీ:** బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో రెండో టెస్టుమ్యాచ్‌కు సంబంధించి ఆసీస్‌జట్టులోకూడా మూడు మార్పులుజరిగాయి. మ్యాచ్‌కి టీమ్ సన్నద్ధతపై వివరిస్తూనే జట్టులోమార్పులుచేస్తున్నట్లు తెలిపాడు. సీనియర్ ఓపెనర్ డేవిడ్ వార్నర్‌పై వేటువేసే ఆలోచనలేదని కమ్మిన్స్ తెలిపాడు. నాగ్‌పూర్‌మ్యాచ్‌లో కేవలం 11 పరుగులుమాత్రమేచేసిన వార్నర్ టెస్టుల్లో రికార్డులు సాధించలేకపోయాడు. వార్నర్ సగటు 22.16 మాత్రమే. అయినా కూడా ఢిల్లీకే9పిటల్స్‌కి ఐపిఎల్‌లో ఆడుతున్న వార్నర్ ఆ టీమ్ సొంతగడ్డ జైట్లీ స్టేడియంలో మళ్లీ ఫామ్‌లోకి వస్తాడని కమ్మిన్స్ చెప్పాడు. టాపార్డర్ బ్యాటర్ మాట్ రెన్షాపై వేటుపడే ఛాన్స్ ఉంది. ఆతడిస్థానంలో ట్రావిస్ హెడ్‌ను టీమ్‌లోకి తీసుకునే ఛాన్స్ ఉంది. జట్టునుంచి బోలాండ్‌ను తప్పించి కామెరూన్‌గ్రీన్‌ను తుదిజట్టులోకి తసీఉకునే సూచనలున్నాయి. పిచ్‌పేస్‌కు అనుకూలంగా ఉంటే మర్ఫీనికూడా తప్పించి పేసర్ మిచెల్‌స్టార్క్‌ను తీసుకుంటాడని అంచనాలున్నాయి. తుదిజట్టులో పాట్‌కమిన్స్ మిచెల్‌స్టార్క్, కామెరూన్‌గ్రీన్, నాథన్ లయన్‌లరూపంలో నలుగురు ప్రొఫెషనర్స్ ఉన్నారు. ఆస్ట్రేలియా తుదిజట్టులో డేవిడ్ వార్నర్; ఉస్మాన్‌ఖ్వాజా, ట్రావిస్ హెడ్, మార్కస్ లబుషేన్, స్టీవ్‌స్మిత్, పీటర్ హ్యాండ్స్‌కబ్, కామెరూన్‌గ్రీన్, అలెక్స్ క్యారీ, పాట్‌కమిన్స్ నాథన్ లయన్, మిచెల్‌స్టార్క్ వంటివారున్నారు.

# సిమెంట్ వ్యాపారాలకు బూస్ట్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** దాదాపు మూడు వారాలుగా అదానీ గ్రూప్ కంపెనీల పరిస్థితి అస్తవ్యస్థంగా ఉంది. గ్రూప్ వ్యాపారాలపై వచ్చిన అనేక ఆరోపణల నేపథ్యంలో దేశీయ ఇన్వెస్టర్ల నుంచి అంతర్జాతీయ సంస్థల వరకు అందరూ అదానీకి దూరంగా జరుగుతూ ఉన్నారు. పైగా ఈ అంశం దేశంలో రాజకీయ అస్త్రంగా కూడా మారిపోయింది. చివరికి యవ్వారం కోర్టు మెట్లు కూడా ఎక్కింది. పరిస్థితులు పూర్తిగా వ్యతిరేకంగా ఉన్న ప్రస్తుత తరుణంలో అదానీ మంచి జాక్‌పాట్ కొట్టారు. ఇది ఆయన కొత్తగా కొనుగోలు చేసిన సిమెంట్ వ్యాపారానికి చాలా కీలకమైంది. అదానీకి చెందిన అంబుజా సిమెంట్ లిమిటెడ్ భారీ డీల్‌ను దక్కించుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఒడిశాలోని ఉస్కల్‌వాగు సున్నపురాయి బ్లాక్‌కు ప్రాధాన్య బిడ్డర్‌గా అదానీ కంపెనీ ఎంపికైనట్లు కంపెనీ తెలిపింది. మల్కన్‌గిరి జిల్లాలో ఉన్న సున్నపురాయి బ్లాక్ కోసం ఒడిశా ప్రభుత్వం ఈ-వేలం నిర్వహించింది. ఇందులో అదానీ గ్రూప్‌కు చెందిన అంబుజా సిమెంట్ కూడా బిడ్ దాఖలు చేసింది. అయితే బిడ్ ఎంతకు దాఖలు చేసిందనే విషయం వెల్లడికాలేదు. 547 హెక్టార్ల విస్తీర్ణంలో ఉన్న ఈ బ్లాక్‌లో మొత్తం 141 మిలియన్ టన్నుల సున్నపురాయి నిక్షేపాలు ఉన్నాయని అంచనా. బిడ్ పొందినట్లు అంబుజా సిమెంట్ స్టాక్ మార్కెట్లకు వెల్లడించింది. బిడ్ గెలిచిన వార్త వెలువడడంతో అంబుజా సిమెంట్ స్టాక్ 3శాతం మేర లాభపడింది. అంబుజా సిమెంట్స్ స్టాక్ ధర 348.85 రూపాయల వద్ద ఉంది. హిండెన్‌బెర్గ్ నివేదిక తర్వాత కంపెనీ స్టాక్ విలువ క్షీణించిన విషయం విదితమే.




# ఎయిరిండియా భారీ డీల్..

## 840 కొత్త విమానాలు కొనుగోలుకు రెడీ

**ముంబై, ఫిబ్రవరి 16:** ఎయిరిండియా రికార్డుస్థాయిలో మొత్తం 840 కొత్త విమానాలు కొనుగోలుకు సిద్ధమవుతోంది. ఈ విషయాన్ని సంస్థ చీఫ్ కమర్షియల్ అండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఆఫీసర్ నిపుణ్ అగర్వాల్ తాజాగా ధ్రువీకరించారు. ఇప్పటికే ఎయిరిండియా ఎయిర్‌బస్ నుంచి 250 విమానాలు, బోయింగ్ నుంచి 220 విమనాల కొనుగోలుకు ఒప్పందం చేసుకుంది. దీనికి అదనంగా వచ్చే పదేళ్లలో 370 విమానాలు కొనుగోలుకు వీలుగా బోయింగ్, ఎయిర్‌బస్ సంస్థలతో ఆప్షన్స్ అండ్ పర్చేస్ రైట్స్‌ను కొనుగోలు చేశామని నిపుణ్ అగర్వాల్ పేర్కొన్నారు. ఈ ఒప్పందాలు పూర్తిస్థాయిలో కార్యరూపం దాలిస్తే ప్రపంచంలోని ప్రధాన నగరాలన్నిటికీ భారత్ నుంచి సర్వీసులు నడిపే అవకాశం చిక్కుతుందని అన్నారు. భారత వైమానిక రంగంలోనే ఈ ఒప్పందం ఓ కీలక మైలురాయిగా నిలిచిపోతుందని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. ఎయిరిండియా పగ్గాలు చేపట్టాక టాటా గ్రూప్ సంస్థ కార్యకలాపాలను భారీస్థాయిలో విస్తరిస్తున్న విషయం విదితమే. ఈ క్రమంలోనే కొత్త విమానాల కొనుగోలుకు సిద్ధమైంది. తొలుత ఆర్డర్ ఇచ్చిన 470 విమానాలు వచ్చే ఆరేడుయేళ్లలో సంస్థకు అందనున్నాయి. సంస్థ లాభాల బాట పట్టేందుకు కొత్త విమానాలు కీలకమని నిపుణులు చెబుతున్నారు. ఇక ఎయిర్‌బస్ నుంచి 210 ఎ320/321 నియో, ఎక్స్‌ఎల్‌ఆర్ విమానాలు, 40 ఎ350-900/1000 విమానాల కొనుగోలుకు ఎయిరిండియా ఒప్పందం చేసుకుంది. బోయింగ్ 190 బి737 మ్యాక్స్, 20 బి787ఎస్ మరియు 10 బి777 విమానాలు సరఫరా చేయనుంది.




# విప్రో ఉద్యోగులకు వేరియబుల్ పే

**ముంబై, ఫిబ్రవరి 16:** ఐటి పరిశ్రమలో టాప్ కంపెనీల్లో విప్రో కూడా ఒకటిగా కొనసాగుతోంది. ప్రస్తుతం ఐటి రంగంలోని కంపెనీలు ప్రపంచ ఆర్థికసంక్షోభం కారణంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. ఈ తరుణంలో కంపెనీ మూడో త్రైమాసికానికి సంబంధించి తన ఉద్యోగులకు వేరియబుల్ పే గురించి కీలక ప్రకటన చేసింది. ఐటి పరిశ్రమలో కంపెనీలు తమ ఉద్యోగులకు వేతనాన్ని రెండు భాగాలుగా చెల్లిస్తుంటాయి. ఒకటి నెలవారీ చెల్లించే ఫిక్స్‌డ్ వేతనం కాగా, మరొకటి త్రైమాసికానికి ఒకసారి కంపెనీ పనితీరు ఆధారంగా చెల్లించేది. దీనినే వేరియబుల్ పే అని పిలుస్తారు. ఇది ఒక్కో కంపెనీలో ఒక్కోలాగా ఉంటుంది. అయితే కంపెనీ పనితీరును బట్టి ఏ క్యాటగిరీలోని ఉద్యోగులకు దీనిని ఎంతమేర చెల్లించాలనే నిర్ణయాన్ని కంపెనీలు ప్రతి త్రైమాసికంలోనూ ప్రకటిస్తుంటాయి. టెక్కీలు కూడా వీటి కోసం ఆత్రుతగా ఎదురుచూస్తుంటాయి. విప్రోలో డిసెంబరుతో ముగిసిన త్రైమాసికానికి వేరియబుల్ పే ఫిబ్రవరి నెల జీతంతో విడుదల చేయాలని టెక్ దిగ్గజం నిర్ణయించిందని సమాచారం. దేశీయ ఐటి మేజర్ 2022-23 డిసెంబర్ ముగిసిన త్రైమాసికంలో ఎ నుంచి బి3 బ్యాండ్‌లలో పనిచేస్తున్న ఉద్యోగులకు 87శాతం వేరియబుల్ వేతనాన్ని చెల్లించనుందని కంపెనీ ఉద్యోగులకు పంపిన అంతర్గత ఇ-మెయిల్‌లో వెల్లడించిందని తెలుస్తోంది. ఉద్యోగుల వేరియబుల్ వేతనం కంపెనీ పనితీరుతో పాటు ఉద్యోగులు పనిచేస్తున్న వ్యాపార యూనిట్ పనితీరుపై ఆధారపడి ఉంటుందని అందులో తెలిపింది. 2022-23కి సంబంధించి డిసెంబర్ త్రైమాసికంలో కంపెనీ ఆదాయం 14.3శాతం పెరిగి రూ.23,229 కోట్లకు చేరినటులన విప్రో రెగ్యులేటరీ ఫైలింగ్స్‌లో తెలిపింది. ఐటి సేవల నుంచి వప్రో ఆదాయం యేడాది ప్రాతిపదికన 10.4 శాతం పెరిగింది.

# డిబి పవర్‌తో నిలిచిన అదానీ ఒప్పందం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** డిబి పవర్‌కు చెందిన థర్మల్ విద్యుత్ ఆస్తుల కొనుగోలుకు అదానీ పవర్ కుదుర్చుకొన్న ఒప్పందం సమయం ముగిసింది. ఒప్పందంలో నిర్ణయించిన తేదీ నాటికి లావాదేవీ పూర్తికాకపోవడమే దీనికి కారణం. ఈ విషయాన్ని అదానీ పవర్ రెగ్యులేటరీ ఫైలింగ్ లో తెలియచేసింది. డిజి పవర్ థర్మల్ విద్యుత్ ఆస్తుల కొనుగోలుకు ఆ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకొన్నట్లు అదానీ పవర్ 2022 ఆగస్టులో స్టాక్ ఎక్ఛేంజీలకు తెలియచేసింది. ఈ ఒప్పందం విలువ రూ.7,017కోట్లు. దీనికి సంబంధించిన లావాదేవీని 2022 అక్టోబరు 31 నాటికి పూర్తి చేయాలని నిర్ణయించారు. తర్వాత ఈ గడువును నాలుగు విడతలు పొడిగించి 2023 ఫిబ్రవరి 15 వరకు చేర్చారు. తాజాగా ఆ తేదీ కూడా ముగియడం తో ఒప్పందం ముందుకు సాగకుండానే ముగిసిపోయిం ది. అమెరికా షార్ట్‌సెల్లర్ హిండెన్‌బెర్గ్ రీసెర్చ్ ఆరోపణల నేపథ్యంలో అదానీ గ్రూప్ కంపెనీల షేర్లు తీవ్ర ఒడుదుడుకులు ఎదుర్కొంటున్న విషయం విదితమే ఈ తరుణంలో ఒప్పందం వీగిపోవడం చర్చనీయాంశంగా మారింది. తమ సూచీల్లో అదానీ గ్రూప్‌నకు చెందిన కంపెనీల వెయిటేజీని తగ్గిస్తున్నట్లు ఇటీవల మోర్గాన్ స్టాన్లీ కేపిటల్ ఇంటర్నేషనల్ ప్రకటించిన విషయం విదితమే. అయితే వీటిలో రెండింటి వెయిటేజీ సవరణను మే నెల వరకు వాయిదా వేస్తున్నట్లు ఎంఎస్‌సిఐ తాజాగా ప్రకటించింది. దీంతో కంపెనీ షేర్లు గురువారం పాజిటివ్‌గా ట్రేడయ్యాయి.




# స్వల్ప లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 16:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం ఫ్లాట్‌గా ముగిసాయి. ఉదయం ఉత్సాహంగా ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలు, ఇంట్రాడేలో గరిష్టాలను నమోదు చేశాయి. ఆద్యంతం లాభాల్లో కొనసాగిన సూచీలు చివరికి అమ్మకాల ఒత్తిడితో ఫ్లాట్‌గా ముగిసాయి. చివరికి సెన్సెక్స్ 44.42 పాయింట్ల లాభపడి 61,319.51 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 20 పాయింట్లు లాభపడి 18,035.85 పాయింట్ల వద్ద స్థిరపడింది. టెక్ మహీంద్రా, నెస్లే ఇండియా, టాటా స్టీల్, ఎన్‌టిపిసి, టిసిఎస్, ఏసియన్ పెయింట్స్, విప్రో వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఎంఅండ్ ఎం, హెచ్‌యూఎల్, బజాజ్ ఫైనాన్స్, టాటా మోటార్స్, మారుతి సుజుకీ, భారతీఎయిర్‌టెల్, ఎస్‌బిఐ, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. పిఐ ఇండస్ట్రీస్ డిసెంబర్ త్రైమాసికంలో నికర లాభంలో 58 శాతం వృద్ధిని నమోదు చేసిది. అదే సమయంలో ఆదాయం 18.9 శాతం పెరిగి రూ.1,613 కోట్లకు చేరింది. రానున్న త్రైమాసికాల్లోనూ వృద్ధి కొనసాగుతుందని ఆశాభావం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో పిఐ ఇండస్ట్రీస్ షేరు ధర 8.11 శాతం పెరిగి రూ.3,375 వద్ద నిలిచింది.



# శరవేగంగా భారత ప్రకటనల రంగం వృద్ధి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** ప్రస్తుత యేడాదిలో భారత ప్రకటనల వ్యయం 15.5 శాతం వృద్ధి చెంది రూ.1.46 లక్షల కోట్లకు చేరుకుంటుందని ఓ నివేదిక అంచనా వేసింది. గతీ యేడాది రెండంకెల వృద్ధి కారణంగా గత యేడాది తొమ్మిదో స్థానంలో ఉన్న దేశీయ ప్రకటనల వ్యయం ఈ యేడాది ఎనిమిదో స్థానానికి చేరుకోనుంది. ప్రధానంగా టెలికం, రిటైల్, బ్యాంకింగ్, ఫైనాన్స్,ట్రావెల్, టూరిజం ఈ యేడాది ప్రకటనల వృద్ధికి దోహదపడే కీలక రంగాలుగా ఉండనున్నాయి. ప్రపంచ వ్యాప్తం గా భారత ప్రకటనల పరిశ్రమ అత్యంత వేగంగా వృద్ధి చెందుతోందని గ్రూప్‌ఎంకు చెందిన అశ్విన్ పద్మనాభన్ అన్నారు. ఈ యేడాదిలో ప్రకటనల ఖర్చులో 56శాతం డిజిటల్ విభాగంలో ఉంటుందని నివేదిక తెలిపింది. ఇది గత యేడాది కంటే 20శాతం ఎక్కువగా ఇది మొత్తం పరిశ్రమ వృద్ధికి దోహదపడు తుందని ఆయన పేర్కొన్నారు. 2021 నుంచి ఇప్పటి వరకు డిజిటల్ ప్రకటనల ఖర్చులు 50శాతానికి పైగా పెరిగాయి. ముఖ్యంగా కరోనా మహమ్మారి ప్రభావం వల్ల ఈ విభాగంలో యాడ్స్ గణనీయంగా పెరిగాయి. ఆ తర్వాత టివి యాడ్స్ 30శాతం, ప్రింట్ విభాగంలో 10 శాతం వాటాను కలిగిఉన్నాయని నివేదిక పేర్కొంది.




# వాణిజ్యం

## వచ్చే యేడాదికి 15 కోట్ల 5జి యూజర్లు: నోకియా అంచనా

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** టెలికం సంస్థలు భారత్‌లో క్రమం గా 5జి సేవలు విస్తరిస్తున్నాయి. ఇప్పటికే ప్రధాన నగరాల్లో 5జి నెట్‌వర్క్ అందుబాటులోకి వచ్చింది. ఈ యేడాది చివరకు దాదాపు దేశంలోని అన్ని ప్రాంతాల్లో 5జి సేవల్ని అందు బాటులోకి తీసుకు రావాలని జియో లక్ష్యంగా పెట్టుకుంది. మరోవైపు 5జి సేవలకు అనుగుణంగా యూజర్లు కూడా తమ హ్యాండ్ సెట్‌లను అప్‌గ్రేడ్ చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో దేశంలో 2024 నాటికి 15 కోట్ల 5జి మొబైల్ సబ్‌స్క్రైబర్లు ఉంటారని నోకియా అంచనా వేసింది. అదే సమ యంలో 2024 నాటికి దేశవ్యాప్తంగా 4జి, 5జి సబ్‌స్క్రైబర్ల సంఖ్య 99 కోట్లకు చేరుతుందని నోకియా




పేర్కొంది. అలాగే అప్పటికే 2జి వినియోగించే వారి సంఖ్య 99 కోట్లకు చేరుతుం దని నోకియా పేర్కొంది. అలాగే అప్పటికీ 2జి వినియోగించే వారి సంఖ్య 15 కోట్లుగా ఉంటుందని తెలిపింది. ప్రస్తుతం వొడాఫోన్ ఐడియా, ఎయిర్‌టెల్, బిఎస్‌ఎన్‌ఎల్‌లో 35 కోట్ల 2జి సబ్‌స్క్రైబర్లు ఉన్నట్లు తెలిపింది. మరోవైపు ప్రస్తుతం దేశ వ్యాప్తంగా 2 కోట్ల 5జి కస్టమర్లు ఉన్నట్లు వెల్లడించింది. గత యేడాది అక్టోబరులో దేశంలో 5జి సేవలు ప్రారంభమైన విషయం విదితమే. 2023 -24 చివరికి 10 కోట్ల 5జి కస్టమర్లను జత చేసుకోవాలని జియో లక్ష్యంగా పెట్టుకుంది. నోకియా నివేదిక ప్రకారం 2022 లో భారత్‌కు ఏడు కోట్ల 5జి డివైజ్ దిగుమతి అయ్యాయి. మరోవైపు 73 కోట్ల యాక్టివ్ 4జియూజర్లలో 8.5కోట్ల మంది దగ్గర 5జిని సపోర్ట్ చేసే ఫోన్లు ఉన్నాయి. నెట్‌వర్క్ అందు బాటులోకి వస్తున్న కొద్దీ 5జి స్మార్ట్‌ఫోన్ల వినియోగం పెరుగుతుందని నివేదిక అభిప్రాయ పడింది. 5జి అమలు వల్ల దేశంలో డేటా వినియోగం గణనీయంగా పెరుగుతుందని నోకియా అంచనా వేసింది. 2027 నాటికి నెలకు ఒక్కో యూజర్ విని యోగించే సగటు డేటా 46 జిబికి చేరుతుందని తెలిపింది. ప్రస్తుతం అది 19.5 జిబిగా ఉన్నట్లు పేర్కొంది. ప్రపంచంలోనే అత్య ధికంగా డేటా వినియోగించే దేశంగా భారత్ నిలుస్తుందని తెలిపింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.